మహిళ
గత వారంరోజుల్లో వినోదన్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

9-2-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 9, పేజీలు : 12 వెల : 6.50

కేంద్ర బడ్జెట్‌పై మోడీ, నిర్మలమ్మకు సత్కారం 5లో

డోన్‌లో కొచ్చెర్వు శ్రీను హత్య 6లో

# 140 కోట్ల ప్రజలే నా కవచం



### పదేళ్ల యుపిఎ పాలన కుంభకోణాలమయం
### రాహుల్ వ్యాఖ్యలకు దీటుగా స్పందించిన ప్రధాని మోడీ
### రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై సమాధానం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** పదేళ్ల యుపిఎ పాలనలో దేశంలో అవినీతి, హింస పెచ్చుమీరిపోయాయని, దేశాన్ని పూర్తిగా సంక్షోభంలోనికి నెట్టివేసారని ప్రధానిమోడీ పార్లమెంటులో దుయ్యబట్టారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్య వాదాలు తెలిపే తీర్మానంపై ప్రసంగించిన మోడీ ముందురోజు రాహుల్‌చేసిన వ్యాఖ్యలపై ధీటుగా స్పందించారు. 2004 నుంచి 2014వరకూ పదేళ్లపాటు కుంభకోణాలే జరిగాయని, హింస పెచ్చుమీరిపోయిందని యుపిఎ పాలనలో ప్రతి అవకాశాన్ని సంక్షోభంలోకి నెట్టివేసేందుకు కృషిచేసారని దుయ్య బట్టారు. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం నిరంతరం మోడీని తిట్టిపోసేందుకే ప్రాధాన్యతనిచ్చిందని, అయితే మోడీకి దేశంలోని 140 కోట్లమంది కవచంలా ఉన్నారని ఆయన గుర్తుచేసారు. దేశంలో ప్రతిపక్షాలు ఒక నిరాశా నిస్పృహ వాదంతో ఉన్నారని, దేశంలోజరుగుతున్న అభివృద్ధిని వారు చూడ లేకపోతున్నారని ఎద్దేవా చేసారు. ఎందుకంటే గతంలోని దశాబ్ద

≫2

## 3 రాజధానులపై కేంద్రాన్ని సంప్రదించలేదు..

### అమరావతి రాజధానిగా 2015లోనే నోటిఫై చేశారు..
### 'సుప్రీం' విచారణలో ఉన్నందున వ్యాఖ్యలు చేయలేం: కేంద్రం

**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** విభజన చట్టాన్ని అనుసరించి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ఎపి ప్రభుత్వం 2015లోనే నోటిఫై చేసిందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అయితే ఈ అంశంపై ప్రస్తుతం కోర్టులో విచారణ జరుగుతున్నందున ఏటువంటి వ్యాఖ్య చేయలేమని తెల్చిచెప్పింది. ఎపి రాజధాని అమరావతేనని రాష్ట్ర హైకోర్టు తీర్పును ఇచ్చింది. దీనిపై ఎపి ప్రభుత్వం దేశ అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ వేసింది. కేసుకు విచారణ దశలో ఉంది.

ఈ నేపథ్యంలో రాజ్యసభలో బుధవారం వైకాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి రాజధాని నిర్ణయా ధికారం రాష్ట్రానికి ఉంటుందని కేంద్రం చెప్పిందా అంటూ వేసిన ప్రశ్నకు కేంద్ర హోంమంత్రిత్వశాఖ బదులిచ్చింది. ఇందుకు సంబంధించి హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ మాట్లాడుతూ సెక్షన్ 5,6 ప్రకారమే రాజధాని ఏర్పాటైందని వివరించింది. రాష్ట్ర రాజధానికి సంబంధించి నియమించిన కమిటీ నివేదికను అధ్యయనంచేసిన తరువాతనే ప్రభుత్వం రాజధానిపై నిర్ణయం తీసుకుందని వివరించారు.ఆ తరువాత ఎపీ క్యాపిటల్ రీజినల్ డెవలప్‌మెంట్ అథారిటీని (ఏపీసీఆర్‌డీఏ)ని ఏర్పాటు చేస్తూ ఎపి ప్రభుత్వం ఓ చట్టాన్ని తీసుకుని వచ్చిందని నిత్యానందరాయ్ తెలిపారు. రాజధాని ఎపి ప్రభుత్వం అప్పట్లోనే నివేదికను ఇచ్చిందని తెలిపారు.ప్రస్తుతం ఈ అంశంకోర్టులో ఉందని దీనిపై మాట్లాడటం సరికా దని వ్యాఖ్యానించింది.అది సబ్ జ్యూడిస్ అవుతుం దని లిఖితపూర్వకంగా జవాబును ఇచ్చింది. 2020లో ఎపి ప్రభుత్వం మూడు రాజధానుల బిల్లు తెచ్చిందని వెల్లడించింది.అయితే ఈ బిల్లు ఈ విషయంలో తమను సంప్రదించలేదని వివరిం చింది. రాజధాని అంశంపై ఎపి హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆరాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయిం చింది.ఈ పిటిషన్‌తో సహా సంబంధిత అంశంపై అనుకూల, ప్రతి కూల వాజ్యాలను సుప్రీం కోర్టులో విచారి స్తుంది. ప్రసుత్తం కోర్టు పరిధిలోని అంశంపై ప్రకటన చేయలేమని స్పష్టంచేసింది.ఈ సంద ర్భంలో ఎంపీ విజయసాయిమాట్లాడుతూ రాజధాని వ్యవహారం నిర్ణయాధికారం

≫2

## వర్సిటీల్లో బోధనేతర సిబ్బంది రిటైర్మెంట్
# 62 యేళ్లకు పెంపు

● మెడికల్ సర్వీసుల రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు ● పలు జిల్లా కేంద్రాలు, పట్టణ, గ్రామీణ మండలాలుగా విభజన ● భారీగా ఉగాది వేడుకలు ● నందిగామలో రూ. 34.48 కోట్లతో 100 పడకల ఆసుపత్రి ● కేబినెట్ సమావేశంలో నిర్ణయాలు

**విజయవాడ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలకు పూర్తి స్థాయిలో ప్రయోజనం కలిగించాల న్నదే ప్రభుత్వం కీలక లక్ష్యమని సిఎం జగన్మోహన రెడ్డి స్పష్టం చేసారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం,అమలు చేసే పథకం అర్హులైన అందరికి వర్తింపచేయాలన్నదే తమ ఉద్దేశమన్నారు.రాష్ట్రాన్ని పారిశ్రామీకరణ దిశలో అత్యంత వేగవంతంగా ముందుకు తీసుకుని వెళ్తున్నామన్నారు.ఆ దిశలోనే మంత్రి వర్గం నిర్ణయాలు తీసుకుందన్నారు. ప్రభుత్వం ప్రతి రంగాన్ని ప్రాధాన్యతతో కూడినది గానే తీసుకుంటుందన్నారు. ఆ దిశలోనే కార్యా చరణ ఉంటుందన్నారు. రాష్ట్రంలో వచ్చే ఉగాదిని అత్యంత వేడుకగా నిర్వహిస్తామన్నారు.

రాష్ట్ర మంతటా సంబరాలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధ్యక్షతన సచివాలయం మొదటి బ్లాక్‌లో క్యాబి నెట్ సమావేశ మందిరంలో బుధవారం ఉదయం రాష్ట్ర మంత్రివర్గం బేటీ అయింది.ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. ప్రధానంగా 70 అజెండా అంశాలపై క్యాబినేట్ చర్చించింది. వైద్య ఆరోగ్యశాఖలో రిక్రూట్‌మెంట్‌కు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఏపీ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటుకు మంత్రి మండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. యూనివర్శిటీల్లో నాన్ టీచింగ్ స్టాఫ్ పదవి విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచాలని కేబినెట్ నిర్ణయించింది. జెఎస్ డబ్ల్యూ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ద్వారా రామాయపట్టణం పోర్టులో రెండు క్యాప్టివ్ బెర్తులను కేటాయించేం దుకు నిర్ణయించింది. నామినేషన్ పద్ధతిలో జెఎస్‌డబ్లూకు బెర్తుల కేటాయింపు జరుగుతుంది. ఈ సంస్థకు 250 ఎకరాల భూమిని మారీటైమ్ బోర్డు ద్వారా కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కొన్ని జిల్లా కేంద్రాలను అర్బన్,రూరల్ మండలాలు విభజించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విజయనగరం, ఏలూరు, మచిలీపట్టణం, ఒంగోలు, నంద్యాల, అనంతపురం, చిత్తూరు జిల్లా కేంద్రాలను పట్టణ, గ్రామీణ మండలాలుగా విభజిస్తారు. తాడేపల్లి గూడెంలో పోలీసు సబ్‌డివిజన్ ఏర్పాటుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.స్టేట్ ఇన్వెస్‌మెంట్ ప్రమోషన్‌బోర్డులో ప్రతిపాదించిన అనకాపల్లి జిల్లా పుడిమడకలో ఎన్‌టిపిసి ఆధ్వర్యంలో గ్రీన్ హైడ్రో జన్ గ్రీన్ అమ్మోనియా, గ్రీన్ మిథనాల్ హైడ్రోజన్ సంబంధిత ఇంధనాలను ఉత్పత్తి చేసే న్యూ ఎనర్జీ పార్కు ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలి



పింది. రెండువ విడతలో ఈ ప్రాజెక్టుకు రూ.1.10 లక్షల కోట్లు పెట్టుబడులు వస్తాయి.మొత్తం 61వేల మందికి ఉపాధి లభిస్తుంది.దినితో పాటు స్టేట్ ఇన్వెస్‌మెంట్ ప్రమోషన్‌బోర్డు మరో 8 ప్రాజెక్టు లను మల్లవల్లి, కడియం, శ్రీకాళహస్తీ, రామాయ పట్టణం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, తిరు పతి, ఎస్‌కోటలో ఎంఎస్ఎంఈ ప్రాజెక్టు, బోగాపురంలో ఐటీ పార్కు ప్రతిపాదన

≫2

## 11 వేలు దాటిన భూకంప మృతులు
### మరింత పెరిగే అవకాశం

**అంకారా, ఫిబ్రవరి 8:** టర్కీ, సిరియాల్లో సంభ వించిన భారీ భూకంపంలో మృతుల సంఖ్య బుధవారానికి 11 వేలు దాటింది. భూకంపం వల్ల వేలాది భవనాలు కుప్పకూలాయి. శిధి లాలు తొలగిస్తున్నకొద్దీ మృతదేహాలు బయట పడుతున్నాయి. దాంతో, రోజురోజుకూ మృతుల సంఖ్య పెరుగుతోంది. ప్రపంచంలో దశాబ్దకాలంగా సంభవించిన భూకంపాల్లో భారీ సంఖ్యలో మరణాలు నమోదైన ఘటన ఇదే. ఒక్క టర్కీలోనే 8754 మంది చనిపోగా, సిరియాలో 2470మంది మరణించారని అధికా రికవర్గాలు వెల్లడించాయి. మొత్తమ్మీద మృతుల సంఖ్య 11,224కు చేరుకున్నది. గాయపడిన వారి సంఖ్య వేలల్లో

≫2

## సంక్షోభంలో వ్యవసాయం రంగం
## కృష్ణాపురంలో నారా లోకేశ్

6లో



## పొగమంచులో ప్రమాదం
### ఇద్దరు దుర్మరణం

**అద్దంకి రూరల్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** దట్టంగా పట్టిన పొగమంచు రెండు నిండు ప్రాణాలను బలితీసుకుంది. గుంటూరు- కర్నూలు రహదారిపై సంతమాగులూరు మండలం పాతమాగులూరు- లక్ష్మిపురం మధ్య బుధవారం వేకువ జామున బొలేరో ట్రక్ వాహనాన్ని ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్ ఢీకొట్టడంతో ట్రక్ క్యాబిన్‌లోని ఇద్దరు వ్యక్తులు అక్కడి కక్కడే కన్ను మూశారు. ఈ దుర్గటనలో ప్రకాశం జిల్లా పెర్దారవీడు మండలం మల్లవరం గ్రామానికి చెందిన దుగ్గెంపూడి వెంకటేశ్వరరెడ్డి (36), కలనుగుట్ల వెంకటేశ్వరరెడ్డి (45) మృతి చెందారు. వివరాల్లోకి వెళితే.. మల్లవరం గ్రామానికి చెందిన దుగ్గెంపూడి వెంకటే శ్వరరెడ్డి తన చేలో పండిన ఎండు మిర్చిని తన బొలేరో ట్రక్‌వాహనంలో గుంటూరు ఏసీకి తరలిం చేందుకు సిద్ధమవగా అదే గ్రామానికి చెందిన కొలగుంట్ల వెంకటేశ్వరరెడ్డి కూడా తన మిర్చిని కూడా తీసుకువస్తాననడంతో ఇరువరు తమ మిర్చి టిక్కీలను వాహంలోకి ఎత్తుకుని మల్ల వరంలో మంగళవారం సాయంత్రం

≫2

## ఎస్ఎస్ఎల్‌వి డి2
# రేపే ప్రయోగం

### నేడు షార్‌లో ఎంఆర్ఆర్ సమావేశం
### ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు



ప్రయోగానికి సిద్ధంగా ఎస్ఎస్ఎల్‌వి రాకెట్

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌థవన్ అంతరిక్ష కేంద్రం ఈ ఏడాది తొలి రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. ఇక్కడి మొదటి ప్రయోగ వేదిక నుంచి ఎస్ఎస్ఎల్‌వి డి2 రాకెట్‌ను శుక్రవారం ఉదయం ప్రయోగిస్తున్నారు. భారతీయ ఉపగ్రహ ప్రయోగ వాహక నౌకలలో ఇది 6వ తరహా రాకెట్. గత ఏడాది ఆగస్టు 7న ఈ సిరీస్‌లోని తొలి ప్రయోగం ఎస్ఎస్ఎల్‌వి డి1 విఫలమైంది. మళ్లీ ఇటువంటి రాకెట్‌ను రూపొందించి ప్రయోగిస్తున్నారు. స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో ఈ రాకెట్ విజయవంతమైతే 6వ తరహా రాకెట్ కూడా అంతరిక్షంలోకి ఉపగ్రహాలను చేర్చిన భారత శాస్త్రవేత్తలు దక్కించుకుంటారు. 120 టన్నుల బరువుతో మూడు ఘన ఇంధన బూస్టర్లు కలిగిన సరికొత్త రాకెట్ ఇది. 10 కిలోల నుంచి 500 కిలోల తేలికైన బరువు కలిగిన ఉపగ్రహాల శ్రేణిని అలవోకగా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టడానికి ఈ ఎస్ఎస్ఎల్‌వి రాకెట్‌ను మన శాస్త్రవేత్తలు రూపొం దించారు. మినీ శాటిలైట్లు, మైక్రో శాట్‌లు, నానో ఉపగ్రహాలను తక్కువ ఎత్తులో చేర్చడానికి శాస్త్రవేత్తలకు ఈ రాకెట్ ఎంతో ఉపయోగపడుతుందని నమ్ముతున్నారు. తక్కువ ఖర్చుతో కూడిన ఎస్ఎస్ఎల్‌వి చిన్నతరహా రాకెట్ల ప్రయోగంలో భారత శాస్త్రవేత్తలకు ఎక్కువ ఆదాయాలు తీసుకొస్తుందని చెప్తున్నారు. పైగా తక్కువ ఎత్తులోకి ఉపగ్రహాలను ప్రవేశపెడుతున్న కారణంగా భూమి చుట్టూ ఎక్కువసార్లు ప్రదక్షణలు చేసి ఎక్కువ ప్రాంతాలను గుర్తించే సామర్థ్యం ఈ ఉపగ్రహాలు కలిగి ఉంటాయి. ఈ కారణంగా ఎస్ఎస్ఎల్‌వి తరహా రాకెట్లు చిన్నవే అయినప్పటికీ ఇస్రో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అయితే

≫2





## ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో
# టిడిపి స్ట్రేటజీ కమిటీ సమావేశం

**మంగళగిరి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన ఉండవల్లిలోని ఆయన నివాసంలో వ్యూహ కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు విలేకరులతో మాట్లాడారు.ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైఎస్సార్సీని బంగాళాఖాతంలో కలిపేసి, టిడిపి 160స్థానాలు గెలుస్తుందన్నారు. కార్యకర్తలు, నేతల్ని ఎన్నికలకు సిద్ధం చేసేందుకు 35నియోజకవర్గాలను ఒకజోన్‌గా, రాష్ట్రాన్ని 5 జోన్లుగా విభజించి సమావేశాలు ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు.21న కడపలో,22న నెల్లూరులో, 23న అమరావతిలో, 24న ఏలూరులో, 25న విశాఖపట్నంలో జరిగే సమావేశాల్లో పార్టీ అధినేత చంద్రబాబుకూడా పాల్గొంటారని వివరించారు. రాజ్యాంగం ప్రకారం పాదయాత్రకు ఎలాంటి అనుమతి అవసరం లేదని గతంలో జగన్‌రెడ్డి చెప్పాడని, ఆయన చెప్పినట్లే లోకేష్ యువగళం యాత్రకు కూడా ఎలాంటి అనుమతి అవసరం లేదని చెప్పారు.జగన్ ఇచ్చే డబ్బుకు ఆశపడి తప్ప, వచ్చే ఎన్నికల్లో గెలుస్తామన్న నమ్మకంతో వైఎస్సార్సీ నుండి పోటీచేసేవారే ఉండరన్నారు.

లోకేష్ యువగళం పాదయాత్రకు అనూహ్యమైన ప్రజాస్పందన లభిస్తోందని చెప్పారు.ఈనెల 15, 16, 17తేదీల్లో టిడిపి అధినేత చంద్రబాబు, తూ.గో జిలో ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించబోతున్నారన్నారు.ప్రతికార్యకర్తలను ఎన్నికలకు సిద్ధం చేయడం కోసం,రాష్ట్రాన్ని 5జోన్లుగా విభజించి, 5సమావేశాలు పెట్టాలని టిడిపి వ్యూహకమిటీ సమావేశం నిర్ణయించిందన్నారు. 35 నియోజకవర్గాలను ఒకజోన్‌గా ఏర్పాటుచేయబోతున్నామని తెలిపారు.ఆ సమావేశాల్లో నియోజకవర్గ ముఖ్యనేతలు, ఇన్‌చార్జ్‌లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు,డివిజన్ ఇన్‌చార్జ్‌లు పాల్గొంటారని వివరించారు.

# 62 యేళ్లకు పెంపు

>> లను మంత్రి వర్గం ఆమోదించింది.వైజాగ్ టెక్ పార్కుకు 60 ఎకరాలు కేటాయించడంతో పాటుగా 100 మెగావాట్ల డేటా సెంటర్ ఏర్పాటుకు ఉద్దేశించిన ప్రతిపాదనను క్యాబినేట్ ఆమోదించింది.బందరు పోర్టుకు పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా రూ.3940కోట్లు రుణం తీసుకునేందుకు మంత్రివర్గం అంగీకరించింది. 9.75శాతం వడ్డీతో రూ.3940 కోట్ల రుణం తీసుకోనున్నది.నెల్లూరు బ్యారేజీకి నల్లపురెడ్డి శ్రీనివాసుల రెడ్డి పేరు పెట్టాలని నిర్ణయిఇంచింది. గ్రానైట్ కంపెనీలకు విద్యుత్తు రాయితీలు కల్పించేందుకు మంత్రి వర్గం ఆమోదించింది. యూనిట్‌కు రూ.రెండు చొప్పున వసూలు చేయాలని నిర్ణయించింది.ఈ సందర్భంగా సిఎం జగన్ విద్యుత్తు ప్రాజెక్టుల విధానంలో ప్రభుత్వం పలు ప్రాధాన్యతతో కూడిన మార్పులు తీసుకుని వచ్చినట్లు సిఎం జగన్ తెలిపారు.దీని వలన ఆయా కంపెనీలు తీసుకునే భూములకు ఎకరాకు రూ.31వేల లీజు కింద రైతుకు లాభం చేకూరుతుందని తెలిపారు. మెగావాట్‌కు రూ.లక్ష చొప్పున ప్రభుత్వానికి వస్తుందన్నారు. అంతేకాకుండా జీఎస్టీ రూపేణ రాష్ట్రానికి రెవెన్యూవస్తుందన్నారు. శ్రీకాళహస్తి, పుంగనూరుల్లో ఎలక్ట్రోస్టీల్ కాస్టింగ్ లిమిటెడ్‌లు పైపులు,ఫర్రో అల్లాయిస్ తయారీ పరిశ్రమలు పెట్టాడానికి అనుమతినిచ్చారు.శ్రీకాళహస్తిలో రూ.915,43 కోట్లు,పుంగనూరులో 171.96కోట్లు పెట్టుబడుల వస్తున్నాయి. మొత్తంగా ఇక్కడ 1087 కోట్ల పెట్టుబడి వస్తోంది.ఉక్కు,ఇంధన రంగం,ఎలక్ట్రానిక్,మారెట్కింగ్ డిమాండ్‌కు అనుగుణంగా పలు పరిశ్రమలు రాష్ట్రంలో రాబోతున్నాయని ముఖ్యమంత్రి జగన్ అన్నారు.రాష్ట్రంలో పెట్టుబడులను పెంచుకునే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు.విశాఖ పట్టణం కాపులప్పాడలో మరో 100 మెగావాట్ల డేటా సెంటరు ఏర్పాటు చేస్తారు.ఇందుకు రూ.7,210కోట్లు పెట్టుబడి అవుతుంది. వింగ్‌టెక్ మొబైల్ కంపెనీ తిరుపతిలో పరిశ్రమ ఏర్పాటు చేస్తారు.బోగాపురంలో 90 ఎకరాల స్థలంలో ఐటీ పార్కు ఏర్పాటు చేయడానికి మండలి ఆమోదం తెలిపింది.ఉగాదికి అందించే సంక్షేమ కార్యక్రమాలను, సంబరాలను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.వైఎస్సార్ ఆసరా,ఈబీసీ నేస్తం,వైఎస్సార్ కల్యాణ మస్తు.లానేస్తం కార్యక్రమాలను అమలు చేయడానికి మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.నందిగామలో 100 పడకల ఆస్పత్రికి ఆమోదం లభించింది.ఈ ఆస్పత్రి నిర్మాణానికి రూ.34.48కోట్లను కేటాయించామని, 54 మంది ఏర్పాటుకు అనుమతినిచ్చామని సిఎం జగన్ వివరించారు.జగనన్న విద్యావసతి దీవెన,విద్యాదీవెన కార్యక్రమాలకు క్యాబినేట్ ఆమోదం తెలిపింది.విద్యా,వైద్యశాఖలను నిర్వహిస్తున్న బొత్స సత్యనారాయణ, విడుదల రజనీలను ఈ సమావేశంలో అభినందించారు.ఈ సందర్భంలో మంత్రి కారుమూరి నాగేశ్వరరావు తమ శాఖ బాగా పనిచేస్తుందన్నారు.ధాన్యం బాగా కొనుగోలు చేసామని తమని అభినందించాలన్నారు. ఆయనతో పాటుగా అన్ని వర్గశాఖలు బాగున్నాయని,మీరంతా నన్ను అభినందించారా!అని చమత్కరించారు. ఈ సమావేశ అనంతరం అత్యంత శ్రద్దాసక్తులతో గడప,గడపకు కార్యక్రమాన్ని నిర్వహించాలని మంత్రులను కోరారు. పార్టీపరంగా గృహస్థాయినుంచి తీసుకున్న కార్యచరణను అమలులోమంత్రులు కీలకం కావాలన్నారు. విపక్షాల విష ప్రచారాన్ని గట్టిగా తిప్పి కొట్టాలన్నారు.సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు.

**చలన చిత్ర ప్రముఖులకు సంతాపం**

రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో ఇటీవల మృతి చెందిన చలనచిత్ర ప్రముఖులకు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసింది. చలనచిత్ర నటులు ఎం.బాలయ్య,యు.కృష్ణంరాజు, కృష్ణ, కైకాల సత్యనారాయణ,చలపతిరావు,కె.విశ్వనాథ్, సాగర్, జమున, వాణిజయరామ్‌లకు మంత్రివర్గ సభ్యులంతా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.సిఎం జగన్ మాట్లాడుతూ తెలుగు చిత్ర పరిశ్రమ ధృవతారలు రాలిపోవడం శోచనీయమన్నారు.వీరందరి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేసారు.



## పారిశ్రామిక దిగ్గజాలతో మంత్రి అమర్నాథ్ భేటీ
### గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సుకు హాజరుకావాల్సిందిగా ఆహ్వానం
### సిఎం జగన్ తరుపున ఆహ్వానించిన మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** విశాఖలో వచ్చేనెల మూడు, నాలుగు తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించ నున్న గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సుకు హాజరయ్యేందుకు వివిధ దేశాలు, రాష్ట్రాల నుంచి పారిశ్రామిక ప్రముఖులు ఇప్పటికే సంసిద్ధత వ్యక్తం చేసారన్నారు. మరింత మంది పారిశ్రామిక దిగ్గజాలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తరుపున రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆహ్వానాలు అందచేస్తున్నారు. ఇందులో భాగంగా రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీని మంత్రి అమర్నాథ్ బుధవారం స్వయంగా కలుసుకుని గ్లోబల్ ఇన్వెస్ట్మంట్ సదస్సుకు హాజరుకావాల్సిందిగా ఆహ్వానించారు.

అదేవిధంగా టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్‌ను మహీంద్ర గ్రూప్‌ఛైర్మన్ ఆనంద్ మహీంద్రాను మంత్రి అమర్నాథ్ కలుసుకుని ఆహ్వాన పత్రాలు అందచేసారు.

# 140 కోట్ల ప్రజలే నా కవచం

>> కాలంలో ఇలా జరగనందునే వారికి కంటగింపుగా ఉందంటూ కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయి విమర్శలుచేసారు. 2004 నుంచి 2014వరకూ ద్రవ్యోల్బణం గరిష్టస్థాయిలోపెరిగిందని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆదశాబ్దంలో జరిగినంత అవనీతి ఎప్పుడూ జరగలేదన్నారు. కాశ్మీర్‌నుంచి కన్యాకుమారివరకూ దేశం మొత్తం ఉగ్రవాదంతో హడలిపోయిందని ఆయన అన్నారు. జముకాశ్మీర్‌నుంచి ఈశాన్యం వరకూ మొత్తంప్రాంతం అభివృద్ధిలేదని, హింసమాత్రమే కనిపించిందన్నారు. ఆ పదేళ్లపాలనలో భారత్‌ప్రపంచ చిత్రపటంలో ఎంతో నిస్తేజంగా కనిపించిందన్నారు. ఏ ఒక్కరూ భారత్‌ను పట్టించుకున్నవారు లేరని, అదే గడచిన తొమ్మిదేళ్లుగా నిర్మాణాత్మక విమర్శలకు బదులు పనిగట్టుకుని విమర్శలుచేసే స్థితి విపక్షాలకు వచ్చిందని, ఎవరైతే మోడీని దూషించారో వారంతా కూడా మోడీ మాత్రమే సమస్యలు పరిష్కరించగలరన్న ధీమా వారిలో కనిపించిందన్నారు. పార్లమెంటులో మరోసారి హార్వర్డ్‌పై చర్చ వచ్చిందని, హార్వర్డు విశ్వవిద్యాలయంలో భారత్‌లోని విధ్వంసం ఒక కేస్‌స్టడీగా చేపట్టిందని కాంగ్రెస్‌చేసిన విమర్శలపై మోడీ స్పందించారు. ఇందుకు బదులుగా మోడీ మాట్లాడుతూ హార్వర్డ్ విశ్వవిద్యాలయం భారత్‌లో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల, పతనం అన్న అంశంపైనే కేస్‌స్టడీ నిర్వహించిందని గుర్తుచేసారు. భవిష్యత్తులో ప్రపంచంలోని మరిన్ని సంస్థలు కాంగ్రెస్ పార్టీపై అధ్యయనంచేసే అవకాశం లేకపోలేదని ఎద్దేవాచేసారు. అలాగే ఇపుడు ఇడి వల్లనే విపక్షాలన్నీ ఏకం అవుతున్నాయని, ఓటుహక్కు చేయలేని పనిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైర్టెరేట్ చేసిందని ఆయన పేర్కొన్నారు. అవినీతి అవకతవకలు అన్నీ బయటకు వస్తుండటంవల్లనే ఇపుడు విపక్షాలు ఏకం అవుతున్నాయని మండిపడ్డారు. ముందురోజు ప్రసంగంలో రాహుల్‌గాంధీ విమర్శలుకొనసాగిస్తూ ప్రధానికి బిలియనీర్ గౌతమ్ ఆదానితో లింకులు ఉన్నాయని ఆరోపించారు. అమెరికా కేంద్రంగా ఉన్న హిండెన్‌బర్గ్ పరిశోధన సంస్థ వెల్లడించిననవేదికతర్వాత ఈ గ్రూప్ మోసాలపై ఎందుకు దృష్టిసారించలేదని కూడా ప్రశ్నించారు. ఇదే అంశంపైనే హార్వర్డ్ వర్సిటీ రాజకీయాలు బిజినెస్ అన్న అంశంపైనే కేస్‌స్టడీచేసిందని, ఈ అంశంపై ప్రధానికి గోల్డ్‌మెడల్ ఇవ్వాల్సిందేనని ఎద్దేవాచేసారు.

# భూకంప మృతులు

>> ఉంది. టర్కీలో 60,000మందికిపైగా సహాయక సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. 20కిపైగా దేశాల నుంచి వెళ్లిన సహాయక బృందాలు కూడా బాధితులను శిథిలాల నుంచి బయటకు తీసేందుకు తోడ్పడుతున్నాయి. భూకంపం వల్ల కుప్పకూలిన భవనాల శిథిలాల కింద చిక్కుకున్న బాధితులు సాయం కోసం ఎదురుచూస్తున్నారు.

శిథిలాల కింద ఊపిరాడక ప్రాణాలతో పోరాడుతున్న పలువురు చిన్నారుల్ని గుర్తిస్తున్న సహాయక బృందాలు వారిని జాగ్రత్తగా బయటకు తీసి ఆస్పత్రులకు తరలిస్తున్నాయి. బహుళ అంతస్తుల భవనాల శిథిలాల కింద కుటుంబాలకు కుటుంబాలే మరణించిన ఘటనలు హృదయాలను మెలిపెడుతున్నాయి. భూకంపం ప్రభావం తమ దేశంలోని కోటీ 30 లక్షల జనాభాపై ఉన్నదని టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ తెలిపారు. ఆ దేశ మొత్తం జనాభా 8 కోట్ల 50 లక్షలన్నది గమనార్హం.

**బండరాయి కింద చేయి అడ్డుపెట్టి తమ్ముడిని కాపాడిన ఏడేళ్ల బాలిక**

సిరియాలో భూకంపం వల్ల ఓ భవనం కూలిన ఘటనలో ఓ అక్కా, తమ్ముడు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఏడేళ్ల బాలిక తాను బండరాయి కింద నలిగిపోతున్నా తమ్ముడికి దెబ్బలు తగలకుండా అతడి తలపై చెయ్యి అడ్డుపెట్టింది. ఓ భూకంప ప్రభావిత ప్రాంతంలో శిథిలాలను తొలగిస్తున్న సహాయక సిబ్బందికి ఈ దృశ్యం కనిపించింది. అక్కా, తమ్ముడు సజీవంగా బండరాయి కింద ఉండగా..సహాయక సిబ్బంది వారిని కాపాడారు. 17 గంటల తర్వాత వారిద్దరూ ఆ భయానక పరిస్థితి నుంచి బయటపడ్డారు. ఈ ఫోటోను ఐక్యరాజ్యసమితి ప్రతినిధి మహమ్మద్ సఫా తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశారు. 'శిథిలాల కింద 17 గంటలపాటు తమ్ముడి తలకు చేయి అడ్డుగా పెట్టి కాపాడిన 7 యేళ్ల బాలిక సురక్షితంగా బయటపడింది. ఈ ఫోటోను ఎవరూ షేర్ చేయడంలేదు. ఒవేళ మరణించి ఉంటే వైరల్ అయ్యేది. దయచేసి సానుకూల సందేశాలను కూడా షేర్ చేయండి అని ఆయన ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయింది. 'అద్భుతం జరిగింది. ఆమె చాలా గొప్ప అక్క. ధైర్యవంతురాలు అంటూ పలువురు నెటిజన్లు కొనియాడుతున్నారు. పిల్లల మధ్య ఉండే ప్రేమ బంధానికి ఈ బాలిక చేసిన సాహసం నిదర్శనమని పోస్టులు పెడుతున్నారు.


**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:08/02/23

DAY - SINGAM SERIES Dr No:173
1st Prize Rs.100000/- 845372
2nd Prize Rs.7000/- 15639
3rd Prize Rs.3500/-
03244 06771 17719 40775 52667
65760 70059 75333 78492 94187
4th Prize Rs.200/-
1024 2215 2233 4135 4654 4920 5343
5834 6787 6845
5th Prize Rs.100/-
0765 0802 1967 4177 5183 5528 5582
5959 7501 8187
6th Prize Rs.50/-
0125 1466 2730 3801 5455 7704 9102
0230 1536 2755 4014 5456 7749 9133
0231 1881 2801 4047 5854 7974 9167
0233 1883 2849 4088 6270 8082 9446
0296 1893 2867 4257 6777 8170 9494
0463 1913 2994 4383 6818 8186 9535
0496 2060 3006 4392 6899 8352 9562
0542 2114 3030 4490 6924 8411 9600
0554 2209 3169 4768 7109 8762 9939
0635 2334 3302 4809 7193 8794 9999
0968 2341 3418 4904 7233 8803
1156 2406 3446 5070 7514 8836
1257 2527 3547 5091 7567 8838
1266 2590 3672 5357 7578 8866
1331 2630 3690 5427 7694 8922

DAY - KUIL SERIES Dr No:173
1st Prize Rs.100000/- 936564
2nd Prize Rs.7000/- 27156
3rd Prize Rs.3500/-
09627 15916 20249 29604 32852
38871 71424 72880 89652 97453
4th Prize Rs.200/-
0117 1157 2121 2307 3515 5577 6117
8569 9378 9421
5th Prize Rs.100/-
0929 1240 1489 3518 4770 5866 6413
7118 8426 8633
6th Prize Rs.50/-
0054 1722 3063 4624 6104 7881 9143
0070 1983 3175 4673 6156 8070 9146
0095 1992 3369 4775 6180 8171 9358
0258 2060 3500 5036 6194 8233 9432
0303 2139 3623 5069 6308 8339 9524
0364 2177 3646 5178 6374 8348 9532
0498 2270 3962 5688 6500 8391 9577
0680 2295 3978 5732 6530 8474 9629
0718 2605 4113 5768 6927 8488 9745
0743 2661 4230 5794 7053 8502 9887
0808 2868 4293 5852 7353 8750
1000 2887 4376 5855 7384 8827
1446 2912 4393 5940 7462 8997
1501 2955 4412 5959 7515 9026
1513 2992 4577 6081 7880 9092

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:08/02/23

DAY - ROSA SERIES Dr No:173
1st Prize Rs.100000/- 384321
2nd Prize Rs.7000/- 79767
3rd Prize Rs.3500/-
12823 30629 41384 41668 48040
53684 62853 73728 82008 82266
4th Prize Rs.200/-
0146 0719 1603 2084 4029 4232 5162
5181 5911 6422
5th Prize Rs.100/-
0666 0986 2161 2803 5056 5358 6217
7049 7573 9972
6th Prize Rs.50/-
0037 1255 2522 3831 5548 7101 8491
0096 1302 2593 3983 5638 7337 8709
0107 1428 2603 4101 5749 7374 8848
0147 1463 2662 4393 5761 7414 8875
0148 1520 2697 4458 5855 7599 9033
0284 1815 2982 4520 6234 7791 9296
0333 1876 3007 4662 6302 7849 9353
0334 1937 3053 4729 6314 7868 9495
0350 1947 3222 5037 6383 8238 9508
0469 1974 3287 5157 6390 8263 9551
0577 2051 3393 5160 6556 8302
0923 2149 3524 5192 6565 8312
1023 2187 3748 5236 6620 8348
1101 2511 3805 5380 6755 8377
1206 2520 3808 5531 7080 8461

DAY - DEAR SERIES Dr No:173
1st Prize Rs.100000/- 427958
2nd Prize Rs.7000/- 35687
3rd Prize Rs.3500/-
09334 10768 12620 31327 32970
35541 37820 57687 67172 75782
4th Prize Rs.200/-
0073 3970 5851 6975 7033 7530 8204
8273 9558 9814
5th Prize Rs.100/-
0285 1594 3971 4992 5537 5698 7316
8265 8555 9586
6th Prize Rs.50/-
0017 1432 2842 4276 5803 7137 8932
0045 1464 2846 4279 5894 7407 9016
0080 1584 3272 4377 6140 7598 9322
0095 1591 3287 4420 6272 7614 9404
0291 1919 3309 4586 6627 7787 9463
0430 2043 3468 4650 6628 7942 9473
0448 2188 3505 4723 6727 7943 9599
0565 2347 3614 4844 6746 8094 9647
0935 2365 3796 5014 6758 8338 9766
1048 2452 3859 5054 6782 8727 9993
1178 2543 3884 5112 6814 8818
1184 2564 4022 5219 6821 8831
1252 2565 4065 5345 6891 8877
1253 2654 4073 5563 6929 8892
1256 2774 4174 5652 7062 8895

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:08/02/23

DAY - THANGAM SERIES Dr No:173
1st Prize Rs.100000/- 774293
2nd Prize Rs.7000/- 21649
3rd Prize Rs.3500/-
15992 16076 19315 29118 33324
67996 83941 85960 92699 96429
4th Prize Rs.200/-
0382 1481 1692 1934 2024 2034 5668
5964 7180 8225
5th Prize Rs.100/-
0904 2337 2912 3178 5400 7453 7772
8386 8418 9871
6th Prize Rs.50/-
0002 1732 3584 5412 7079 8232 9501
0179 1900 3612 5699 7093 8310 9510
0406 2260 3661 5935 7345 8312 9528
0433 2343 3946 6015 7363 8313 9622
0499 2378 3988 6033 7385 8338 9624
0525 2557 4403 6046 7516 8344 9680
0528 2604 4419 6089 7538 8365 9718
0640 2685 4425 6130 7592 8419 9747
0789 2691 4464 6280 7714 8604 9957
1200 2785 4468 6322 7737 8973 9988
1335 2826 4539 6540 7769 9019
1377 2984 4707 6688 7815 9119
1479 2995 4806 6771 7871 9195
1496 3325 4810 6862 8016 9202
1596 3455 4862 7014 8024 9375

DAY - VAIRAM SERIES Dr No:32
1st Prize Rs.50000/- 371685
2nd Prize Rs.7000/- 57880
3rd Prize Rs.3500/-
10396 47432 49084 57635 66946
68950 71767 81041 84210 86676
4th Prize Rs.200/-
0910 1389 1410 1545 3659 4468 5352
6727 9039 9754
5th Prize Rs.100/-
1131 2865 3887 4093 6820 7010 7647
8444 8882 9070
6th Prize Rs.50/-
0239 1563 3867 5155 6614 8106 8848
0294 1756 3984 5241 6700 8281 8921
0320 1778 3990 5336 6720 8355 8926
0383 1783 4034 5376 6830 8399 8967
0490 1934 4098 5568 6914 8433 9147
0659 2251 4281 5727 6991 8446 9310
0945 2294 4307 5887 7077 8490 9353
1125 2314 4426 5947 7147 8713 9437
1169 2348 4493 6104 7311 8734 9818
1184 2518 4506 6130 7506 8750 9865
1335 2844 4777 6307 7553 8778
1398 3191 4887 6309 7731 8785
1400 3386 5053 6406 7835 8805
1402 3579 5107 6496 7848 8809
1494 3633 5149 6499 7861 8841

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:08/02/23

DAY - NALLANERAM SERIES Dr No:173
1st Prize Rs.50000/- 563715
2nd Prize Rs.7000/- 42837
3rd Prize Rs.3500/-
19876 22360 24192 31542 37875
42031 64166 92523 94095 96588
4th Prize Rs.200/-
0689 1054 2512 2813 4730 5027 8072
8084 8473 9113
5th Prize Rs.100/-
0343 0545 0572 1791 2714 2910 3438
4268 6908 8963
6th Prize Rs.50/-
0282 1202 2428 4229 5830 6916 8500
0295 1253 2655 4266 5972 7134 8860
0344 1335 2673 4407 6088 7209 8938
0480 1377 2881 4422 6223 7220 9249
0602 1654 2901 4613 6266 7274 9461
0609 1667 3008 5106 6479 7291 9475
0611 1864 3123 5123 6494 7330 9525
0643 1885 3294 5197 6512 7501 9727
0657 1945 3570 5337 6553 7510 9840
0754 1981 3574 5425 6597 7638 9952
0830 2038 3880 5529 6606 7662
0835 2070 3910 5569 6661 7931
0856 2118 4080 5640 6754 7970
1039 2317 4190 5667 6856 8253
1080 2339 4211 5799 6860 8492

DAY - MANI SERIES Dr No:32
1st Prize Rs.50000/- 295998
2nd Prize Rs.7000/- 43988
3rd Prize Rs.3500/-
02980 03057 04921 14138 16613
24630 27791 36857 74023 82680
4th Prize Rs.200/-
0064 0258 0970 1384 1784 2090 6116
6559 9329 9751
5th Prize Rs.100/-
1108 2403 2950 5482 5533 6551 6786
7591 7676 7870
6th Prize Rs.50/-
0125 1190 3167 4889 6178 7417 9394
0159 1316 3226 4942 6204 7468 9450
0192 1373 3408 5143 6209 7515 9546
0214 1391 3416 5188 6331 7815 9590
0234 1759 3458 5189 6382 7864 9597
0245 1847 3731 5248 6608 8094 9675
0337 1890 3732 5365 6645 8408 9724
0358 2078 3841 5486 6692 8475 9727
0440 2202 4055 5634 6739 8498 9890
0626 2342 4299 5635 7115 8529 9894
0749 2602 4412 5710 7192 8537
0848 2642 4479 5793 7222 8555
0957 3079 4531 5796 7260 8957
1116 3106 4690 5856 7278 8999
1142 3165 4824 5979 7350 9035

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:08/02/23

DAY - KUMARAN SERIES Dr No:173
1st Prize Rs.50000/- 824457
2nd Prize Rs.7000/- 57509
3rd Prize Rs.3500/-
03601 05130 26455 35361 44262
71998 82148 89293 89685 96255
4th Prize Rs.200/-
1064 1530 2436 2875 3833 4314 4895
7517 8228 8689
5th Prize Rs.100/-
2418 4027 4188 4195 5946 6212 7470
8852 8893 9682
6th Prize Rs.50/-
0006 1172 2601 4375 6027 7711 9156
0104 1207 2831 4378 6065 7769 9355
0140 1218 2892 4574 6154 7784 9481
0279 1306 3366 4590 6323 7799 9618
0283 1456 3484 4606 6668 7804 9624
0340 1535 3566 4663 6807 7854 9748
0399 1570 3627 4856 6915 7894 9842
0499 1700 3889 5025 7033 8111 9858
0531 1948 4053 5052 7081 8145 9875
0589 2124 4063 5277 7095 8260 9936
0799 2216 4078 5640 7122 8356
0907 2411 4086 5651 7227 8424
0920 2416 4100 5677 7240 8520
1018 2465 4233 5783 7319 8901
1110 2576 4364 5907 7468 8922

DAY - VISHNU SERIES Dr No:173
1st Prize Rs.50000/- 135281
2nd Prize Rs.7000/- 68621
3rd Prize Rs.3500/-
05753 12300 13849 21149 60442
60635 78435 85800 87373 93256
4th Prize Rs.200/-
1119 1915 2403 3522 4037 4949 5547
6994 9115 9137
5th Prize Rs.100/-
2486 2673 2723 2775 2980 4500 5577
7298 7441 7784
6th Prize Rs.50/-
0000 1180 2785 4473 6021 7516 9340
0270 1298 2866 4601 6087 7556 9405
0420 1449 2943 4686 6249 7687 9409
0435 1889 3021 4876 6364 7709 9433
0494 1989 3079 4927 6429 7817 9494
0817 2057 3269 5232 6440 7956 9670
0873 2200 3422 5273 6512 8087 9743
0888 2214 3675 5509 6604 8326 9955
0940 2239 3898 5623 6729 8481 9978
0964 2444 3975 5682 6833 8814 9983
1036 2455 4172 5744 6954 8959
1043 2521 4193 5774 7235 9177
1075 2583 4244 5907 7292 9201
1127 2681 4282 5913 7430 9251
1135 2687 4417 6009 7447 9325

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:08/02/23

SWARNALAXMI SERIES Dr No:173
1st Prize Rs.50000/- 173325
2nd Prize Rs.7000/- 95275
3rd Prize Rs.3500/-
16449 27862 38384 49611 51155
62502 73211 73749 84518 95640
4th Prize Rs.200/-
0298 0487 1602 2372 3472 6218 7579
8084 9049 9253
5th Prize Rs.100/-
0531 4067 4908 5587 6537 6898 7246
8083 8744 9053
6th Prize Rs.50/-
0053 1196 2819 4475 5592 7193 8931
0067 1225 2864 4537 5609 7244 9087
0080 1247 2926 4580 5681 7266 9285
0173 1256 3137 4675 5746 7339 9484
0279 1391 3240 4740 6369 7534 9535
0411 1456 3249 4783 6430 7752 9570
0496 1542 3307 4795 6469 7872 9575
0577 1559 3390 4796 6503 7943 9635
0753 1570 3482 4821 6516 7987 9673
0878 1599 3594 4876 6527 8171 9990
0951 2205 3595 4961 6698 8450
0966 2486 3774 5122 6766 8459
1054 2648 3997 5142 6798 8728
1099 2707 4131 5327 7043 8729
1160 2752 4208 5583 7179 8834

DAY - LION SERIES Dr No:32
1st Prize Rs.50000/- 761137
2nd Prize Rs.7000/- 48797
3rd Prize Rs.3500/-
15699 26431 26811 37766 48169
59502 61635 72649 83219 94156
4th Prize Rs.200/-
3768 4042 4080 4388 4474 5087 5936
6420 6806 9767
5th Prize Rs.100/-
1214 2162 3589 5620 6643 7648 7770
8592 8984 9414
6th Prize Rs.50/-
0002 1429 2838 4408 5758 6726 8773
0030 1548 3117 4640 5820 6736 8827
0045 1609 3130 4832 5841 6738 9029
0075 1663 3310 4880 6077 6891 9134
0122 1667 3440 4888 6108 7162 9313
0159 1763 3503 5107 6159 7412 9388
0490 2036 3802 5157 6308 7718 9754
0587 2102 3811 5313 6344 7768 9779
0626 2115 3829 5387 6349 7780 9811
0765 2223 3848 5503 6402 8070 9906
0832 2348 3889 5587 6469 8110
0942 2398 3912 5591 6474 8255
1008 2543 4055 5639 6547 8447
1171 2553 4068 5705 6662 8555
1406 2561 4361 5755 6675 8569


# రేపే ప్రయోగం

>> తొలి అపజయం వారిని నిరాశపరిచింది. రాకెట్‌లోని షార్‌లో తయారైన మూడు ఘన ఇంధన మోటార్లు సక్రమంగా పనిచేసినప్పటికీ శీర్షభాగంలో ఉన్న విటిఎంలో తలెత్తిన సెన్సార్ సమస్య వల్ల అప్పటి ప్రయోగం విఫలమైనట్లు ఇస్రో ఒక అంచనాకు వచ్చింది. ప్రస్తుతం ఘన ఇంధన మోటార్లు మాత్రమే కాకుండా వెలాసిటీ ట్రిమ్మింగ్ మాడ్యూల్ (విటిఎం)ను కూడా సక్రమమైన రీతిలో పనిచేసే విధంగా శాస్త్రవేత్తలు నిశితంగా గమనిస్తున్నారు. 50 లీటర్ల ద్రవ ఇంధనం కలిగిన ఈ విటిఎం ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలోకి ప్రవేశపెట్టే సమయంలో కీలకపాత్ర పోషిస్తుంది.

**సోమనాథ్ ఆధ్వర్యంలో రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు**

ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ రాకెట్ ప్రయోగానికి మూడురోజుల ముందు నుంచే షార్‌లో ఎస్‌ఎస్‌ఎల్‌వి ప్రయోగ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఆయన ఆధ్వర్యంలో ఈ సారి గురితప్పకుండా ఈ రాకెట్‌ను ప్రయోగించాలని చూస్తున్నారు. రాకెట్ ప్రయోగానికి సంబంధించి గురువారం మధ్యాహ్నం ఎంఆర్ఆర్ సమావేశం నిర్వహించి ఖచ్చితమైన ప్రయోగ సమయాన్ని నిర్ధారిస్తారు. ఘన ఇంధన దశలు ఎక్కువగా ఉన్న కారణంగా ఇప్పటికే ఆ దశలను ఇంధనంతో నింపిన కారణంగా కౌంట్‌డౌన్ సమయం చాలా తక్కువగా ఉంటుంది. ఈ కారణంగా ప్రయోగానికి ముందు మాత్రమే కౌంట్‌డౌన్ మొదలుపెట్టి అనంతరం రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తున్నారు. ఈ సారి వీక్షకులను కూడా అనుమతించడంతో ప్రయోగాన్ని దగ్గరుండి చూసేందుకు పలువురు ఉత్సాహపడుతూ తమ పేర్లు నమోదు చేసుకుంటున్నారు.

# సంప్రదించలేదు..

>> రాష్ట్ర ప్రభుత్వానిదేనని రాజ్యసభలో తెలిపారు.ఇందులో కేంద్రం,న్యాయ వ్యవస్థలు చోరబడలేవని వివరించారు. రెండు, మూడు రాజధానుల ప్రధాన ఉద్దేశం పాలనా వికేంద్రీకరణే అన్నారు.అధికారం ఒకే చోట కేంద్రీకృతం కాకుండా అన్ని ప్రాంతాలు మిగతా వాటితో సమంగా అభివృద్ధి చెందాల్సివుంది.రాజధాని నిర్ణయాంశం అంతా రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు.

## రాజ్యసభ అధ్యక్ష పీఠంపై ఎంపి విజయసాయిరెడ్డి



**విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** రాజ్యసభ ప్యానల్ వైస్ ఛైర్మన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి సభా కార్యకలాపాలను సజావుగా నడిపించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సభలో జరిగిన చర్చలో పలువురు ఎంపీలకు మాట్లాడే అవకాశం కల్పించారు అంతకు ముందు గత ఏడాది ఆగస్టు లో జరిగిన వర్షాకాల సమావేశాల్లో విజయసాయిరెడ్డి మొట్టమొదటి సారిగా అధ్యక్ష పీఠంపై కూర్చునే అవకాశం దక్కించుకున్నారు.

### వారం - వర్జ్యం

**9-2-2023 గురువారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తె ధనిష్ఠ
చవితి తె.05-21; ఉత్తర రా.08-29
వర్జ్యం తె.05-18 ల
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

### వార్తాఫలం

**మేషం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**వృషభం:** వృత్తి విద్యా రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. వాహన యోగం.

**మిథునం:** వృథా ఖర్చులుంటాయి. కుటుంబంలో మనస్పర్థలుంటాయి.

**కర్కాటకం:** ఊహించని వార్తలు వింటారు. ముఖ్యమైన పనులు వాయిదా.

**సింహం:** స్త్రీలకు శుభ యోగం. దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.

**కన్య:** వివాదాలకు దూరంగా వుండండి. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**తుల:** శుభ వార్తలు వింటారు. సామాన్య ధన లాభాలుంటాయి. గృహ యోగం.

**వృశ్చికం:** వ్యాపారులకు పోటీ ఎదురైనా ఎవరి లాభాలు వారికి ఉంటాయి.

**ధనుస్సు:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరిస్తారు. రుణాలు మంజూరు.

**మకరం:** ఉత్సాహంగా గడుస్తుంది. వృత్తి విద్యాకోర్సుల్లో చేరతారు. గృహ ప్రాప్తి.

**కుంభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వివాదాలకు దూరంగా ఉంటే మంచిది.

**మీనం:** స్త్రీలకు శుభ యోగం. ఆకస్మిక ప్రయాణం చేస్తారు. కుటుంబ ఖర్చులధికం.

- **పాలకుర్తి సంతోష్ శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

# కృష్ణానదిపై మరో వంతెన

**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ మీదుగా కృష్ణానదిపై మరో వంతెన నిర్మాణానికి పూర్వరంగం సిద్ధమవుతుంది. ఇందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతో చర్యలు ఆరంభమయ్యాయి.విజయవాడ తూర్పు వైపునుంచి కృష్ణాజిల్లా పొట్టిపాడునుంచి గుంటూరు జిల్లా కాజ వరకు మొత్తం 49.3కిమీ మేర బైపాస్ రోడ్డు నిర్మించేందుకు నిర్దేశించిన ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఈ ప్రాజెక్టుకు రూ.4,607.80 కోట్లు వ్యయం అంచనా వేసారు.విజయవాడ పశ్చిమ వైపు నుంచి చిన్న అవుటపల్లి దగ్గర నుంచి గొల్లపూడి మీదుగా కాజ వరకు బైపాస్ రోడ్డు నిర్మాణం జరుగుతుంది.తూర్పు వైపు నుంచి మరో బైపాస్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం ప్రతిపాదన చేసింది.రాష్ట్ర ప్రభుత్వ ఈ ప్రతిపాదనకు కేంద్రం ఆమోదం తెలిపింది.జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్ఏఐ) ఎలైన్‌మెంటును ఖాయం చేసింది.డీపీఆర్‌ను సిద్ధం చేయించే పనిలో పడింది. తొలుత తూర్పు బైపాస్ రోడ్డు 40కిమీటరు పరిధికి అంచనా వేసారు.అయితే ఈ పరిధి 49.3కి విస్తరించే అవకాశం ఉంది.దీనిని అనుసరించి కృష్ణా జిల్లాలో 29.5 కిలో మీటర్లు,గుంటూరు జిల్లాలో 19.7కిమీ మేర విస్తరించి ఉంటుంది.100కిమీ వేగంతో వాహనాలు ప్రయాణం చేయడానికి వీలుగా ఈ రహదారి నిర్మాణం జరుగుతుంది.ఇప్పటి ఎలైన్‌మెంట్‌ను అనుసరించి రోడ్డువరకు నిర్మాణ వ్యయం రూ.2,215.48 కోట్లు అవుతుంది.295 ఎకరాల భూమి సేకరణకు 1,176.08కోట్లు, విద్యుత్తు స్తంభాలు, కాల్వలు పక్కకుమార్చేందుకు రూ.39.41 కోట్లుఅవుతుంది.జీఎస్టీ రూ.1,176 కోట్లు కలిపి మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.4,607.80కోట్లు అవుతుందని అంచనా వేసారు.

# ప్రమాదం

>>బయలు దేరి గుంటూరు ఏసీకి తరలించారు. తిరుగు ప్రయాణంలో రోడ్డుపై పొగమంచు దట్టంగా పట్టడంతో నెమ్మదిగా వాహనాన్ని నడుపుకుంటూ వినుకొండవైపు వస్తున్నారు. వాహనం పాతమాగులూరు సమీపంలోకి వచ్చేసరికి ఎదురుగా వస్తున్న గుంతకల్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్ ఢీకొట్టింది. క్యాబిన్‌లో ఉన్న ఇరువురి తలలకు బలమైన గాయాలు కావడంతోఅక్కడి కక్కడేకన్ను మూశారు. సంతమాగులూరు ఎస్సై నాగశివవారెడ్డి, ఏఎస్సై శ్రీనివాసరావులు తన సిబ్బందితో ఘటనాస్థలికి వెళ్లి మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# అప్పర్‌భద్ర రాష్ట్ర ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు



## ప్రాజెక్టు నిర్మిస్తే రాయలసీమ ఎడారే

### కర్ణాటక ఎన్నికల్లో లబ్ధికోసమే నిధులు కేటాయించిన కేంద్రం

### సుప్రీం కోర్టు తీర్పునకు విరుద్ధంగా అప్పర్ భద్ర నిర్మాణం

### సిఎం సహా మంత్రులు, ఎంపిలు నోరు మెదపడం లేదు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి

**అనంతపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త బ్యూరో:** కేంద్ర ప్రభుత్వం తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఎగువ భద్ర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణానికి వేల కోట్ల నిధులు విడుదల చేసిందని ప్రాజెక్టు నిర్మాణం జరిగితే రాయలసీమ ప్రాంతం ఎడారిగా మారుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని జడ్పి సమావేశ మందిరంలో సిపిఐ అనుబంధ ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో ఎగువ భద్ర ప్రాజెక్టు నిర్మాణంపై అన్ని రాజకీయ పార్టీలు, రైతు, ప్రజా సంఘాల నాయకులతో కలిసి నిరసన సదస్సు నిర్వహించారు. ఏపి రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సాగునీటి ప్రాజెక్టు విశ్లేషక నిపుణుడు లక్ష్మినారాయణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, పుట్టపర్తి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కర్ణాటక ప్రభుత్వం అక్రమంగా తుంగభద్రపై లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మిస్తోందని అసహనం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు నిర్మాణం జరిగితే భవిష్యత్తులో రాయలసీమకు చుక్క నీరు వచ్చే పరిస్థితి ఉండదని ఎడారిగామారే ప్రమాదం ఉందని దీంతోపాటు తెలంగాణ, రాజోలు బండ ప్రాజెక్టు, శ్రీశైలం డ్యాంకు సైతం నీరు అందే అవకాశం లేకుండా పోతుందని విచారం వ్యక్తం చేశారు.

అప్పర్ భద్రా వల్ల జరిగే నష్టాన్ని అంచనా వేసి రాష్ట్ర ప్రజలకు తెలిపేందుకు ఈ నెల 13 నుంచి 24 వరకు ఎపి సాగునీటి ప్రాజెక్టుల కాలువలపై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, కార్యదర్శి వర్గ సభ్యులు పర్యటించనున్నామన్నారు. మొదటి రోజు తుంగభద్ర డ్యాం చేరుకుని బోర్డు చైర్మన్ కార్యదర్శిలతో చర్చించి పూర్తి వివరాలు సేకరిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలను చైతన్య పరిచి బిజెపి ప్రభుత్వంపై ఉద్యమిస్తామన్నారు. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌పై సుప్రీం కోర్టులో వ్యాజ్యం నడుస్తున్న నేపథ్యంలో ఎగువ భద్ర ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం దుర్మార్గమైన చర్య అని ఘాటుగా విమర్శించారు.

కేంద్రం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి నిధులు కేటాయించడం సుప్రీం కోర్టు నిబంధనలకు విరుద్ధ మనిమండి పడ్డారు. తక్షణమే రాష్ట్రప్రభుత్వం సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ ప్రాజెక్టుల నిర్మాణంపై రాయలసీమ వాసిగా స్పందించాల్సిన ముఖ్యమంత్రి బిజెపితో లాలూచీతో నోరు మెదపడం లేదని తూర్పారబట్టారు. అప్పర్ భద్రకు 5,300కోట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తే పార్లమెంట్‌లో వైఎస్సార్సీ ఎంపిలు ఏ మాత్రం ఖండించక పోవడం దారుణమన్నారు. రాయలసీమలో పుట్టిన సిఎం జగన్‌కు సీమ ప్రజల మీద ప్రేమ లేదని బిజెపి ప్రభుత్వం సవతి ప్రేమ చూపిస్తోందని ఏకరువు పెట్టారు. అప్పర్ భద్ర ఆపేందుకు అన్ని రాజకీయ పార్టీలు, రైతు, ప్రజా సంఘాలు, ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. రాయలసీమకు భవిష్యత్తు ఉండాలంటే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అప్రమత్తం కావాలని కోర్టుకు వెళ్లడమే కాకుండా తమ పోరాటంలో భాగస్వామ్యం కావాలని హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, కేశవరెడ్డి, శ్రీరాములు, లింగమయ్య, మల్లికార్జున, రమణ, సంతోష్‌కుమార్, ఎపి గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రామాంజినేయులు, టిడిపి అధికార ప్రతినిధి శివబాల, బిసి సెల్ జిల్లాకార్యదర్శి నరసింహులు, రైతు సంఘం నాయకులు పంచ రామకృష్ణ, ధనుంజయ, రమేష్, పండ్లతోటల సంఘం నాయకులు అనంత రాముడు, రాము, మానవ హక్కుల సంఘం నాయకులు బాషా, సీపీఐ ఎమ్మెల్ నాయకుడు చంద్రశేఖర్, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకుడు నాగరాజు, పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి నాగరాజు, రైతు ప్రజా సంఘాల నాయకులు, వామపక్ష పార్టీలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో కుంభాభిషేకం పూజలకు శ్రీకారం

# నీలకంఠేశ్వరస్వామి ఆలయ కుంభాభిషేకం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ఆలయాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు సంబంధించి పూర్తి కాగా ఆ ఆలయాల్లో కుంభాభిషేకం చేపట్టారు. బుధవారం బాలాలయస్థాపన, కలశస్థాపన, హోమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 13నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న దృష్ట్యా ఓ వైపు అధికారులు, మరో వైపుధర్మకర్తల మండలి పరుగులు తీస్తుంది. చక చకా పనులు నిర్వహిస్తున్నారు. ఆహ్వాన పత్రికలను అందిస్తూ మరో వైపు ధార్మిక కార్యక్రమాల వైపు దృష్టిసారించారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తీశ్వరాలయానికి దక్షిణాన వెలసిన పురాతన నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో ఆగస్తీశ్వరస్వామి ఆలయం, భక్తకన్నప్ప కొండపై చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి కావటంతో ఇక్కడ కుంభాభిషేకానికి సిద్ధం చేసారు ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాథన్ గురుకుల్ పర్యవేక్షణలో గురుకుల్ నిరంజన్,పౌరోహితులు అర్ధగిరి స్వామిలు వేద మంత్రాలను పఠిస్తుండగా శాస్త్రోక్తంగా పూజలు ప్రారంభించారు. శుక్రవారం కుంభాభిషేకం నిర్వహించబడుతుందని ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్ వివరించారు. కాగా ఈ కార్యక్రమాల్లో ఆలయ ఉపప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్తల మండలి మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# క్షేత్ర పాలకునికి విశేషాభిషేకాలు, పల్లకి సేవ



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు, కాలభైరవునికి బుధవారం విశేషాభిషేకాలు, అలంకారాలు,పల్లకి సేవలను నిర్వహించారు. మంగళవారం అర్థరాత్రి కాలభైరవుని స్వామి ఆలయంలో పూజలు ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన దేవుళ్ళకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క సామికి విశేష పూజలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడి క్షేత్రపాలకుడుగా ఈశాన్య మూల వెలసిన కాలభైరవునికి విశేష పూజలు నిర్వహిస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో కాలభైరవుడు, బట్టల భైరవుడు వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. కాలభైరవునికి పూజల సందర్భంగా ఆలయ ప్రాంగణం అంతా హర ..హర .. మహాదేవ శంభోశంకరా, ఓం నమ:శివాయః నామస్మరణతో మార్మోగింది. సకల దేవతలకు నిలయంగా శ్రీకాళహస్తీశ్వరాలయం విరాలజిల్లుతుంది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు దగ్గర పడుతున్న కొద్ది ఏర్పాట్లలో అధికారులు పాలకులు తలమునకలై ఉన్నారు. భక్తులు ఉత్సవాల్లో తలమునకలై ఉన్నారు. ఈ నేపథ్యంలో స్వామి అమ్మవార్లకు నిత్య పూజలతో ఆరాధిస్తూ పరివార దేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క కార్యక్రమంతో పూజలు,అభిషేకాలు నిర్వహిస్తున్నారు.

**కాలభైరవునికి పల్లకిసేవ:**
అలాగే ఆలయానికి అనుబంధంగా ఉన్న దక్షిణ కాళికామాత ఆలయం సమీపంలో వెలసిన కాలభైరవుని ఆలయంలో కూడా కాలభైరవునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆలయ అర్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో కాలభైరవునికి షోడశాభిషేకాలు నిర్వహించారు. వడమాల, నిమ్మకాయల మాలను ధరింపజేసారు. విశేష పూలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం వేద మంత్రాలు, మంగళవాయిద్యాల మధ్య ఆలయ ప్రాకారంలో ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ సిబ్బంది, స్థానిక భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు.



# లోకేష్ పాదయాత్ర దిగ్విజయంగా జరగాలి

### కేశినాని శివనాథ్

**తిరుమల, ఫిబ్రవరి 8ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని, వారికి ఆత్మస్థైర్యం కల్పించేందుకు టిడిపి యువనేత, ఎమ్మెల్సీ నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 400రోజులు దిగ్విజయంగా జరగాలని శ్రీవారిని వేడుకున్నట్లు టిడిపి నేత కేశినేని శివనాథ్ తెలిపారు. ఈ రాష్ట్రప్రజలు సుభిక్షంగా ఉండాలని మనస్ఫూర్తిగా స్వామివారిని ప్రార్థించాననిఅన్నారు. బుధవారం అభిమా నులు, అనుచరులతో కలసి ఆయన వెంకన్నను దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

# పంచాయతీ నిధుల మళ్లింపు కేసులో కౌంటర్ దాఖలు చేయండి

### ఎపి హైకోర్టు

**విజయవాడ, ఫిబ్రవరి8, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో పంచాయతీ నిధులను ప్రభుత్వం మళ్లించిందంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. రాష్ట్ర పంచాయతీ చాంబర్ అధ్యక్షుడు వైవీబీ రాజేంద్ర ప్రసాద్ వేసిన పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. రాజేంద్ర ప్రసాద్ తరపున న్యాయవాది వీరారెడ్డి వాదనలను విన్పిం చారు. నిధులను ఒక ఖాతానుంచి మరో ఖాతాకు ఎలా బదిలీ చేస్తారని హైకోర్టు ప్రశ్నించింది. నిధులు దుర్వినియోగం కాకూడదు కదా అని ప్రభు త్వాన్ని ధర్మాసనం ఈ సందర్భంగా ప్రశ్నించింది. ఒక ఖాతా నుంచి ఒక ఖాతాకు బదిలీచేసిన మళ్లీ నిధులను అసలు ఖాతాకు తీసుకుని రావాలని కదా అని అడిగింది. ఈ కేసులో వెంటనే కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ధర్మాసనం ఆదేశించింది. పంచాయతీలకు వచ్చిన నిధులను ప్రభుత్వం డ్రా చేయడం జరుగుతుందని రాజేంద్ర న్యాయవాది వాధించారు. దీని వలన పంచాయతీ పనులు నిలిచి పోతున్నాయన్నారు. ఈ కేసు విచారణను హైకోర్టు ఆదేశించింది.

# భక్తులకు అందుబాటులో లేని వడ ప్రసాదం

## కల్యాణ లడ్డూలు అంతంతే




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత భక్తులు అంతటి పవిత్రంగా భావించే కల్యాణలడ్డూ, వడ ప్రసాదాలు అందనంత దూరంగా చేసేశారు. కొన్ని సంవత్సరాల క్రిందట 25 రూపాయలు ఉన్న వడ ప్రసాదం ధర అమాంతంగా నాలుగురెట్లు పెంచి 100 రూపాయలుగా నిర్ణయించారు. గత నాలుగైదేళ్లగా వడప్రసాదం 100 రూపాయలకే టిటిడి విక్రయిస్తోంది. ఈ ప్రసాదాన్ని మూడు సంవత్సరాల క్రిందట వరకు దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి నిత్యం నిర్వహించే కల్యాణోత్సవంసేవలో పాల్గొన్న భక్తులకు కల్యాణోత్సవం లడ్డు, వడ ప్రసాదం ఉచితంగా బహుమానంగా అందజేసేవారు. కొన్ని ఆర్జితసేవలకు ఈ వడ,కల్యాణం లడ్డూలను ఇచ్చేవారు. ఈ సేవల ప్రసాదాలకు 2020లో పాలక మండలి తిలోదకాలిచ్చేసి ఏకంగా అన్ని దర్శనాలలో వెంకన్నను దర్శించుకున్న భక్తులకు ఒక ఉచిత లడ్డూ విధానం అమలులోకి తీసుకువచ్చారు. ఇదే విధానం ప్రస్తుతం తిరుమలలో అమలవుతోంది. సర్వదర్శనంలో భక్తుల నుంచి అన్ని ఆర్జితసేవలకు, ప్రత్యేక ప్రవేశ దర్శనాల భక్తులకు ఉచిత లడ్డూ విధానంలోనే అందిస్తున్నారు. అదనంగా చిన్నలడ్డూలు(50రూపాయలవి)అవసరమైన భక్తులు లడ్డూవితరణశాలలోని కౌంటర్ల నుంచి కొనుగోలుచేస్తుంటారు. మిగిలిన ప్రసాదాలలో కల్యాణంలడ్డు (పెద్దలడ్డు) ధరను 100 రూపాయల నుంచి ఏకంగా 200 రూపాయలకు పెంచారు. ఈ లడ్డూలను కల్యాణోత్సవసేవ గృహస్థులకు కూడా జారీచేయడం నిలుపుదలచేశారు. దీంతోబాటు వడప్రసాదం కూడా 100 రూపాయలు ధర పెంచినా భక్తులకు అందుబాటులోకి రావడం లేదు. తిరుమల బూందీపోటులో కార్మికులు 50రూపాయలు ప్రోక్తం లడ్డూలు (చిన్నలడ్డూలు) 4లక్షల వరకు తయారుచేస్తున్నారు. ఆలయంలోపల వగపడిలో విక్రయించే వాటిని కూడా లడ్డూవితరణ శాల కౌంటర్‌లకు మార్చారు. సుమారు 700 గ్రాముల బరువు ఉంటుంది. 200 రూపాయలు కల్యాణోత్సవం లడ్డూలు(పెద్దవి) 2వేల వరకు,వడలు 1500వరకు తయారుచేస్తున్నారు.

ఈ ప్రసాదాలను గత ఏడాది సామాన్యభక్తులకు కూడా అందుబాటులోకి తీసుకువచ్చేలా టిటిడి అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ వడ, పెద్దలడ్డు ప్రసాదాలు కౌంటర్లలో ఉన్నవరకు విక్రయాలు జరిగేవి. అయితే రానురాను ఆర్జితసేవలకు కూడా ఈ ప్రత్యేక ప్రసాదాలు ఇవ్వకపోతుండటంతో తయారీ అంతంతమాత్రంగానే ఉన్నట్లు తెలుస్తోంది. భక్తులకు లడ్డూల తరువాత వడ ప్రసాదం కూడా ప్రియంగా భావిస్తారు. ప్రస్తుతం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయం మార్పుచేయడంతో మధ్యాహ్నం వరకు వడలు సామాన్యభక్తులకు అస్సలు విక్రయాలు లేవు. మధ్యాహ్నం 12గంటల సమయంలో కొన్ని వడలు మాత్రం విక్రయాలు జరుగుతుంటాయి. ఆ తరువాత మళ్లీ సాయంత్రం 4 గంటలకే ఈ కౌంటర్ భక్తులకు అందుబాటులో ఉంటుంది.

ఇటీవల దయల్ యువర్ ఇఒలో కూడా పలువురు భక్తులు వడప్రసాదం అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రస్తుతానికి అవసరమైన మేరకు వడలు తయారీ జరుగుతున్నాయని, రానున్న రోజుల్లో పోటులో అత్యాధునిక సాంకేతిక యంత్రాలు వినియోగిస్తే వడ ప్రసాదం కూడా అధికంగా తయారుచేసే అవకాశం ఉంటుందని ఇఒ ధర్మారెడ్డి వివరించారు. ప్రస్తుతానికి సామాన్యభక్తులకు వడ అందుబాటులో లేకపోవడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. మరీ సామాన్యభక్తులకు వడప్రసాదంతోబాటు పెద్దలడ్డూలు అందుబాటులోకి తీసుకురావాలని పలువురు సామాన్యభక్తులు కోరుతున్నారు.

# సంక్షేమమే ప్రధానంగా ప్రభుత్వ నిర్ణయాలు

## సమాచార మంత్రి చెల్లుబోయిన



**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సీఎం జగన్ ఆధ్వర్యంలో సంక్షేమమే ప్రధానంగా ప్రభుత్వ నిర్ణయాలు తీసుకుంటుందని ఏపీ సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల్‌కృష్ణ(వేణు) తెలిపారు. ఇందులో భాగంగా రైతులకు ఈ నెలల్లోనే ఇన్‌పుట్ సబ్సీడీ చెల్లిస్తామన్నారు. ఈ నెల 28న జగనన్న విద్యాదీవెన చెల్లిస్తామన్నారు. ఇందుకు అనుగుణంగా నేడు ముఖ్యమంత్రి జగన్ అధ్యక్షతన జరిగిన మంత్రి మండలిలో నిర్ణయం తీసుకున్నామన్నారు. కర్నూలులో జాతీయ న్యాయ విద్యాలయం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండల కేంద్రంగా జుజ్జూరును ఏర్పాటు చేస్తున్నామన్నారు. కర్నూలు జిల్లా డోన్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో బోధనా సిబ్బంది నియామకానికి కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులు పోస్టుల భర్తీకి ఆమోదం లభించిందన్నారు. డిజిటల్ క్లాస్ రూమ్స్‌లో ఏర్పాటుకు, లీగల్‌సెల్ అథారిటీలో ఖాళీ పోస్టుల భర్తీకి కేబినెట్ ఆమోదం తెలిపినట్లు వివరించారు. పంప్‌స్టోరేజ్ హైడ్రో ప్రాజెక్టులకు అవసనరమైన అనుమతులకు ఆమోదం లభించిందన్నారు. తాడేపల్లిగూడెంను ప్రత్యేక రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ అసమర్థ విధానాలు కారణంగా కొన్ని పథకాల లబ్దిదారులకు అన్యాయం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం ఇందుకు భిన్నంగా లబ్దిదారులకు ప్రయోజనం కలిగిస్తుందన్నారు. కల్యాణమస్తు కార్యక్రమాన్ని అన్నివర్గాలకు చెందిన వారికి అందిస్తున్నామన్నారు.

# శ్రీవారి సేవలో తెలంగాణా ఎమ్మెల్యే పైలట్‌రోహిత్‌రెడ్డి



**తిరుమల, ఫిబ్రవరి 8ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అమలులో అగ్రగామిగా ఉందని, ఈ పథకాలను దేశంలోని ప్రజలకు అందించాలనే ఆశయంతో ముఖ్యమంత్రి కెసిఆర్ బిఆర్‌ఎస్‌ను స్థాపించారని తెలంగాణా ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి అన్నారు. రానున్న రోజుల్లో దేశంలో బిఆర్‌ఎస్ గాలి వీస్తుందన్నారు. తెలంగాణారాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని వెంకన్నను ప్రార్థించానని తెలిపారు. కుటుంబసభ్యులతో కలసి ఆయన వెంకన్నను దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

# అల్లూరి జిల్లాలో రక్తదాన శిబిరాలు

## జిల్లా కో ఆర్డినేటర్ కోటేశ్వరరావు



**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో గత ఏడాది ఫిబ్రవరి నుండి ఇప్పటివరకూ 18 ప్రాంతాల్లో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలను జిల్లాకలెక్టర్ ఆదేశాలు ప్రకారం నిర్వహించి 600 మంది దాతల ద్వారా 600 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ కోటేశ్వరరావు తెలిపారు. అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాలు ప్రకారం బుధవారం రాజవొమ్మంగి మండలకేంద్రం వెలుగు మీటింగు హాలులో యంపిడిఓ బాపన్నదొర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని యంపిపి గోము వెంకటలక్ష్మి ప్రారంభించారు. మండలంలో గల పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది, ఇతరులు రక్తదానంకు ఉత్సాహంగా పాల్గొన్నారు. రక్తదానం చేసి మరొకరి ప్రాణాలను దాతలను యంపిపి వెంకటలక్ష్మి కోరారు. అనంతరం జరిగిన సమావేశంలో కోటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో శిబిరాల ద్వారా సేకరించిన రక్తాన్ని రంపచోడవరం, పాడేరు ఆసుపత్రుల్లో రక్తాన్ని శుద్ధి చేసి భద్రపర్చడం జరుగుతుందన్నారు. రెడ్‌క్రాస్ జిల్లా అద్యక్షులు, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాలు ప్రకారం వైద్యులు ధ్రువీకరణతో గిరిజనులకు ఈరక్తాన్ని ఉచితంగా ఇస్తామన్నారు. రాష్ట్రంలో గల 18 ప్రముఖ పట్టణాల్లో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కేంద్రాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. రక్తదాన శిబిరాల ద్వారా సేకరించిన రక్తాన్ని శుద్ధి చేసి భద్రపర్చడానికి ప్రతీ 100 యూనిట్లకు రూ.1లక్ష ఖర్చును జిల్లాకలెక్టర్ ఇస్తారన్నారు. పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ రెడ్ క్రాస్ సొసైటీకి చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారని వెల్లడించారు. తలసేమియా వ్యాధితో బాధపడేవారికి వైద్యసేవలకు తలసేమియా సెంటర్‌ను పాడేరులో గత ఏడాది మేనెల 8తేదీన ప్రారంభించడం జరిగిందన్నారు. తలసేమియా వారికి రక్తం అవసరమన్నారు.

ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిడిఓ కోసు బాపన్నదొర, తహాశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, దాట్ల వెంకటేష్‌రాజు, కింద్ర సర్పంచ్ బూసరి సత్యనారాయణ, కనిగిరి వీరబాబు, రెడ్ క్రాస్ జిల్లా వైస్‌చైర్మన్ సోనాయి గంగరాజు, సెక్రటరీ ఈశ్వరరావు, జిల్లా కోఆర్డినేటర్ కోటేశ్వరరావు, యంఇఓ కె.తాతబ్బాయిదొర, ఇఓపిఆర్డీ శ్రీనివాసరావు, ఏపియం ఆదినారాయణ, రాజవొమ్మంగి పిహెచ్‌సి డా.లిఖిత, ఏపిఓ సురేష్‌కుమార్, యంపిహెచ్ఇఓ గొడుగు నాగవాసు, సిహెచ్ఓ పద్మావతి, హెల్త్ సూపర్‌వైజర్ సుధాకర్, ఎల్‌టి తమ్మారావు పాల్గొన్నారు.

# మంత్రుల పిల్లలు ఫారిన్‌లో చదవాలి! పేదల పిల్లలు పేడ పిసుక్కోవాలా?



### వినూత్న పథకం నాడు నేడుతో నిరుపేదల చదువులకు మహర్దశ: ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** విన్నూత్న విద్యా విధానాలతో భావి తరాలకు బంగారు భవిష్యత్తు కల్పించుటకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వివరించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా నిరుపేదలను ఆదుకుంటున్న ప్రత్యక్ష దైవం జగనన్న అని వివరించారు. 'ఎంఎల్‌ఏల పిల్లలు ఆంగ్లం నేర్చుకోవాలి. మంత్రుల పిల్లలు ఫారిన్‌లో చదవాలి. పేదవారి పిల్లలు పేడ పిసుకోవ్వాలా? ఈ విధానానికి స్వస్తి చెప్పాలనే లక్ష్యంతో విద్యాప్రణాళికను ముఖ్యమంత్రి రూపొందించి అమలు చేస్తున్నారని వివరించారు. కరోనా కాలంలో ఆర్థిక పరిస్థితి అతలాకుతలమైంది. కానీ జగనన్న నిరుపేదలకు అందించే ఏ పథకాన్ని ఆపలేదుకదా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆదాయాలైన పన్నుల రాబడి తగ్గుతున్నా పథకాలను ఆపలేదన్నారు. రూ.30వేల కోట్లు విద్యపై వెచ్చిస్తూ ప్రపంచదేశాలు ఆంధ్రవైపు చూసే విధంగా పథకాలు అమలు చేస్తూ ప్రజారంజకంగా పరిపాలిస్తున్నారని, నాడు శ్రీకృష్ణదేవరాయలు రతనాల సీమగా పరిపాలించారని విన్నామని కానీ నేడు రాయలసీమ బిడ్డ ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణయుగంగా పరిపాలిస్తున్నారని అందుకే తాము ఎక్కడకు వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఇది మా గొప్ప కాదని ముఖ్యమంత్రి అమలు చేస్తున్న పథకాలతో ప్రతి ఇంటిలో లబ్దిపొందిన వారే అన్నారు.

**ప్రపంచ దేశాల్లో లేని పథకాలు ఎపిలో . . .**
భారత దేశంకాదు. ప్రపంచదేశాల్లో ఎక్కడా అమలు చేయని రీతిలో పేద ప్రజలకు పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. నాడు పరిపాలించిన తెలుగుదేశం పాలనలో నీరు చెట్టు, పసుపు కుంకుమలు నాయకుల మేతకు ఉపయోగపడ్డాయని నేడు నాడు నేడు, విద్యాభివృద్ధి పథకాలు నిరుపేదల బంగారు భవిష్యత్తుకు ఉపయోగపడుతున్నాయని మధుసూధనరెడ్డి వివరించారు. నాడు నేడుతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారిపోతున్నాయన్నారు. అమెరికాలో ప్రైవేటు పాఠశాల కన్నా ప్రభుత్వ పాఠశాలలో చదవటానికే మొగ్గు చూపుతారని నేడు ఆ వాతావరణం ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కల్పించారన్నారు. నేడు మన రాష్ట్రంలో అమెరికా చదువుల ప్రణాళికలు అమలు జరుగుతున్నాయని మధుసూధనరెడ్డి వివరించారు. నిరుపేదలను మహారాజులు బానిస బతుకులకు పరిమితం చేశారని కానీ జగనన్న ప్రతి ఒక్కరి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విద్యావిధానాన్ని రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. ఎంత మంచి కార్యక్రమం అయినా 'వ్యతిరేకతతోనే' ప్రారంభం అవుతుంది వివరించారు.

**ఇదోక రాజధానా?**
అమరావతి రాజధానిలో నిర్మించిన భవనాలు ఒక భవనాలా? కెసిఆర్ వెయ్యికోట్ల లోపల ఎలాంటి సచివాలయాన్ని ఏర్పాటు చేసారు. ప్రధాని మోడీ ఎలాంటి పార్లమెంటు భవనాన్ని నిర్మించారు వారిని చూసి చంద్రబాబునాయుడు నేర్చుకోవాలి. ఒక్క పర్మనెంటు భవనం లేదు. చంద్రబాబు నాయుడు బతుకు తాత్కాలికాలకే పరిమితమన్నారు. నీళ్లు వస్తే మునిగిపోతాము. ఇదే రాష్ట్ర ప్రజల ఖర్మ అని విమర్శించారు. నేడు జగనన్న ప్రకటించిన విశాఖ రాజధాని అన్ని హంగులతో తయారు అవుతుందని వివరించారు. ఒరిస్సా వ్యాపారం కూడా ఇక్కడే వస్తుందన్నారు.

**కష్టాల్లో పైకి వచ్చిన పార్టీ మాది!**
తాము ఎవరినో ముంచేసి పార్టీ సింహాసనం మీద కూర్చొలేదని కష్టాలు, కన్నీళ్లు దిగమింగి ప్రజల్లో పుట్టి ప్రజలతో మమేకమై పాదయాత్రలు చేసి అధికారానికి వచ్చామని మరో పాతికేళ్లు జగనన్న సింహాసనానికి ఢోకాలేదని మధుసూధనరెడ్డి అన్నారు. చంద్రబాబునాయుడు పాలనఅంతా అరాచకం. నేడురాష్ట్రంలో ప్రశాంత పాలన సాగుతుంది. జనం ప్రశాంతంగా జీవితం గడుపుతున్నారు. ప్రతి ఇంటికి జగనన్న పథకాలతో సంతృప్తిగా ఉన్నారని వివరించారు. చంద్రబాబునాయుడు డీసెంట్ కిల్లర్ అని అభివర్ణించారు. చంద్రబాబు లాంటి క్రూరమైన వ్యక్తి మరోకరు లేదు. అందుకే ఆయన్ను ప్రధాని మోది దగ్గరకు రానివ్వరని అన్నారు.

వార్త

అతిగా మాట్లాడేవాళ్లు చిల్లిపాత్రల వంటి వారు. అక్కడ అంతా బయటకే పోతుంది.

-సి.సమన్స్

# లక్ష్యానికి దూరమవుతున్న సహకార రంగం!


రైతులు, కార్మికులు, తదితర వర్గాలను వడ్డీవ్యాపారుల, దళారుల కబంధహస్తాల నుండి కాపాడే అవసరం మేరకు ఆర్థిక సహాయం అందించి, ఆదుకునే ప్రభుత్వ ఆశయంతో ఏనాడో ప్రారంభించిన సహకార వ్యవస్థ ఆ లక్ష్యాలకు దూరమవుతుండడం ఆందోళన కలిగించే అంశం.ఒకనాడు రైతులకు,కార్మికులకు ఇతర వర్గాలకు కల్పతరువుగా ఉన్న ఈ సహకార రంగం మితిమీరిన రాజకీయ జోక్యంతో క్షీణదశ ప్రారంభమైందని చెప్పొచ్చు. ఎప్పటికప్పుడు సహకార రంగాన్ని మరింత పటిష్టం చేసి అన్నివర్గాలకు ఆ సేవలు విస్తరింపచేస్తామని పాలకులు ఎంతగాచెప్తున్నారో అంతకు రెట్టింపుస్థాయిలో ఆ వ్యవస్థ దిగజారిపోతున్నది. తెలుగురాష్ట్రాల్లోనే కాదుదేశవ్యాప్తంగా కూడా సహకార రంగం పరిస్థితి అంతంత మాత్రంగానేఉంది.తెలుగు రాష్ట్రాల్లో అయితే ఇప్పటికే కొన్నివేల సహకార సంఘాలు మూతపడ్డాయి. మరికొన్నిఅదే దారిలో పయనిస్తున్నాయి. ఇదేపరిస్థితి కొనసాగితే అసలు సహకార వ్యవస్థ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని సహకార ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దేశవ్యాప్తంగా అనేక అర్బన్ బ్యాంకులు కుంభకోణాల్లో ఇరుక్కుపోయి కుప్పకూలిపోయాయి. పట్టణాల్లోని బ్యాంకుల పరిస్థితి అలావుంటే గ్రామాల్లో సహకార రంగంలోని బ్యాంకులు, సొసైటీలు అంతంత మాత్రంగానే గ్రామీణ ప్రధానంగా రైతులకు సేవలు అందిస్తున్నాయి. పాలకులు ఒకపక్క ప్రైవేట్ వడ్డీపై కట్టడి చేసి మరొకపక్క సహకార వ్యవస్థ నుంచి రుణాలు పొందే అవకాశాలు లేకుండా చేయడంతో రైతుల పరిస్థితి వర్ణనాతీతంగా మారింది. ఇక కౌలురైతుల గూర్చి పాలకులు ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చినా ఆచరణకు వచ్చేసరికి ఏమాత్రం ప్రయోజనకరంగా లేకుండాపోతున్నది. వ్యవసాయాభివృద్ధి బ్యాంకులంటే వాణిజ్యబ్యాంకులు రంగంలోకి దిగినా అవి అంతంత మాత్రంగానే రైతులకు సేవలు అందిస్తున్నాయనే చెప్పొచ్చు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. జిల్లాలస్థాయిలో బ్యాంకర్ల సమావేశం ఏర్పాటు చేసి లక్ష్యాలు నిర్ణయించి అమలుకు ఆదేశాలు ఇచ్చినా ఉన్నతాధికారుల ఆదేశాలను బ్యాంకర్లు అంతగా పట్టించుకోవడం లేదు. వాస్తవంగా చూస్తే పూర్వీకుల నుంచి గ్రామీణరంగంలో రైతులను, రైతుకూలీలను ఆదుకునేందుకు ఏదోఒక రూపంలో అప్పులు అందించే వ్యవస్థ ఉండేది. ఆ గ్రామంలోని అవసరాలను బట్టి రైతులకు రుణసహాయం అందించేవారు. దిగజారిపోతున్న మానవ విలువలతోపాటు ఆ వ్యవస్థ కూడా కేవలం లాభాపేక్ష ధ్యేయంగా మారి అధిక వడ్డీలు, అపరాధవడ్డీలుఅంటూ అమాయకులను దోపిడీ చేయడం ఆరంభించింది. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని 'నాగు'లంటూ పంట కాలానికి బస్తాకు రెట్టింపు వసూలు చేసే విధానం చోటుచేసుకుంది.ఇది తెలంగాణలో ప్రాంతంలో విపరీతంగా పెరిగిపోయింది. ఈ నాగులు, అపరాధవడ్డీలు చెల్లించలేక ఎన్నో కుటుంబాలు వీధినపడ్డాయి. దీనిని నుంచి వెట్టిచాకిరి ఆవిర్భవించింది. అప్పులివ్వడం, వడ్డీల కింద ఏళ్లతరబడి చాకిరి చేయించుకోవడం ఆనాడు కొందరు భూస్వాములకు అలవాటుగా మారిపోయింది. మొత్తం మీద అప్పులతో సతమతమవుతున్న రైతుల పరిస్థితిని అర్థం చేసుకున్న భారత్‌లోని ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం 1904లో సహకార వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. 1911 మార్చి 17న గుంటూరులో జిల్లాస్థాయి సహకార బ్యాంకు ఆవిర్భవించింది. ఆ తర్వాత అయ్య దేవర కాళేశ్వరరావు, భోగరాజు పట్టాభిసీతారామయ్య వంటిపెద్దలు కలిసి విజయవాడ కోఆపరేటివ్ బ్యాంకు స్థాపించారు. అందులో నుంచి విడిపోయిన పట్టాభి సీతారామయ్య భూములను తనఖా పెట్టుకొని దీర్ఘకాల రుణాలు ఇచ్చే భూతనఖా బ్యాంకులను భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా కృష్ణా జిల్లా, గుడ్లవల్లేరులో 1925 అక్టోబరు31తేదీన శ్రీకారం చుట్టడంతో గ్రామీణరంగంలో రుణవసతులుకల్పించడంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1964లో సహకారచట్టం వచ్చింది. రైతుల కష్టాన్నివడ్డీ, చక్రవడ్డీ రూపంలో దోచుకుంటున్న కొందరు వ్యాపారులకు,పెత్తందారులకు అది కొంతమేరకు ఇబ్బంది కలిగించినా రైతులకు మాత్రం వరప్రసాదంగా పరిణమించింది. గ్రామీణ రంగంలో సహకార పరపతి వ్యవస్థ ప్రవేశంతో ఆ బాధలన్నీ పోయాయని, రైతులు ఎంతో ఆనందించారు. సహకారవ్యవస్థ అంచెలంచెలుగా ఎదిగి గ్రామగ్రామానికి విస్తరించింది. తెలంగాణ రాష్ట్రంలోని ములుకనూరు అంకాపూర్ తదితర సొసైటీలు రాష్ట్రంలోనే కాదు దేశంలోనే గుర్తింపు పొందాయి. మన దేశం నుండేకాక ఇతర దేశాల నుంచికూడా ములకనూరు సొసైటీకి అధ్యయనం కోసం విదేశీప్రతినిధులు వచ్చివెళ్లేవారంటే ఆ సొసైటీ ప్రతిష్ట ఏ స్థాయికి ఎగబాకిందో చెప్పకనే చెబుతున్నది.అవేకాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇటు తెలంగాణలోనూ ఎన్నో సొసైటీలు రైతులకు అపార సేవలు అందించి ఆదర్శంగా నిలిచాయి.కానీ గత రెండు, మూడు దశాబ్దాలుగా సహకార వ్యవస్థ తిరోగమనం వైపు పయనిస్తుందేమోననిపిస్తున్నది. రాజకీయ జోక్యం పెరగడంతోపాటు ఆదాయ,వ్యయాలతో సంబంధం లేకుండా ఇష్టానుసారంగా ఉద్యోగులను నియమించారు.ఇక అవకతవకలకు, అవినీతికి అంతేలేకుండాపోయింది. రైతుల పేరుతో వారికి తెలియకుండానే వారి భూములను తనఖా పెట్టి అప్పులు తీసుకొని భోంచేసిన పెద్దలు ఎందరో ఉన్నారు.సహకారవ్యవస్థ నష్టాల ఊబిలో కూరుకుపోయింది. ఇప్పటికైనా ఎంతో పవిత్ర ఆశయంతో ప్రారంభించిన ఈ వ్యవస్థకు తూట్లుపొడవకుండా అవసరమైన, పటిష్టమైన చర్యలు తీసుకోవాలి.

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



పింట్రో

మహాత్ములు మరణిస్తూ కాలమనే ఇసుకపై వారి పాదముద్రలను విడిచిపెడతారు.



లాంగ్‌ఫెలో

## ప్రజావాక్కు



### కొత్త పంచాయతీలకు గూడు కరవు

పాలనాసౌలభ్యం క్షేత్రస్థాయిలో గ్రామాల అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో 500 జనాభా ఉన్న తండాలు, గిరిజన ఆవాసాలను తెలంగాణ ప్రభుత్వం 2018లో కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేసింది. పంచాయతీల పునర్విభజనలో భాగంగా అన్ని జిల్లాల్లో పంచాయతీలుండగా వానికి గూడు లేదు. ఇందులో పంచాయతీలను కొత్తగా ఏర్పాటు చేసింది. కొత్తగా ఏర్పాటు చేసిన పంచాయతీలకు దేనికి పక్కా భవనం లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలలు,అంగన్‌వాడీ కేంద్రాల్లోనే సర్పంచులకు మరోసీటుకేటాయించి పరిపాలన సాగిస్తున్నారు. ఇలా అంగన్‌వాడీ సెంటర్‌లు,పాఠశాలల్లోనే పంచాయతీ నిర్వహించడంతో విద్యార్థులు ఇబ్బందులుపడుతున్నారు. ఇప్పటికీ అయినా కొత్త పంచాయతీలకు శాశ్వత భవనాలు నిర్మించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### భవిష్యత్తు అంధకారమే!

రాష్ట్రాభివృద్ధి, తలసరి ఆదాయం గణనీయంగా పెరిగాయని పాలకులు చేస్తున్న వాదనలో నిజం లేదు. వివిధ కారణాలతో పరిశ్రమలు మూతబడుతున్నాయి.కొత్తగా పరిశ్రమలు రావడం లేదు.పల్లెలు, పట్టణాల నుంచి ఉపాధి కోసం ప్రజలు గతంలో ఎన్నడూలేని విధంగా ఇతరరాష్ట్రాలకు భారీగా తరలి వెళుతున్నారు.ద్విచక్ర వాహన కొనుగోళ్లు దేశవ్యాప్తంగా పెరుగుతుంటే అందుకు భిన్నంగా మన రాష్ట్రంలో తగ్గిపోతున్నాయి. కనీసం పెట్టిన పెట్టుబడులు రాక రైతులు రుణాల ఊబిలో కూరుకుపోతున్నారు. మరోవైపు పెరిగిన ధరలతో మధ్యతరగతి ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఇది నిజం. పాలకులు కల్లబొల్లి కబుర్లు చెప్పడం తగదు.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### పరిశోధనకు విద్యార్థులు దూరం

ఉన్నతవిద్య చదివే విద్యార్థుల సంఖ్య యేటా పెరుగుతున్నా వివిధ రంగాల్లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ-పిహెచ్‌డి కోర్సుల్లో చేరే విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతుండడం ఆందోళన కలిగిస్తుంది. ఇటీవల కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన అఖిల భారతస్థాయిలో ఉన్నతవిద్యపై సర్వే నివేదిక ఈ విషయాన్ని తేటతెల్లం చేస్తుంది. పిహెచ్‌డి చేసిన వారికి సరైన ఉద్యోగావకాశాలు లేనందువల్ల ఈ కోర్సుల్లో చేరికలు తగ్గుతున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు. ఈ విషయంలో యువతకు దిశానిర్దేశం చేసి భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు నిపుణులు కృషిచేయాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### టర్కీ,సిరియా దేశాల విషాదం

తీవ్ర భూకంపాల ధాటికి టర్కీ, సిరియా దేశాలు కకావికలం కావడం బాధాకరం. రెండు దేశాల్లో ఒకే రోజులో వచ్చిన రెండు భూకంపాలకు దాదాపు ఐదువేల మంది మృతిచెందడం, వేలాదిభవనాలు,కట్టడాలు కూలిపోవడంజరిగింది. ఈ శతాబ్దంలోనే తీవ్ర కంపనాలు కలిగిన ఈ ప్రకృతి వైపరీత్యం ఆయా దేశాలకు కలిగించిన నష్టం, కష్టం వర్ణించలేనివి. ఇప్పటికీ క్షతగాత్రుల్నిరక్షించే కార్యక్రమాలు తీవ్రమైనచలి, మంచు కారణంగా ఉధృతంగా సాగలేకపోతున్నాయి.నిరాశ్రయులైన వారు, మౌలిక సదుపాయాలు దెబ్బతిన్న కారణంగా ఏ రక్షణకూ నోచుకోలేని వారు వేలాదిమందిగా ప్రతికూల వాతావరణంలో ఎదురీదుతున్నారు.మరోవైపు తిండి,నీరు అలభ్యత,వ్యాధుల విజృంభణ లాంటి ప్రమాదాలపొంచి ఉన్నాయి. ఈ విషాదం నుండి టర్కీ, సిరియా గుణపాఠాలు నేర్చుకోవాలి.అక్కడ రాగల ప్రమాదాలకు అనుగుణంగా, నష్టనివారణ ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### వృద్ధులకు మెరుగైన ఆసరా కల్పించాలి

ఐక్యరాజ్యసమితి ఇటీవల విడుదల చేసిన ఒక అధ్యయన నివేదిక ప్రకారం వృద్ధులకు సామాజిక రక్షణపరంగా మనదేశం 92వ స్థానంలో ఉండడం నిజంగా సిగ్గుచేటు. జీవితపు చరమాంకంలో చుట్టుముట్టే అనారోగ్యసమస్యలు, కన్నవారి నిరాదరణవంటివి వారి జీవన స్థితిగతులను దుర్భరం చేస్తున్నాయి. సొంతంగా పనులు చేసుకోలేని నిస్సహాయస్థితిలో వారు ఇతరులపై ఆధారపడడం తద్వారా వారి చీత్కారాలకు గురవడం బాధాకరం.ఇకగ్రామీణవృద్ధుల జీవితాలుగాలిలో దీపం చందాన తయారయ్యాయి.వృద్ధులకు నిత్యావసరాలుతీరేందుకు ప్రభుత్వ కార్యాలయాలు, బస్, రైల్వే, ఇతర చోట్ల ఉచిత ప్రయాణం, ఉచిత అంబులెన్స్, వైద్యసౌకర్యాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలు చేయాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### విశ్వసనీయత ఎక్కడ?

అధికారంలోకి వచ్చి దాదాపు నాలుగు సంవత్సరాలు కావస్తున్నా కడప ఉక్కు కర్మాగారం నిర్మాణం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది.తాజాగా గత డిసెంబర్ మాసంలో ముఖ్యమంత్రి జనవరి మాసంలో నిర్మాణం పనులు మొదలవుతాయని చెప్పారు. అయినా ఆ దిశగా అడుగు ముందుకు పడలేదు. పరిశ్రమలు రావు, ఉన్న పరిశ్రమలు పలు కారణాలతో మూతపడుతున్నాయి.ఉపాధి అవకాశాలు లేక నిరాశ, నిస్పృహలకు లోనవుతున్నారు.

-జి.రామకృష్ణ, ఏలూరు,ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఒబిసిలతో కూడిన మహిళాబిల్లును ఆమోదించాలి!

ఇక మహిళాబిల్లు అమల్లోకి వస్తే అగ్రకులాలకు చెందిన మహిళలే ఎన్నికవుతారు. పేరు మహిళలైనా పెత్తనం మాత్రం మహిళా సభ్యురాలి భర్త లేదా తండ్రి లేదా సోదరుడు చేస్తారు. ప్రస్తుతం స్థానికసంస్థలలో సర్పంచ్‌లుగా, జిల్లా పరిషత్ ఛైర్మన్లుగా, మున్సిపల్ ఛైర్మన్లుగా మహిళలు ఎన్నిక అవుతున్నప్పటికీ మెజారిటీసందర్భాల్లో స్వతంత్రంగా వ్యవహరిస్తున్న మహిళలు చాలా తక్కువ అనే విషయం అందరికితెలిసిందే. ఈస్థితిలో విశాలమైన ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని ఒబిసిలకుకూడా రిజర్వేషన్ ఇస్తూమహిళా బిల్లుఆమోదిస్తే బిజెపిపార్టీ రాజకీయచరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ జర్నలిస్టు

మహిళా బిల్లు రాజకీయాలు మళ్లీ ప్రారంభమయ్యాయి. ఆధిపత్య కులాలకు చెందిన రాజకీయ పార్టీలు మహిళా బిల్లు పట్ల అత్యంత ఉత్సాహాన్ని చూపుతున్నాయి. రాజ్యాంగ (నూట ఎనిమిదవ సవరణ) బిల్లు 2008 లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు మొత్తం సీట్లలో మూడింట ఒక వంతు రిజర్వ్ చేయాలని నిర్దేశించింది. ఈ ప్రకారం లోక్‌సభ, రాష్ట్రాలలోని శాసనసభలో ఈ మేరకు సీట్లను మహిళా అభ్యర్థులకు కేటాయించాల్సి ఉంటుంది. నిజానికి ఈ బిల్లు కాలపరిమితి దాటిపోయింది. మొదటిసారి ఈ బిల్లును 1996లో పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఆ తర్వాత మరల 2008లో రాజ్యసభలో ప్రవేశపెట్టగా, 2010లో ఆమోదించింది. అయితే దిగువ సభ (లోక్‌సభ)లో బిల్లు ఆమోదించకుండానే సభ కాలపరిమితి ముగిసింది. దాంతో బిల్లు మురిగిపోయింది. ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఈ బిల్లు మరల ప్రవేశపెడతారని వార్తలు వస్తున్నాయి. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు 2019 ఎన్నికల సమయంలో తమ పార్టీ మేనిఫెస్టోలో మహిళా బిల్లు ప్రస్తావించడాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రయత్నం జరుగుతోంది. మహిళా బిల్లును ఎవరూ పూర్తిగా వ్యతిరేకించడం లేదు. కాకపోతే సమాజంలో మహిళలకు సమానత్వం కావాలని ఏ విధంగా కోరుకుంటున్నారో, బడుగువర్గాల ప్రజలకు కూడా ఆధిపత్య వర్గాలతో సమానంగా అధికారం అందించే విధంగా మహిళా బిల్లులో బడుగు వర్గాల మహిళలకు కూడా రిజర్వేషన్ రూపొందించాలని కోరుతున్నారు. లోక్‌సభ, రాష్ట్రాలలోని శాసనసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే తరహాలోనే రాజ్యసభ, శాసన మండలిలకు కూడా రిజర్వేషన్లు పొడిగించాలని జాయింట్ పార్లమెంటరీ కమిటీ సిఫారసు చేసింది. అంతేకాకుండా 1996 మహిళా రిజర్వేషన్ బిల్లును పరిశీలించిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ నివేదిక ఒబిసిల మహిళలకు కూడా రిజర్వేషన్ కల్పించాలని సిఫార్సు చేసింది. కాని ఈ సిఫార్సులు బిల్లులో పొందుపరచలేదు. రాజకీయ పార్టీలు మాత్రం ముందుగా 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలపాలని, ఆ తర్వాత ఒబిసి మహిళలకు కూడా రిజర్వేషన్ కల్పిస్తామని మోసపూరితంగా చెబుతున్నాయని బహుజనవర్గాలకు చెందిన సభ్యులు వ్యాఖ్యానిస్తున్నారు. రాజకీయ పార్టీలకు చిత్తశద్ధి వుంటే 33 శాతం మహిళా రిజర్వేషన్‌తోపాటు ఒబిసి మహిళల రిజర్వేషన్ బిల్లు కూడా పెడితేనే మహిళా బిల్లుకు ఆమోదం తెలుపుతామని వారు పట్టుబడుతున్నారు. బడుగుల రాజకీయ హక్కులను, ఒబిసి మహిళల రిజర్వేషన్ బిల్లు పట్టించుకోని కారణంగానే ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టినప్పుడు బడుగు వర్గాలకు చెందిన పార్లమెంటు సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఒబిసి వర్గాలకు చెందిన పార్లమెంటు సభ్యులు కోరేది కూడా మహిళలకే కదా అటువంటప్పుడు వారు కోరుతున్నట్లుగానే ఒబిసి మహిళలకు కూడా రిజర్వేషన్ ఇస్తే ఇబ్బంది ఏముంటుంది? అందువల్ల అధికార బిజెపి ప్రభుత్వం వీరి డిమాండ్ గురించి కూడా ఆలోచించడం మంచిదే. బిల్లులో ప్రస్తావించిన అంశాలకు వస్తే మహిళా బిల్లు అమల్లోకి వస్తే మొత్తం లోక్‌సభ స్థానాలలో 33 శాతం



స్థానాలు మహిళలకు కేటాయించాలి. అదేవిధంగా రాష్ట్రాలలోని శాసనసభలలో కూడా 33 శాతం స్థానాలకు మహిళలకు కేటాయించాలి. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు రిజర్వ్ చేసిన మొత్తం సీట్లలో కూడా మూడింట ఒక వంతు ఆయా వర్గాలకు చెందిన మహిళలకు లోక్‌సభ, శాసనసభలలో రిజర్వ్ చేయాలి. రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతంలోని వివిధ నియోజకవర్గాలకు రొటేషన్ ద్వారా రిజర్వ్‌డ్ సీట్లను కేటాయించవచ్చు. ఈ సవరణ చట్టం ప్రారంభమైన 15 సంవత్సరాల వరకు మహిళలకు సీట్ల రిజర్వేషన్ అమలు చేయాలి. ఆ తర్వాత రిజర్వేషన్ విధానం రద్దు అవుతుంది. అయితే గత అనుభవాల రీత్యా పేరుకి 15 సంవత్సరాలు మాత్రమే అనిచెప్పి ఆచరణకు వచ్చేసరికి రాజకీయ పార్టీలు రిజర్వేషన్ కాలపరిమితిని పెంచుతూనే ఉంటాయి. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అంటే పరోక్షంగా ఆధిపత్య కులాలకు 33 శాతం రిజర్వేషన్ ఇచ్చినట్లే. ఎందుకంటే రాజకీయ పార్టీలు సీట్లు కేటాయించే సమయంలో గెలుపు గుర్రాలు, కులాల కూడికలు, ఆర్థిక, సామాజిక అంశాలు అంటూ మహిళ సీట్లను ఆధిపత్య కులాలవారికే అప్పగిస్తాయి. స్వాతంత్ర్యం అనంతరం జరిగిన ఎన్నికల్లో సగటున 10నుంచి 15శాతం మంది మహిళలు పార్లమెంటుకు ఎన్నికవుతూనే ఉన్నారు. 1952వ సంవత్సరంలో తొలి లోక్‌సభలో 20 మహిళా సభ్యులు ఎంపిక కాగా, 2019 సంవత్సరంలో ఆ సంఖ్య 78కి పెరిగింది. అంతేకాకుండా ఎంపికైన మహిళలు మంత్రులు, ముఖ్యమంత్రులుగానే కాకుండా ప్రధాన మంత్రిగా కూడా పనిచేశారు. 75 సంవత్సరాల స్వాతంత్ర భారతదేశంలో మహిళల కంటే అత్యంత వెనుకబడి ఉండటమే కాకుండా కనీసం ఒక్కసారికూడా పార్లమెంటు, అసెంబ్లీలో ప్రవేశించని బహుజన కులాలు వందలసంఖ్యలో ఉన్నాయి. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌లో 1952 పార్లమెంటు ఎన్నికల నుంచి 2019 ఎన్నికల వరకు 2నుంచి 4మంది మాత్రమే బిసిలకు చెందినవారు ఎన్నికవుతున్నారు. ఈ వెనుకబాటుతనం గురించిప్రధాన రాజకీయ పార్టీలకు తెలిసినప్పటికీ మహిళలకు కేటా యించే 33 శాతంలో ఒబిసి మహిళలకు కూడా రిజర్వేషన్ కల్పించాలన్న డిమాండ్‌పై మౌనంగా ఉండటాన్ని బట్టి ఆయా పార్టీలు బడుగు వర్గాల పట్ల వివక్షత చూపుతున్నాయని స్పష్టమ వుతుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు పట్ల బడుగుల నుంచే కాకుండా ఇతర మేధావివర్గాల నుంచి కూడా భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. రిజర్వేషన్ విధానం వల్ల మహిళల అభివృద్ధి 33 శాతానికి చేసినట్లవుతుంది. ఇప్పటికే మహిళా రిజర్వేషన్లు అమలవుతున్న పాకిస్థాన్,బంగ్లాదేశ్, ఫిలిప్పీన్స్, దక్షిణాఫ్రికా వంటి దేశాల అనుభవాలు ఇదే అంశాన్ని తెలియచేస్తున్నాయి. రాజకీయపార్టీలు మహిళలను వారికి కేటాయించిన స్థానా లకే పరిమితం చేస్తాయి. దాంతో మహిళలకు ఓపెన్‌గా పోటీచేసే తత్వం తగ్గిపోతుంది. చట్టసభలలో రిజర్వేషన్ ఏర్పాటు చేయడంకంటే రాజకీయపార్టీలే సీట్లు కేటాయించే సమయంలో రిజర్వేషన్లు పాటించాలనే సూచనను కొంతమందిఎన్నికల నిపుణులు అభిప్రా యపడుతున్నారు. చట్టసభలలో ప్రస్తుతం ఉన్న స్థానాలలో రిజర్వేషన్ కల్పించడం కంటే మహిళలకు ప్రత్యేకంగా ద్వంద్వ నియోజక వర్గాలు ఏర్పాటుచేస్తే బాగుంటుందని మరికొంత మందిఅభిప్రాయ పడుతున్నారు. ప్రస్తుతం ప్రతిపాదిస్తున్న మహిళా బిల్లులో మహిళలకు కేటాయించే నియోజకవర్గాలను ఎప్పటికప్పుడు రొటేషన్ పద్ధతిలో మార్పు చేయాలని ఉంది. ఈ నిబంధనవల్ల ఒకసారి ఎంపికైన ప్రతినిధి వచ్చే ఎన్నికల్లో అదే నియోజకవర్గం నుంచి పోటీ చేసే అవకాశం లేనందున ఎన్నికైన ప్రతినిధి నియోజకవర్గం అభివృద్ధిపట్ల లేదా ప్రజల అవసరాల పట్ల శ్రద్ధచూపించడంలో శ్రద్ధలేకుండాపోతుంది. ఇక మహిళాబిల్లు అమల్లోకి వస్తే అగ్రకులాలకు చెందిన మహిళలే ఎన్నికవుతారు. పేరు మహిళలైనా పెత్తనంమాత్రం మహిళా సభ్యురాలి భర్త లేదా తండ్రి లేదా సోదరుడు చేస్తారు. ప్రస్తుతం స్థానికసంస్థలలో సర్పంచ్‌లుగా, జిల్లా పరిషత్ ఛైర్మన్లుగా, మున్సిపల్ ఛైర్మన్లుగా మహిళలు ఎన్నిక అవుతున్నప్పటికీ మెజారిటీసందర్భాల్లో స్వతంత్రంగా వ్యవ హరిస్తున్న మహిళలు చాలా తక్కువ అనే విషయం అందరికితెలిసిందే. ఈస్థితిలో విశాలమైన ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని ఒబిసిలకుకూడా రిజర్వేషన్ ఇస్తూమహిళా బిల్లుఆమోదిస్తే బిజెపిపార్టీ రాజకీయచరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ●

# రాజకీయాల్లో యువత రాణించేనా?


డా.పోలం సైదులు

తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగుల సాధకబాధకాల గురించి వర్ణించాలంటే రాస్తే రామాయణమంతా చెబితే మహాభారతమంతా ఉంటుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ప్రత్యేకంగా ఒక విషయాన్ని ప్రస్తావించాలనుకుంటే ప్రత్యేకత తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులు, నిరుద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉన్నప్పటికీ అలా సాధించిన చిరకాలస్వప్నంలో పాల్గొన్నందుకు వారిజీవితం సార్థకమైందని భావించాలి. ఎందుకంటే ఇప్పుడు కాకపోయినా భవిష్యత్తు తరాలకు ఎప్పుడో ఒకప్పుడు మేలు జరుగుతుందన్నమాట వాస్తవం. నాణ్యతాయుతమైన విద్య, ఉద్యోగావకాశాలు వస్తాయని ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థి యువతలో వెయ్యికిపైగా ప్రాణాలర్పించుకున్న ఈ ఎనిమిదేళ్లలో జరిగిన అన్యాయాన్ని మాటల్లో వర్ణించలేం. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో జరుగుతున్న రాజకీయ పరిణామాలను పరిశీలిస్తే ఉద్యమంలో పాల్గొన్న వారికి ఉద్యోగాలు రాని యువత, మేధావివర్గం రాజకీయంలోకి రావలసిన అవశ్యకత ఎంతైనా ఉన్నది. ఎందుకంటే ఉన్నత విద్యావంతులు సమాజంపట్ల అవగాహన, పోరాటతత్వం, రాజకీయపార్టీల పనితీరుపై ఎప్పటికప్పుడు విశ్లేషించే సామర్థ్యం, సామాజిక మాధ్యమాలలో విశిష్టపరిజ్ఞానం ఇవన్నీ తోడైనప్పుడు నిస్వార్థంతో రాజకీయాలలోకి వస్తే ప్రజలు సైతం గుండెలకత్తుకుంటారనడంలో నిజం లేకపోలేదు.ఎన్నికలు రాబోయేముందు అష్టకష్టాలు పడుతూ, అలుపెరుగని పోరాటం చేస్తున్న యువతను ఉద్యోగ నియామకాలంటూ నోటిఫికేషన్ వేసి వారిని మరొకసారి పుస్తకాలపై మరల్చేందుకు ప్రణాళికలు రచిస్తున్నారన్నది తేటతెల్లమవుతుంది. అన్నింటికంటే ముందు గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌లో ఒక పోస్టుకు50మంది చొప్పున, 503పోస్టులకుగాను 25,050 మంది అభ్యర్థులను ఎంపికచేసిన విషయం అందరికీ తెలిసిందే. అలాగే జూన్‌లో మెయిన్స్ పరీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది.ఇదిలాగుంటే తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్‌కమిషన్ నుండి గ్రూపు 2,3,4లలో నోటిఫికేషన్ విడుదలచేసి పోటీపరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులనుపుస్తకాల పురుగుగా తయారు చేసింది. ఇలాగే విభిన్న వర్గాలలో పోలీసు, విద్యా, బ్యాంకింగ్ తదితర రంగాలలో నోటిఫికేషన్ జారీచేసి చదువుకున్న యువతను తాజా రాజకీయపరిస్థితుల గురించి ఆలోచించకుండా చేస్తుందనడంలో నిజంలేకపోలేదు.రాజకీయాలలో నెగ్గాలంటే డబ్బుయే ప్రాధాన్యత వహిస్తుందని అనుకుంటారు. కానీ కొంతవరకు ఉపయోగపడినా ప్రతిసారి అదేగట్టెకిస్తుందనుకుంటే పొరపాటే. ఎందుకంటే రాజకీయ నాయకులకంటే ఎక్కువ డబ్బులున్న వ్యాపారవేత్తలెందరో ఉన్నారు.అలానే వారు రాజకీయరంగాలలో రాణించగలుగుతున్నారా?కానీ డబ్బులేకున్నా ప్రజాశ్రేయస్సుకు అహర్నిశలు పాటుపడినవారు రాజకీయాలలో రాణించినట్లు చరిత్ర చెబుతుంది. నేటి వర్తమాన సమాజంలో రాజకీయాలు చెడిపోయాయని ప్రజాస్వామ్యానికి ముప్పువాటిల్లుతుందని అత్యున్నత విద్యనభ్యసించిన మేధావి వర్గం, కవులు,కళాకారులు రచయితల ప్రసంగాలలో,రచనలలో తరచుగా వినిపిస్తున్నాయి. అవే రాజకీయాలను ప్రక్షాళనగావించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ యావత్తు ప్రజానీకానికి అండగా నిలవాల్సిన అవశ్యకత ఉన్నదని గ్రహించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ప్రస్తుతం రాజకీయాలు కేవలం ఓటుబ్యాంకుపై ఆధారపడి పథకాలతో పాలనగావిస్తూ పదవులను కాపాడుకుంటూ అడుగులు వేస్తున్నారన్నది అందరికి తెలిసిన విషయమే.ఎవరోవస్తారు,ఏదో చేస్తారని అనుకోవడం ముప్పే అవుతుంది. సామాజిక మాధ్యమాలవిజృంభణ క్రమంలో భారతరాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు, అవకాశాల గురించి మేధావివర్గం ఎప్పటికప్పుడు విశ్లేషణాత్మక సమాచారాన్ని అందిస్తూనే ఉంటారు. వాటిని మననం చేసుకొని ఎవ్వరికివారు,నాయకత్వం వహిస్తూ ప్రజాసమస్యలపైస్పందిస్తూ, క్షేమం, సంక్షేమం, అభివృద్ధి, సేవాతత్వంతో సేవలు అందించడానికి యువత ముందుకొచ్చి నాయకత్వం వహిస్తూ మేధావి వర్గానికి ఆసరాగా కొనసాగుతూ ముందుకు సాగాలి. ●


# ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్న ఫోన్లు!

మోటే చిరంజీవి

ఇటీవలికాలంలో ప్రపంచంలో మొబైల్ ఫోన్లు బాగా వృద్ధి చెందాయి. ప్రజలంతా మొబైల్ ద్వారా సంప్రదింపులు జరుపుకుంటున్నారు. వేర్వేరు చోట్ల నివాసం ఉండే ప్రజలు, కేవలం మొబైల్ ఫోన్ ద్వారా సంభాషించుకోవడానికి బాగా అలవాటుపడ్డారు. మొబైల్ ఫోన్లు వ్యక్తుల జీవితాలపై ఎక్కువ ప్రభావం చూపుతాయని అర్థం అవుతుంది. అయితే మొబైల్ వలన ప్రజలకు లాభాలు ఉన్నట్టే, నష్టాలు కూడా ఉంటాయి. సుదూర ప్రాంతాలలో నివసించే స్నేహితులతో, బంధువులతో వెనువెంటనే సంభాషణలు చేయవచ్చును. వీడియో కాలింగ్ ద్వారా కూడా ఒకరినొకరు చూసుకుంటూ సంభాషించుకోవచ్చు. ఈ విధంగా స్మార్ట్‌ఫోన్ ప్రజల మధ్య కమ్యూనికేషన్‌కు బాగా ఉపయోగపడుతుంది. వ్యాపారస్తులకు కూడా స్మార్ట్‌ఫోన్ చాలా ఉపయోగం, ఇంటర్నెట్ ద్వారా అనేక విషయాలను స్మార్ట్‌ఫోన్ ద్వారా తెలుసుకోవచ్చును. పాటలు వినవచ్చును. వీడియోలు చూడవచ్చును. వివిధ అప్లికేషన్స్ ద్వారా కొన్ని కంప్యూటర్‌లో చేయగలిగే పనులు కూడా స్మార్ట్‌ఫోన్ ద్వారా చేసుకోవచ్చును. మొబైల్స్ మన జీవితంలో భాగమైపోతున్నాయి. స్మార్ట్‌ఫోన్ ప్రయోజనకారిగా ఉంటూ మనకు నష్టం కూడా చేస్తుంది. ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్ నుండి వచ్చే రేడియేషన్ వ్యక్తి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని వైద్యులు సూచిస్తారు. ఇంకా పిల్లలకు స్మార్ట్‌ఫోన్ అలవాటుగా మారుతూ, వారిని భౌతిక ఆటలకు దూరం చేయడంలో ప్రభావం చూపుతుంది. అంతేకాదు కొందరికి వ్యసనంగా మారుతుంది. కొందరు ఆటలు ఆడుతూ స్మార్ట్‌ఫోన్ తోనే ఎక్కువగా కాలం గడిపేస్తూ ఉంటారు. కొందరు ఏదో వీడియోలు చూస్తూ ఫోన్‌తోనే సన్నిహితంగా ఉంటారు. ఏదో ఒక అంశం వ్యక్తిని ఆకర్షిస్తూ, అతనిని, అతని భౌతిక సమాజం నుండి దూరం చేయడంలో ఫోన్ కీలకపాత్ర పోషిస్తుంది. స్మార్ట్‌ఫోన్ వాడకం పెరిగాకా కుటుంబ జీవనంలో కూడా వ్యత్యాసాలు వస్తున్నాయని అంటున్నారు. ఉపయోగించుకుంటే స్మార్ట్‌ఫోన్ ద్వారా అనేక విద్యా విషయాలు తెలుసుకోవచ్చును. అలాగే అనవసర విషయాలవైపు కూడా ఆకర్షితులయ్యే అవకాశం స్మార్ట్‌ఫోన్ వలన అధికంగా ఉంటుంది. ఇంకా స్మార్ట్ మోసాలు కూడా పెరుగుతూ డబ్బులు పొగొట్టుకునేవారు కూడా వార్తా సమాచారంలో కనబడుతూ ఉంటారు. స్మార్ట్‌ఫోన్ చేతిలో ఉందంటే గేమ్‌లు ఆడుతూ సమయాన్ని, ధనాన్ని వృధా చేస్తున్నారు. కొందరైతే ఫోన్‌లో పబ్‌జీ లాంటి గేమ్‌లు ఆడి తమ ప్రాణాలను సైతం పోగొట్టుకున్నారు. మరికొందరు అయితే ఆస్తి పాస్తులను కూడా పోగొట్టుకున్నారు. ఫోన్ చేతిలో ఉందికదా అని లోన్‌యాప్ ద్వారా అప్పులు తీసుకొని సరైన సమయంలో చెల్లిం చలేక వారు పెట్టే ఇబ్బందులు భరించలేక ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు. ఏదైనా ఒక వస్తువుని ఎంతవరకు అవసరమో అంతవరకు మాత్రమే ఉపయోగిస్తే ఆ వస్తువు అతనికి ఉపకారిగా మారుతుంది. అదే వస్తువుతో ఎక్కువసేపు గడిపితే ఆ వస్తువు అతనికి లాభం కన్నా నష్టం ఎక్కువ చేస్తుంది. ఈ విధంగా ఆలోచన చేసినప్పుడు స్మార్ట్‌ఫోన్ ముందుగా నష్టపరిచేది వ్యక్తిని ఒంటరిని చేయడమే. అప్పట్లో



పిల్లలు అన్నం తినడానికి పేచి పెడుతుంటే, చందమామను చూపిస్తూ, వారికి కథలు చెబుతూ అన్నం తినిపించేవారు. కానీ ఈ స్మార్ట్‌ఫోన్ కాలంలో ఉన్న అమ్మలు పిల్లలకు స్మార్ట్‌ఫోనులో చందమామ లేకపోతే, పిల్లల వీడియోలు పెడుతూ అన్నం తినిపించడం జరుగుతుంది. దీనివలన రేడియేషన్ కలిగిన ఫోన్ చిన్ననాటి నుండే పిల్లలతో మమేకం అవుతుంది. రేడియేషన్ ఎంత హానికరమో వైద్యులు చెబుతూనే ఉంటారు. కానీ కొందరు చేసే ఈ పనుల వలన పిల్లలకు చిన్ననాటి నుండే ఫోన్ అంటే ఆసక్తి పెరుగుతుంది. చదువుకునే వయస్సులో టీచర్ ద్వారా చెప్పబడే పాఠాలు వినడం వలన విద్యార్థికి ఊహాశక్తి పెరుగుతుంది. కానీ ఫోన్ ద్వారా తెలుసుకోవడం వలన ప్రయోజనం కన్నా ఫోన్‌పై ఆధారపడడానికి అలవాటు పడే అవకాశం ఎక్కువగా ఉంటుంది.. మొబైల్ ఫోన్‌లు రేడియో ఫ్రీక్వెన్సీ రేడియేషన్‌ను విడుదల చేస్తాయి. ఇది వాటిని కవరేజీని అందించే సెల్ టవర్‌లకు కలుపుతుంది. స్మార్ట్‌ఫోన్‌లు విడుదల చేసే సిగ్నల్స్‌ను ఎలక్ట్రోమాగ్నెటిక్ రేడియేషన్ లేదా ఈఎంఎఫ్ అంటారు. ఈ విద్యుదయస్కాంత వికిరణం ఇతర రకాల రేడియేషన్‌లను కవర్ చేస్తుంది. అవి మొబైల్ ఫోన్‌లను ఉపయోగించినప్పుడు ఉప ఉత్పత్తులుగా విడుదలయ్యే వేడి, మైక్రోవేవ్‌లు వంటివి. మన మొబైల్ ఫోన్‌లను మన చెవులకు దగ్గరగా ఉంచినప్పుడు రేడియో తరంగాలు నేరుగా మన మెదడులోకి ప్రవేశిస్తాయి. ఇది మన మొత్తం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. డబ్ల్యూహెచ్‌ఓ ప్రకారం మొబైల్ ఫోన్ వినియోగానికి, కేన్సర్ ప్రమాదానికి మధ్య బలమైన సంబంధం ఉంది. పిల్లలు వారి శరీరాలు ఇంకా అభివృద్ధి చెందుతున్నందున మొబైల్ ఫోన్‌ల చెడు ప్రభావం చూపుతుంది. అంతేకాకుండా మొబైల్ ఫోన్‌లను తమ చేతుల్లో, జేబుల్లో లేదా బ్యాగ్‌లలో తీసుకెళ్లడం వల్ల ఈఎంఎఫ్‌కు ఎక్కువ బహిర్గతం అవుతుంది. పిల్లలు నిద్రపోతున్నప్పుడు వారి ఫోన్‌లను వారి తలలకు దగ్గరగా ఉంచడంవలన ఈ బహిర్గతం కొనసాగుతుంది. మొబైల్ ఫోన్‌ను ఉపయోగించడం వల్ల కలిగే ప్రధాన ప్రయోజనం ఏమిటంటే అవి కమ్యూనికేషన్ మోడ్‌ను సులభతరం చేయడం, చౌకగాలభించడం, తక్కువధరకు అందుబాటులో ఉండడం.95శాతం మంది ప్రజలు కమ్యూనికేషన్ కోసం మొబైల్‌ఫోన్లు వాడుతున్నారు. టెలికాం పరిశ్రమల్లో ఇది ఒక విప్లవం. మొబైల్ ద్వారా వాయిస్ కాల్స్, వీడియోకాల్స్, టెక్స్ట్‌మెసేజ్‌లు, రికార్డు చేసిన కాల్స్‌లు, మరెన్నో వాటితో తోటి వ్యక్తిని సంప్రదించడానికి సదుపాయాన్ని కల్పిస్తుంది. ఈ స్మార్ట్‌ఫోన్ల వాడకంలో నేటి యువత ప్రపంచంతో చాలా ముందుగానే నిమగ్నమై ఉన్నారు. వారు తమ ఆరోగ్యాన్ని, సంపదను రెండింటినీ పణంగా పెడుతున్నారు. మొబైల్ వాడకం ఎక్కువైనప్పటి నుంచి కుటుంబంలోని పిల్లలు, పెద్దలు అందరూ ఒంటరిగా ఉండేందుకు ఇష్టపడుతున్నారు. తమ వర్చువల్ కనెక్టివిటీకి అంతరాయం కలగకూడదని వారు కోరుకుంటున్నారు. వర్చువల్ పరివర్తన కుటుంబంలోని ప్రతి సభ్యుడిని ఏకాంతంగా ఉంచుతుంది. ముఖ్యంగా యువకులు ఇంటర్నెట్‌ను అధికంగా ఉపయోగించడంలో ముందున్నారు.వారు ఆహారం, నీరు లేకుండా జీవించగలరు. కానీ ఇంటర్నెట్ లేకుండా జీవించలేరు. అందుకే అవసరానికి మించి మొబైల్‌ను వాడకూడదు. మంచికోసం మాత్రమే మొబైల్‌ను వాడాలి. తప్ప చెడును ప్రోత్సహించేవిధంగా మొబైల్ వాడకూడదు.ఆ దిశగా తల్లి దండ్రులు కానీ ఉపాధ్యాయులు కానీ ప్రయత్నం చేయాలి. ●



# సత్యదేవుని దర్శించిన మంత్రి వేణు గోపాలకృష్ణ



**అన్నవరం ఫిబ్రవరి7 (ప్రభాతవార్త)**
అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకున్నా రాష్ట్ర బీసీ సంక్షేమ, సినిమాటోగ్రఫీ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి చెల్లు బోయిన వేణు గోపాలకృష్ణ . ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికిన పిఆర్ఓ కృష్ణారావు, అధికారులు. మంగళవారం సాయంత్రం మంత్రి వేణు విచ్చేసి స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు.దర్శనం అనంతరం వేదపండితుల ఆశీర్వచనం చేసారు. ఆలయ పిఆర్ఓ కృష్ణారావు స్వామి వారి ప్రసాదం, పటం అందించారు.ఆలయ సూపర్నిడెంట్ రమణ,సి ఐ కిషోర్ బాబు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# బాబోయ్ ప్రెస్..




- పది బైకులకు మూడు 'ప్రెస్' స్టిక్కర్లు..!!
- అసలు ఎవరో నకిలీ ఎవరో తెలియని గందరగోళం
- జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు చర్యలపై ప్రశంసలు

మీరు ఎప్పుడైనా గమనించారో లేదో మీరు వాహనంపై వెళుతున్న సందర్భంలో దారిలో చాలా వరకూ ప్రెస్ లేక పోలీస్, అరుదుగా అడ్వకేట్ అని రాసి ఉన్న వాహనాలు, బైక్ లు కనిపిస్తాయి. అసలు అంతమంది ఆయా వృత్తులు నిర్వహిస్తున్న వారు ఉన్నారా...? అనే సందేహం ఖచ్చితంగా కల్గుతుంది. ఇది మామూలు ప్రజలతో పాటు ఆయా వృత్తులు నిర్వహించేవారికి సైతం ఆశ్చర్యం కల్గుతుంది..

**కాకినాడ సిటీ, ఫిభ్రవరి 8,(ప్రభాతవార్త ప్రత్యేక కథనం)**
అసలు వారి వాహనాలపై ఎందుకు తమ వృత్తులకు సంబంధించిన స్టిక్కర్లు వేసుకోవాలి. ఇలా ప్రదర్శన వలన కల్గే ప్రయోజనం ఏమిటంటే దారిలో పోలీస్ తనీఖీల నుండి తప్పించుకోవటానికే అని నూటికి నూరు శాతం చెప్పవచ్చు. ఆయా వృత్తులు నిర్వహించేవారు స్టిక్కర్లు వేసుకున్నారు అంటే అర్థం ఉంది కానీ చాలామంది ఎందుకు వేసుకుంటున్నారు అనే ప్రశ్న తలెత్తుతే మాత్రం సమాధానం ఉండదు. చాలా వాహనాలకు

8 లో..






# ఓటిఎస్‌కు హడావుడి చేశారు...

## దస్తావేజులు ఇవ్వకుండా వదిలేశారు

### - గ్రీవెన్స్ ఫిర్యాదులు బుట్టదాకలేనా?



**రౌతులపూడి, ఫిబ్రవరి 8( ప్రభాతవార్త ):**
జగనన్న సంపూర్ణగృహ హక్కు పథకంలో ఓటిఎస్ చెల్లింపుకు మొదట్లో అధికారులు హడావుడి చేశారు. సొమ్ములు చెల్లించిన నేటికీ దస్తావేజులు ఇవ్వకుండా లబ్ధిదారులను వదిలేశారు. ఓటీఎస్ కు సొమ్ములు చెల్లించి ఏడాది పూర్తయిన ఇంటి దస్తావేజులు తమ చేతికి అందలేదని మండలంలోని పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఓటీఎస్ చెల్లింపుకు జీవో నెంబర్ 82 తేదీ. 22-10-2021 జారీ చేసింది. సొమ్ములు చెల్లించిన వారికి 21-12-2021 నుండి గ్రామ సచివాలయంలో దస్తావేజులు ఇస్తారని ప్రభుత్వం జీవోలో పేర్కొంది.దీనిపై గ్రామాల్లో అధికారులంతా హడావడి చేశారు. ప్రభుత్వ గృహ నిర్మాణ పథకం ద్వారా ఇల్లు నిర్మించుకున్న ప్రతి ఒక్కరికి నోటీస్ ఇచ్చి సొమ్ములు రాబట్టుకున్నారు.అయితే సొమ్ములు చెల్లించిన వారికి నేటికీ దస్తావేజులు ఇవ్వడానికి అధికారులు ఎవరూ ముందుకు రాలేదని లబ్ధిదారులు వాపోతున్నారు. బలరామపురం కు చెందిన సోమ రౌతు జగ్గప్పదొర 27-1-2022 న పదివేల రూపాయల చెల్లించి రసీదు నెంబర్ 201194005104528పొందారు. మోకూరుపు సూర్యారావు 22-1-2022 న5040 రూపాయలు చెల్లించి రసీదు నెంబర్ 201184725459227 పొందారు. వారి ఇరువురికి నేటికీ ఇంటి దస్తావేజులు అందలేదన్నారు. పైగా కాకినాడ గ్రీవెన్స్ లో 31-10-22న ఫిర్యాదు నెంబర్%ఎన్ఎం%202210312734 స్వీకరించారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. మండలంలోని 17 గ్రామ సచివాలయా ల్లో ఓటీఎస్ డాక్యుమెంట్లు అందక ప్రభుత్వంపై పెదవి విరుస్తున్నారు. గ్రామ సచివాలయాల్లో సిబ్బంది పట్టించుకోవడంలేదని, జిల్లా అధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు.

## యానం నుండి ఆంధ్రకు అక్రమంగా తరలిస్తున్న

# మద్యం స్వాధీనం



**యానం ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానాం నుంచి ఆంధ్రాప్రాంతానికి అక్రమంగా మద్యం తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఇంచార్జ్ ఎస్ఐ శేరు నూకరాజు తెలిపారు. 22 రాయల్ స్టాగ్ ఫుల్ బాటిల్స్ మోటార్ సైకిల్ పై ఒక వ్యక్తి తరలిస్తుండగా యానాం బైపాస్ రహదారిలో హెడ్ కానిస్టేబుల్స్ కడలి శ్రీనివాస్, పెమ్మాడి కృపానందంలు నిందితులను పట్టుకున్నట్లు తెలిపారు. నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న మద్యంను కేసు నమోదు నిమిత్తం యానాం ఎక్సైజ్ జ్ శాఖ అధికారులకు బదిలీ చేసినట్లు ఎస్సై తెలిపారు.

# పాడి రోగాల పాలు

గ్రామీణ రైతుల ఇళ్లల్లో ఆరోగ్యంతోపాటు, అంతో కొంత ఆదాయాన్ని తెచ్చిపెట్టే పాడిపరిశ్రమ వట్టిపోతోంది.. అంతుచిక్కని రోగాలతో పశువులు పాలివ్వక రోగాల'పాలు' అవుతున్నాయి.. రోజుల తరబడి పశువుల శాలల్లో కదల్లేని స్థితిలో మూలనపడుతోన్న మూగజీవాల మూగవేధన పట్టించుకునే నాధులు లేక కొన్నిచోట్ల మృత్యువాత పడుతున్నాయి.. మండలాల్లో పశుసంవర్ధక ఆసుపత్రిలు ఉన్నా అరకొర సిబ్బందితో నెట్టుకొస్తుండడంతో పశువులకు సరైన వైద్య సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్నామని పాడి రైతులు చెబుతున్నారు.



- అంతుచిక్కని రోగాలతో కుదేలవుతోన్న పాడిపరిశ్రమ..
- అరకొర సిబ్బందితో నెట్టుకొస్తున్న పశు సంవర్ధక శాఖ..
- ప్రయివేటు వైద్యులచే పాడిరైతుల అగచాట్లు..?

**అల్లవరం, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త:**
ఉదాహరణకు అల్లవరం మండలంలో లంపీ స్కిన్ వైరస్ బారిన పడుతోన్న పశువులు అంతే వేగంగా మూలనపడుతున్నాయి.. మొదటి చర్మ సంబందిత వ్యాధితో ప్రారంభమైన ఈ వ్యాధి క్రమ క్రమంగా పెరిగి

తరువాయి 6లో..



## జిల్లాలో 45 లక్షల ఫైలేరియా

# మాత్రలు పంపిణీ

**52 పీహెచ్సీల ద్వారా పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు...**

**జిల్లా పంచాయితీ అధికారి మల్లిఖార్జునరావు...**



**అమలాపురం రూరల్ , ఫిబ్రవరి 8, (ప్రభాత వార్త):** ఫైలేరియా వ్యాధిని నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పంచాయితీ అధికారి జి మల్లిఖార్జునరావు స్పష్టం చేశారు. అందులో భాగంగానే జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశాల మేరకు ఈనెల 10వ తేదీన జిల్లా వ్యాప్తంగా ఫైలేరియా మాత్రలు పంపిణీ కార్యక్రమం చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని డిపిఓ వివరించారు. 52 పీహెచ్సీల ద్వారా ఫైలేరియా బిళ్ళలు పంపిణీ జరుగుతుందన్నారు. స్థానిక డిఎల్పీవో కార్యాలయంలో బుధవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 14,97,599 మందికి ఫైలేరియా మాత్రలు పంపిణీ చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నామన్నారు. వీరందరికీ మాత్రలు వేసేందుకు జిల్లాకు 45 లక్షల ఫైలేరియా మాత్రలు మంజూరయ్యాయని డిపిఓ వివరించారు. రెండు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వయసు గల పిల్లలకు ఒక మాత్ర, ఐదు సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వయసు వారికి రెండు మాత్రలు, 15 సంవత్సరాల పైబడిన వ్యక్తులకు మూడు మాత్రలు వంతున పంపిణీ చేయడం జరుగుతుందని డిపిఓ చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 52 పీహెచ్సీల ద్వారా ఈ మాత్రలు పంపిణీ కార్యక్రమం జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆయా పిహెచ్సి వైద్యుల పర్యవేక్షణలో జరిగే ఫైలేరియా మాత్రల పంపిణీ కార్యక్రమంలో పంచాయితీ, సచివాలయం, హెల్త్, అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొని సమన్వయంతో పనిచేసేలా ఏర్పాట్లు కూడా చేస్తున్నామన్నారు. వీరంతా ఈనెల 10వ తేదీన ఇంటింటికి వెళ్లి ఫైలేరియా మాత్రలను పంపిణీ చేస్తారని డిపిఓ మల్లిఖార్జున రావు తెలిపారు. అంతేకాకుండా ఆరోజు ఎవరైనా మాత్రలు వేసుకోని వారు ఉంటే 11వ తేదీని కూడా మాత్రలు అందిస్తామని ఆయన అన్నారు. ఇదిలా ఉంటే గత మూడు సంవత్సరాల నుండి జిల్లాలో ఒక్క ఫైలేరియా కేసు కూడా నమోదు కాలేదని జిల్లా పంచాయతీ అధికారి మల్లిఖార్జున రావు చెప్పారు. అందుకు జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయిలో శానిటేషన్ కార్యక్రమాలు జరగటమే కారణమన్నారు.

# కన్నులవిందుగా హజ్రత్ ఇమామ్ అలీ గంధోత్సవం



**అమలాపురం టౌన్, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త.**
సుప్రసిద్ద మహమ్మద్ ప్రవక్త అల్లుడైన హజరత్ ఇమామ్ అలీ జన్మ దిన వేడుకను పురస్కరించుకొని అలీ యొక్క గంధోత్సవాన్ని షియా ముస్లింలు స్థానిక 12వ వార్డులో గల ఆస్తానే అబ్బాసియా పీర్ల పంజా నుండి గంధాన్ని భక్తిశ్రద్ధలతో భక్తి గీతాలతో పీర్ల పంజా నుండి తీసి ఊరేగిస్తూముస్లిం వీధి మీదుగా మెయిన్ రోడ్ ముమ్మిడివరం గేట్ పెద్ద మసీదు దగ్గర ఉన్న పీర్ల పంజా వరకు ఊరేగించారు అనంతరం ఒరిస్సా నుండి వచ్చిన మత గురువు మహమ్మద్ హైదర్ అలీ యొక్క పుట్టినరోజు విశిష్టతను భక్తులందరికీ సవివరంగా వివరించారు క్రీస్తుశకం 600 సంవత్సరములో ఇమామ్ అలీ యొక్క జననం సౌదీ అరేబియాలో గల మక్కా నగరంలోని కాబా లో జన్మించారు. పంజా అధ్యక్షులు మొహమ్మద్ నిసార్ హుస్సేన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సెక్రటరీ మహమ్మద్ కర్రారు హుస్సేన్ మరియు అమీర్ హుస్సేన్ తదితరులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ యొక్క మొక్కులు తీర్చుకుంటూ రాబోయే కాలంలో అందరూ ఆయురారోగ్యాల తో సుభిక్షంగా ఉండాలని ఆ దేవుని వద్ద ప్రార్థించారు.

# పరిమితికి మించి బండరాళ్ళ రవాణా

## రోడ్డుపై జారి పడుతున్న బండ రాళ్లు



**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):**
లారీలలో పరిమితికి మించి బండరాళ్లు రవాణాతో వాహనదారులు, పాదచారులు బెంబేలెత్తుతున్నారు. వేగంగా వెళుతున్న లారీల నుండి ఏ సమయంలో రాళ్లు పడతాయని భయభ్రాంతులకు గురవుతున్నారు. ఉప్పాడ తీర ప్రాంతంలో సముద్రంలో నిర్మిస్తున్న మేజర్ హార్బర్ గోడ నిర్మాణానికి లారీలపై పెద్ద పెద్ద బండరాళ్లను తలరి తరలిస్తున్నారు. ఈ రాళ్లు లారీ పరిమితికి మించి ఉండడంతో రోడ్డుపైన పడుతున్నాయి. బుధవారం స్థానిక వివిఎస్ విద్యాసంస్థల సమీపంలో పెద్ద బండరాయి లారీ నుంచి జారీ పడడంతో విద్యార్థులు ప్రయాణికులు పరుగులు తీశారు. ఇలా పలుమార్లు ప్రయాణికుల సమీపంలో రాళ్లు పడుతున్న పట్టించుకోవలసిన సంబంధిత అధికారులు కనీసం కన్నెత్తి చూడడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు పరిమితికి మించి బండరాళ్లను తరలిస్తున్న లారీలపై చర్యలు చేపట్టాలని కోరుతున్నారు



## ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**ఏలేశ్వరం ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):**
దాళ్వ సాగులో వినియోగించి యూరియా తదితర ఎరువులను నల్ల బజార్లో తరలించి అధికదారులకు విక్రయించినట్లయితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ, షాపులను బ్లాక్ లిస్టులో పెట్టడం జరుగుతుందని పెద్దాపురం ఏ డి ఏ (సహాయక వ్యవసాయ సంచాలకులు) ఎన్ దైవ కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన మండలంలోని ఎరువుల దుకాణాలను బుధవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కొనుగోలు చేసిన ఎరువులకు సంబంధించిన రసీదులను తమ వద్ద తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు. షాపు యజమానులు ప్రభుత్వ నిర్ణయించిన ధరలకు మాత్రమే విక్రయాలు కొనసాగించాలన్నారు. అధిక ధరలకు విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలతో పాటు దుకాణాలను సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి జ్యోతి సిబ్బంది ఉన్నారు.

## నాటు తుపాకితో ఇద్దరు వ్యక్తులు అరెస్టు

**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త) :**
లైసెన్సు లేకుండా నాటు తుపాకీ కలిగివున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు బుధవారం పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఉప్పాడలో వాహనాలు తనిఖీ చేస్తుండగా పిఠాపురం మండలం చిత్రాడకు చెందిన సికోలు దుర్గాప్రసాద్, పీతల గణేష్ ద్విచక్ర వాహనంపై నాటు తుపాకీ ని కలిగి ఉండడంతో ఏఎస్ఐ సత్యనారాయణ ఇరువురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి పిఠాపురం కోర్టుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు



## ఐదేళ్లపాటు భూములుల లీజుకిచ్చేందుకు చర్యలు వేగవంతం చేయాలి

**పి గన్నవరం జనవరి 8( ప్రభాతవార్త )** మండలం లంక భూ ములను సర్వేచేసి నూతనంగా వెలువడిన ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం భూమిలేని నిరుపేదలకు ప్రాధాన్యతనిస్తూ ఐదు సంవత్సరాల లీజుకు ఇచ్చేందుకై చర్యలు వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర రెవిన్యూ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ఆయన పి. గన్నవరం మండలం నాగుల్ల%శీ%క ,ఉడిముడి లంక ,గంటి పెదపూడి లంక, పి గన్నవరం లంక, బెల్లంపూడి లంక గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా మండల పరిధిలోని నాగుల్ల%శీ%క గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మాణా నికి ఎలినేషన్ ద్వారా ప్రతిపాదిం చిన 46 సెంట్లు భూమిని క్షేత్రస్థా యిలో పరిశీలించారు. అనంతరం ఇటీవల కాలంలో లంక భూములను గుర్తించి రెవెన్యూ, నదుల సంరక్షణ అధికారి సమన్వయంతో భూమిలేని నిరుపేదలను ఎంపిక చేసి, కొత్త ఉత్తర్వులు ప్రకారం ఐదు సంవత్సరాలకు లీజుకై గుర్తించిన లంక భూములను ఉడిముడి లంక, గంటి పెదపూడి లంక, పి. గన్నవరం లంక, బెల్లంపూడి లంకలో జిల్లాజాయింట్ కలెక్టర్ పర్యటించి క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ గతంలో ఏడాది పాటు మాత్రమే లీజికిచ్చే వారని కొత్త ఉత్తర్వులు ప్రకారం ఐదు సంవత్సరాలకు లీజుకి ఇచ్చేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో పి గన్నవరం తాసిల్దార్ జి రవీంద్రనా థ్ ఠాగూర్,క్షేత్రస్థాయి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ప్రతి పక్షనేత శ్రీనుకు మాతృ వియోగం.



**అమలాపురం, పిబ్రవరి 8,ప్రభాతవార్త**
అమలాపురం జనసేన 3వ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ ప్రతిపక్ష నేత యేడిద శ్రీను మాతృ మూర్తి యేడిద రత్నకుమారి (67) బుధవారం తుది శ్వాస విడిచారు.ఆమె గత కొంత కాలం గా అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. ఆమెను భర్త, ఇరువురు కుమారులు, కుమార్తె ఉన్నారు. మాత్రు వియోగం తో బాధపడుతున్న యేడిద కుటుంబాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ లు నల్లా విష్ణుమూర్తి, యాళ్ళ సతీష్, బులియన్ అసోసియేషన్ అధ్యక్షుడు మేడిచర్ల త్రిమూర్తులు జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు జిల్లా పశు గణ అభివృద్ధి చైర్మన్ యాళ్ల దొరబాబు,మండల పార్టీ అధ్యక్షుడు లింగోలు పండు,నాగ మానస,బోణం సత్తిబాబు తదితరులు సంతాపం వ్యక్తం చేసి ఆ కుటుంబాన్ని పరామర్శించారు.



## ఆన్ లైన్ అప్పు.. ప్రాణాలకు ముప్పు ఎస్సై కె షరీఫ్

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
ఆన్ లైన్ అప్పు ప్రాణాలకు ముప్పు అని జడ్డంగి ఎస్ .ఐ కె. షరీఫ్ అన్నారు. బుధవారం రాజవొమ్మంగి మండలం వాతంగి గ్రామంలో ఆన్ లైన్ అప్పు వలన జరిగే నష్టాలు, వాహన ప్రయాణాల్లో పాటించాల్సిన జాగ్రత్తలు, మహిళల హక్కులపై ఎస్సై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహన రాకపోకల సమయంలో నడిపేవారు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, వైస్ ఎంపీపీ జుర్రా రాజేశ్వరి, ఉపసర్పంచ్ రాళ్లగడ్డ. అర్జున్, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, సచివాలయ మహిళా పోలీస్ దబ్బా సునంద, స్థానికులు పాల్గొన్నారు.

# పాడి.. రోగాల'పాలు'.!

(మొదటి పేజీ నుంచి)
పశువులు కాళ్లు నిలపలేనంత నిస్సత్తువలోకి వెళ్లి మూలన పడే పరిస్థితి కనిపిస్తుండగా ఇప్పటికే మండలంలో చాలా గ్రామాల్లో వ్యాధినిరోధక వ్యాక్సిన్‌లు వేసినప్పటికీ ఇంకా చాలా గ్రామాల్లో చాలా పశువులు రోగాల బారిన పడి కదలలేని స్థితిలో ఉన్నాయని పాడి రైతులు చెబుతున్నారు..

**లంపి స్కిన్ వైరస్ ప్రమాదమేనా..**

లంపీ స్కిన్ వైరస్ ప్రధానంగా తెల్లజాతి పశువుల్లోనే సంక్రమిస్తుందని పశుసంవర్ధక శాఖ వైద్యులు చెబుతున్నారు. వాతావరణ ప్రతికూల పరిస్థితులు, పశువులశాలల్లో అపారిశుధ్యం.. తదితర కారణాలతో వచ్చే ఈ వ్యాధి వ్యాధినిరోధక శక్తి తక్కువగా ఉన్న పశువులపై దాడిచేస్తుందని, అయితే ఆసమయంలో సమగ్ర పౌష్టిక పోషణ చేసినట్లయితే ఈ వ్యాధిని తట్టుకుని అత్యంత తక్కువ సమయంలోనే కోలుకుంటాయని చెబుతున్నారు. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా వ్యాధిసోకిన పశువులు మృత్యువాత పడే ప్రమాదం లేకపోలేదంటున్నారు.

**ఈ లక్షణాలుంటే అది లంపీ స్కిన్ వైరస్‌నే..**

తెల్లజాతి పశువుల్లో ఎక్కువగా కనిపించే ఈలంపీ స్కిన్ వైరస్ లక్షణాలను పరిశీలిస్తే తీవ్ర జ్వరం, ముక్కుల్లోంచి సొంగలు కారడం, కళ్లు ఎరుపెక్కడం, చర్మంపై మచ్చలు, అవి కొన్ని రోజులకు పుండ్లుగా మారడం, కాళ్ల వాపులు ఇలా అనేక లక్షణాలు ఈ వ్యాధి కలిగి ఉంటుందనంటున్నారు పశువైద్యులు. అయితే ఈవ్యాధి సోకిన పశువులుకు పోషకాలతో మిళితమైన జొన్నలు, ఉలవలు, గంట్లు, గోధుమపట్లు ఇలా ప్రొటీన్ సప్లిమెంటరీ పశువులకు ఇవ్వగలిగితే అత్యంత తక్కువ సమయంలోనే ఇవి కోలుకుంటాయని చెబుతున్నారు.

**మండలంలో ఇదీ పరిస్థితి..**

అల్లవరం మండలంలో లంపీ స్కిన్ వైరస్ సోకి వందలాది పశువులు అల్లాడుతున్నాయని రైతులు వాపోతున్నారు. అయితే ఇప్పటికే కొన్ని పశువులకు వ్యాక్సిన్ వేసినా చాలా వరకు కోలుకోలేదని, నేటికీ రోగంతో మూలనపడి ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మండల పరిధిలో 63 పశువులకు వ్యాక్సినేషన్ పూర్తిచేశామని అల్లవరం పశువైద్యాధికారి ఎం.నారాయణరావు తెలిపారు. ఇదిలా ఉంటే అల్లవరం మండల పరిదిలో వెటర్నటీ సిబ్బంది అరకొరగానే ఉన్నారు. మండల పరిధిలో అల్లవరం, దేవగుప్తం, కొమరగిరిపట్నం గ్రామాల్లో మూడు పశువైద్యశాలలు ఉండగా ఇటీవలే డాక్టర్ వై ఎస్ ఆర్ సంచార పశు ఆరోగ్య సేవ కింద ప్రభుత్వం మంజూరు చేసిన పశు అంబులెన్స్ వాహనం కూడా కేటాయించారు. అదేవిధంగా మండల పరిధిలో 21 గ్రామ పంచాయతీలకు గాను 14 మంది వెటర్నరీ అసిస్టెంట్లు ఉన్నారు. మొత్తం మీద ఇద్దరు వైద్యులు, 14 మంది వెటర్నరీ అసిస్టెంట్లు ఉండగా సిబ్బంది సంఖ్య తక్కువగాను, గ్రామాల సంఖ్య ఎక్కువగా ఉండడంతో పూర్తిస్థాయిలో పశు వైద్యసేవలు అందడం లేదన్న ఆరోపణ అయితే వినిపిస్తోంది. దీంతో కొందరు ప్రయివేటు వైద్యుల్ని ఆశ్రయిస్తున్నామని చెబుతున్నారు.

**పశువుల పరిస్థితి చూస్తే బాధకలుగుతుంది..**



మా ఆవులు రెండు లంపీ స్కిన్ వైరస్ బారిన పడి చాలా ఇబ్బందులు పడుతున్నాయి. మేత మేయడంలేదు. పైకి లేవలేకపోతున్నాయి. ఇప్పటికే వ్యాక్సిన్ వేయించాం.. కానీ ఏమాత్రం ప్రయోజనం లేదు. వాటి బాధ చూస్తుంటే మనస్సు తరుక్కుపోతోంది. వెంటనే పశు వైద్యాధికారులు ఈ రోగాలకు సరైన చికిత్స చేయాలి.
**తోలేటి దొరయ్యనాయుడు ఎంట్రుకోన, అల్లవరం**

# రక్త దానం చెయ్యండి...

## ప్రాణ దాతలు కండి : యోగా శ్రీనివాస్



**అయినవిల్లి, ఫిబ్రవరి 8 ( ప్రభాత వార్త ) :**
రక్త దానం చేసి ప్రాణ దాతలు కావాలని యోగా గురువు ఫిజియోథెరపీ డాక్టర్ యోగా శ్రీనివాస్ అన్నారు.అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం అయినవిల్లి గ్రామానికి చెందిన సవిత సరోజినీ అనారోగ్యంతో బాధపడుతు మెరుగైన వైద్యం నిమిత్తం అమలాపురం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.అదేవిధంగా అల్లవరం మండలం ఓడరేవు గ్రామానికి చెందిన ముసిన్ని దుర్గాదేవి సర్జరీ నిమిత్తం అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈనేపథ్యంలో ఆ ఇరువురికి రక్తం అత్యవసరమని వైద్యులు తెలపడంతో రోగుల బంధువులు స్వామి వివేకానంద యోగా ఆశ్రమాన్ని రక్తం కోసం ఆశ్రయించారు.దీంతో స్పదించిన స్వామి వివేకానంద యోగా ఆశ్రమం హనుమాన్ వ్యాయామ కళాశాల ఆయుర్వేదం ఫిజియోథెరపీ ఆస్పటల్ సభ్యులు పి.గోవిందరాజు , ఎల్ నిఖిల్ , ఎం ప్రసాద్ , ఎం సుధీర్ , పి చంటి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ ఇరువురికి రక్తం దానం చేసి ప్రాణం పోసినట్లు యోగా శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతిరోజూ రక్తం అవసరం ఉండి ఎంతోమంది ఇబ్బందులకు గురౌతున్నారని, తలసేమియా, గర్భిణులు, ప్రమాదాల్లో గాయపడిన వారు రక్తం కోసం పాట్లు పడుతున్నారన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు.ప్రతి రక్తపు బొట్టు విలువైనదని, ఏదైనా పునరుత్పత్తి చేసుకోవచ్చు గానీ , రక్తాన్ని మాత్రం ఎవరో ఒకరు దానం చేయడం వల్లే పొందవచ్చున్నారు. రక్త దానంపై అపోహలు వీడాలన్నారు.

# జగమెరిగిన నాయకుడు జంగా



**బిక్కవోలు ప్రభాత వార్త ఫిబ్రవరి 8**
బిక్కవోలు మండలం బిక్కవోలు కు చెందిన జంగా వెంకట సుబ్బా రెడ్డి అంటే తెలియని వారు అనపర్తి నియోజక వర్గం లో వుండరు.
సుమారు 40 సంవత్సరం లకు పైబడి రాజకీయాలలో తనదైన పాత్ర పోషిస్తూ తరగని జనాదరణ పొందుతున్న ఏకైక నాయకుడు ఆయన. ఆ రోజులలో తెలుగుదేశం ప్రభంజనం కు సైతం ఎదురు నిలిచి కాంగ్రెస్ పార్టీ కి అండగా నిలిచిన సుబ్బారెడ్డి ని ఈ ప్రాంత ప్రజలు గుండెల లో దాచుకొంటారు.బిక్కవోలు సర్పంచ్ గా ఆయన చేసిన సేవలు ఇప్పటికి ప్రజలకు గుర్తే.కాంగ్రెస్ వైస్సార్సీపీ లలో తనదైన పాత్ర పోషించి అప్పుడు ఇప్పుడు పార్టీకి అండగా నిలిచి సామాన్యుడి కి ఎంతో సేవ చేసిన వ్యక్తి సుబ్బారెడ్డి. రాజకీయాలలో డబ్బులు సంపాదించుకున్న అనేక మంది నాయకులు ఉన్న ప్రస్తుత సమాజంలో ప్రజలకోసం తన సొంత ఆస్తి సైతం అమ్ముకొని రాజకీయాలు చేసిన నాయకుడు సుబ్బారెడ్డి.
సుబ్బారెడ్డి ప్రజాకర్షణ ముందు ఆవలి పక్షాలు నిలువ లేక పోయాయి. ముందు నుండి బిక్కవోలు ఫుడ్ కార్పోరేషన్ జట్టు కార్మికుల తో కలసి వుండే సుబ్బారెడ్డి వారి సంక్షేమం కోసం పాటు పడేవారు.వారు ఏనాడూ సుబ్బారెడ్డి ని వదలి ఉండలేదు.అదే విధంగా గూడ్స్ షెడ్డు కార్మికులు కూడా సుబ్బారెడ్డి తోనే నడిచారు.వేలాది మంది అభిమానులు ఎప్పుడూ ఆయన వెన్నంటి నడిచారు.ఒకే మాట ఆయనది అది జరగ వలసిందే. మళ్ళీ మారు మాట ఉండదు.వినని అధికారులతో మళ్ళీ మాట్లాడే అలవాటు లేదు.ఆయన ఎంత నెమ్మదిగా ఉంటారో అభివృద్ధి విషయంలో అంతే పట్టుదల గా వుంటారు. బిక్కవోలు అభివృద్ధికి పాటు పడుతూనే అనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గా 3పర్యాయాలు నియోజకవర్గ రైతులకు ఎంతో సేవ చేశారు సుబ్బారెడ్డి. నియోజక వర్గం లో ఎమ్మెల్యే తరువాత అంతటి ప్రాచుర్యం పొందిన నేత గా ఆనాడు ఈనాడు వెలుగొందుతున్న సుబ్బారెడ్డి పదవులు వున్నా లేకున్నా ప్రజా నాయకుడే. ఏనాటి నుండో కాంగ్రెస్ లో ఉన్న తనకి రాజశేఖర రెడ్డి అన్నా వారి కుటుంబమన్నా ఎంతో ప్రేమ అని అదే ప్రేమ జగన్ మోహన్ రెడ్డి పై ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

# బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలి

**-భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి రంబాల**



**కాకినాడ రూరల్, ఫిబ్రవరి 8(ప్రభాతవార్త) :** భారతీయ జనతా పార్టీ బూత్ స్థాయిలో మరింత బలోపేతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి రంబాల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.కాకినాడ రూరల్ వలస పాకల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బుధవారం రూరల్ మండలం అధ్యక్షుడు కాళ్ల ధనరాజు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి రూరల్ అసెంబ్లీ కోఆర్డినేటర్ రంబాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంబాల మాట్లాడుతూ పార్టీని సంస్థగతంగా బూత్ స్థాయిలో ముందుకు తీసుకువెళ్లాలని తద్వారా ఈ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని టిడిపి, వైసిపి పార్టీలకు ప్రత్యామ్నాయ శక్తిగా కార్యాచరణతో ముందుకు వెళ్లాలని శక్తి కేంద్ర ఇన్చార్జిలుగా ఉన్న కీలక నాయకులు తమ తమ పోలింగ్ బూత్ తో పాటు మీ పరిధిలో ఉన్న బూత్ లలో పర్యవేక్షణ చేస్తూ కేంద్రంలో బిజెపి సర్కార్ నరేంద్ర మోడీ అభివృద్ధినీ ప్రజలకు తెలియ చేయాలని మీ మండలంలో ఉన్న సమస్యలను స్పందన లో ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు పితాని లీలావతి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు మామిడాల శ్రీనివాస్, యువమోర్చా అధ్యక్షులు అనపర్తి వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కే చిన్నప్పుజి, బిజెపి నాయకులు కవికొండల భీమ శేఖర్, మహిళా మోర్చా నాయకురాలు మంగాదేవి, మండల ఉపాధ్యక్షుడు శ్రీపతి సుబ్బారావు, గుమ్మల్ల సత్యానందం, నందూరి సత్తిబాబు అన్నపూర్ణాదేవి వెంకటేష్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# అసత్య ప్రచారానికి పరాకాష్ట బాబు పచ్చ మీడియా

**- జమ్మలమడక నాగమణి**



**కాకినాడ రూరల్ పిభ్రవరి 8,(ప్రభాతవార్త):**
రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన చూసి ఓర్వలేక ప్రజలను గందరగోళానికి గురి చేయటానికి విషం కక్కుతూ అసత్య ప్రచారాలకు పరాకాష్ట గా చంద్రబాబు ఏల్లో మీడియా మారిపోయిందనీ, రాష్ట్ర వైసిపి మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి జమ్మలమడక నాగమణి ఆరోపించారు. ఒక ప్రముఖ దినపత్రికలో వచ్చిన ప్రభుత్వ వ్యతిరేక కథనాలపై జమ్మలమడక మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు అండ్ కో వర్గ మీడియా ఆభూత, అసత్య వార్తల ప్రచారం ద్వారా లబ్ధిపొందాలనుకుంటున్నారనీ, ఇంతకంటే దౌర్భాగ్యం ఉండదని జమ్మలమడక పేర్కొన్నారు. గ్రామీణ రోడ్లను పట్టించుకోకుండా ఉపాధి హామీ నిధులన్నీ భవన నిర్మాణాలకే కేటాయిస్తునారని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని, వాస్తవానికి ఇప్పటివరకు రూ. 21.574.81 కోట్లతో ఎంజిఎస్ఆర్ఎస్ మెటీరియల్ నిధులు, రాష్ట్ర ప్రభుత్వ ఇతర శాఖల నిధుల ద్వారా రోడ్డులు వేసారనీ అన్నారు. గత మూడు సంవత్సరాల్లో దాదాపు రూ. 3.112.97 కోట్లు సిమెంట్ రోడ్లు, రహదారులు, డ్రైన్లకు ఖర్చు పెట్టడం జరిగింది. (భవన నిర్మాణాలు. కాకుండా). ఇవి కాకుండా గత ప్రభుత్వ హయాంలో రహదారులు, బి టి రోడ్లు, డ్రైన్లు వంటి పనులు సగంలో నిలిపివేశారని వాటిని తిరిగి జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మధ్యలో ఆపేసిన పనులు మరియు కొత్తగా ప్రారంభించిన వాటితో కలిపి 47,258 కిలోమీటర్ల పొడవైన రహదారులు, సిమెంటు రోడ్లు, బీటీ రోడ్లకు సంబంధించి 49,402 పనులు జరుగుతున్నాయని, గత చంద్రబాబు ప్రభుత్వ హయాంలో రహదారులు, బి టి రోడ్లు, డ్రైన్లు వంటి పనులు చేసి బిల్లులు చెల్లించక, మధ్యలో ఆపేసిన పనులు పూర్తి చేసి బిల్లులు చెల్లించడానికి దాదాపు రూ. 4400 కోట్లు జగన్ ప్రభుత్వ హయం లో ఖర్చుపెట్టిందని వాస్తవాలు ఇలా ఉంటే చంద్రబాబు వర్గ మీడియా పూర్తి అవాస్తవాలను ప్రచురించటాన్ని జమ్మలమడక తీవ్రంగా ఖండిచారు.

## ఫిబ్రవరి 17న బాబా 18వ వార్షికోత్సవం



**బిక్కవోలు ప్రభాత వార్త ఫిబ్రవరి 8**
బిక్కవోలు మండలం బలభద్రపురం లో వేంచేసి యున్న శ్రీ శిరిడి సాయినాధుని 18వ వార్షికోత్సవం ఫిబ్రవరి17 న అంగ రంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు సబ్బెళ్ల వీర వెంకట కృష్ణ పురుషోత్తమ రెడ్డి తెలిపారు. ఆ రోజు ఉదయం 6 గంటల నుండి రాత్రి వరకు బాబా వారికి అనేక భక్తి పూర్వక కార్యక్రమంలు తో సేవలు వుంటాయని భక్తులు ఈ కార్యక్రమంలలో పాల్గొని స్వామి వారి కృప కు పాత్రులు కావాలని ఆలయ కమిటీ వారు కోరారు. ఉదయం 5గంటల కు కాకడ హారతి 6గంటలకు గణపతి పూజ,గణపతి హెూమం 8 గంటలకు బాబా వారి మూల విరాట్ కు పాలాభిషేకం,లక్ష పత్రి పూజ,శ్రీచక్ర స్వరూప రాజ రాజేశ్వరిదేవికి కుంకుమ పూజ,గోపూజ, హెూమం, పూర్ణాహుతి కార్యక్రమంలు ఉంటాయి. ఉదయం 11గంటలకు భారీ అన్న ప్రసాద వితరణ ,2 గంటలకు గ్రామ పురవీధులలో బాబా వారి రథోత్సవం కార్యక్రమంలు ఉండును.రాత్రికి ఆలయ ప్రాంగణంలో వివిధ రకాల కళా కార్యక్రమంలు నిర్వహించ బడి కొమరిపాలెం ఎలుగుబంటి సత్యనారాయణ వారిచే బాణా సంచా కార్యక్రమం ఉండును. వేలాదిగా భక్తులు పాల్గొనే ఈ కార్యక్రమంలో ఎవరికి ఏ ఇబ్బంది రాకుండా అన్ని వసతులు ఆలయ కమిటీ సమకూరుస్తున్నట్లు పురుషోత్తమ రెడ్డి తెలిపారు



## సుబ్రహ్మమణ్యేశ్వర స్వామికి వెండి తాళి బొట్టులు సూత్రాలు బహుకరణ

**ఏలేశ్వరం ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):**
పట్టణంలో సాయిబాబా మెట్ట మీద వేంచేసి యున్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహమణ్యేశ్వర స్వామి ఆలయానికి పట్టణానికి చెందిన గెద్ద సత్యనారాయణ, నాగమణి దంపతులు , బూడి విజయ్, చందక వెంకటేష్, అప్పాజీ తదితరులు సుమారు రూ. 5వేలు వ్యయంతో సుమారు 80గ్రాములతో వెండి నాలుగు సూత్రాలు, రెండు తాళిలు లతో పాటు దాతలు అందించిన ఇత్తడి దీపారాధన కుందులు ఆలయ పురోహితులు సాయి సుబ్రహ్మణ్యం కి అందచేశారు. వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లకు ఆభరణాలు ధరించారు. ఈసందర్భంగా పురోహితులు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కి అభిషేకం పూజలు ఆచరించడం ద్వారా వివాహం, ఉద్యోగం, వ్యాపారం, సంతానం తదితర కోర్కెలు తీరతాయన్నారు. ఈకార్యక్రమంలో అట్టాడ శ్రీను, పత్తిగుళ్ల దుర్గా ప్రసాద్, కంది నాగేంద్ర, చైతన్య కృష్ణ, నాగార్జున, గెద్ద జ్యోతి, బూర్లు సూరిబాబు, బండె గంగాధర్, భవాని తదితరులు పాల్గొన్నారు.



## జగ్గంపేట జనసేనలో భారీ చేరికలు

**జగ్గంపేట ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** జగ్గంపేట మండలం సగరపేట గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు బుధవారం జనసేన పార్టీలో చేరారు. ఈ చేరికలు మండల ప్రధాన కార్యదర్శి గండికోట వీరపాండు ఆధ్వర్యంలో జరిగాయి. వీరిలో పంచాయతీ వార్డు మెంబర్లు అయిన గాది పెద్ద అప్పన్న, గాది నాగరాజు లతో పాటు సుమారు 100 మంది ఉన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు వివరించడం జరిగిందన్నారు. పవన్ కళ్యాణ్ నీతి, నిజాయితీలతో కూడుకున్నటువంటి మంచి సామాజిక దృక్పదం ఉన్న వ్యక్తి అని, ఆయనను ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటేనే మన రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు వివరించారు. నూతనంగా జనసేన పార్టీలో చేరినవారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం సగరపేట గ్రామ ప్రజలు ఏర్పాటు చేసిన జనసేన పార్టీ జెండా స్థూపం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, సగరపేట గ్రామ ప్రజలు, అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధికి మండల పరిషత్ నిధులు

**పి. గన్నవరం ఫిబ్రవరి 8 ( ప్రభాతవార్త)** మండలంలోని గ్రామాల అభివృద్ధికి మండల పరిషత్ నిధులను కేటాయిస్తున్నట్లు ఎంపీపీ అంబటి భూలక్ష్మి అన్నారు. ఈ మేరకు ముంగండ గ్రామంలో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణానికి ఎంపీపీ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పెచ్చెటి వెర్రియ్యా, మాజీ సర్పంచ్ నేలపూడి దుర్గారావు, మాజీ ఎంపిటిసి పిండి వరద రాజు, స్థానిక నాయకులు కుసుమ చిన్న, పితాని రాంబాబు, బొడ్డు సతీశ్, సరెళ్ళ గణపతి, నందెపు తాత, జల్లూరి గుప్త, భావన శ్రీను, పల్లయ్య పాల్గొన్నారు.

## పొలాలు సాగునీరు క్రంబద్దీకరణ కై కలెక్టరు కు ఎమ్మెల్సీ ఐ వి లేఖ

**ఉప్పలగుప్తం ' ఫిబ్రవరి 08 ప్రభాతవార్త.** ఉప్పలగుప్తం మండలం శివారు ప్రాంతాలు పేరాయి చెరువు, ఆదిలక్ష్మి పురం ఏరియాలోని పొలాలు సాగునీరు అందక రైతులు పంటల దిగుబడి తగ్గి తీవ్రంగా నష్ట పోతున్నారని ఉమ్మడి గోదావరి జిల్లాల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వర రావు ఆవేదన వ్యక్తం చేస్తూ, ఈ విషయం పై డా.భిఅర్ అంభేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టరు కు లేఖ రాస్తూ , కలెక్టరు వెంటనే స్పందించి రైతులు నష్టపోకుండా పొలాలకు సాగునీరు అందే విధంగా శాశ్వత పరిష్కారం చర్యలు చేపట్టాలని కోరుతూనే,చే డామ్ లను పెద్దూరు కామరాజు 'పేట వైపు' పెద్దూరు కొత్త చెరువు వద్ద, మధుర 'పేట'బడుగు వాని 'పేట' పేరాయి చెరువు' ముని పల్లి' వద్ద డామ్ లను ఏర్పాటు ' మెయిన్ కాలువ రిపేరు తదితరఅంశాలపై లేఖ రాయడం జరిగింది,



## ఆనందోత్సాహాలతో హజరత్ అలీ గంధోత్సవం

**మామిడికుదురు.ఫిబ్రవరి08 ప్రభాతవార్త.**
ముస్లిం మతస్థుల ఆరాధ్యదైవం మొట్ట మొదటి ఇమాం అయిన హజరత్ అలీ గంధోత్సవాన్ని నగరం,మామిడికుదురు గ్రామాలలోని ముస్లిం సోదరులు బుధవారం ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈసందర్భంగా మామిడికుదురు లోని బార్గాహే ఖంరే బనీహాషిం పంజా నుండి గంధాన్ని తీసి శిరస్సుపై పెట్టుకుని బాజాలతో ఊరేగిస్తూ నగరంలోని పన్జేషా వరకు తీసుకుని వెళ్లారు. అక్కడ ప్రత్యేక ప్రార్థనలు చేసి వచ్చిన భక్తులందరికీ ప్రసాదాలను పంచారు. ఈకార్యక్రమంలో సయ్యద్ రూహి, అబ్బాస్ అలి, కిశ్వర్ అబ్బాస్ కాజరాని,నన్నేషా హుస్సేన్, మీర్జా ఖాదం హుస్సేన్, షరీఫ్ హుస్సేన్, మీర్ హాసన్ మాషద్ది,సజ్జాద్ హుస్సేన్, ఖంరే అబ్బాస్, బర్కత్ హుస్సేన్, అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల పేద విద్యార్థులకు విదేశీ విద్య పథకాన్ని అందించాలి



**రావులపాలెం, ఫిబ్రవరి 08 (ప్రభాతవార్త) :**
రాష్ట్ర ప్రభుత్వం విదేశీ విద్య పథకాన్ని అల్పాదయ వర్గాలైన ఎస్సీ, బీసీ ,ఎస్టీ వర్గాలతో పాటు కాపుల్లోని అల్పాదాయ వర్గాలకు ఈ పథకాన్ని వర్తింపజేయాలని కోరుతూ బుధవారం రావులపాలెం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గుత్తుల పట్టాభిరామారావు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వం నిబంధనల ప్రకారం విదేశీ విద్య పథకం క్రింద 2014-2019 మధ్య 4,923 మంది లబ్ధిదారులకు రూ. 364..98 కోట్ల రూపాయలు అందించిందని, ప్రస్తుత ప్రభుత్వం 213 మందికి రూ. 19 కోట్లు మాత్రమే ఇచ్చిందని వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వం ఇకనైనా బలహీన వర్గాల విద్యార్థుల్ని దృష్టిలో పెట్టుకుని పథకాన్ని అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సత్యాల శ్రీనివాసరావు, టిడిపి నాయకులు జక్కంపూడి వెంకటస్వామి, సయ్యపురాజు రామకృష్ణంరాజు, కేతా శ్రీను, మాసాబత్తుల ఆనందరావు, ముత్యాల బాబ్జి, సతీష్ రాజు, కాసు రెడ్డి, యల్లమిల్లి జగన్మోహన్ రావు, కోట వెంకటేశ్వరరావు, బొంతు రాంబాబు, పెచ్చెట్టి చిన్నారావు, వెలగల శ్రీనివాస్ రెడ్డి, , కరుటూరి రవి, రహమతుల్లా, కోట రమణి దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## చేసిన సేవలే గుర్తింపును తీసుకొస్తాయి

**- వైసీపీ నేత చిర్ల రామచంద్రారెడ్డి**
**- ఉత్తమ సర్పంచ్ మోహనరావుకు సత్కారం**



**రావులపాలెం, ఫిబ్రవరి 08 (ప్రభాతవార్త) :**
గ్రామానికి అందిస్తున్న సేవలకుగాను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉత్తమ సర్పంచ్ గా ఎంపికై అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, అమలాపురం ఎం.పి చింతా అనురాధ చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన సబ్బితి మోహనరావు ను బుధవారం గోపాలపురం పంచాయితీ కార్యాలయం వద్ద పంచాయితీ, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైయస్సార్ సిపి నాయకులు చిర్ల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ అనే గర్వం లేకుండా మోహనరావు ఒక సేవకుడిలా గ్రామ అభివృద్ధి కోసం పనిచేస్తున్నారని కొనియాడారు, చేసిన సేవలే గుర్తింపును తీసుకొస్తాయని పేర్కొన్నారు. అనంతరం సర్పంచ్ మోహనరావును దుశ్శాలువాలతో, పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సత్కించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోహనరావు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ఎప్పటికప్పుడు సహకరిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. కుల, మత ,వర్గ తారతమ్యాలు లేకుండా మరింత బాధ్యతతో పాలక మండలి, పంచాయితీ సిబ్బంది సహకారంతో గ్రామస్థుల అవసరాలను గుర్తించి పనిచేస్తానన్నారు, ఈ కార్యక్రమంలో సెక్రెటరీ నిమ్మకాయల సాయిరాం, వైసిపి నేతలు బాబి, కాకి సువర్ణకుమార్, ఉప సర్పంచ్ మానే వినాయక రావు, ఎంపిటిసి పల్లి ఆశియ్య, పంచాయితీ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించండి : జ్యోతుల



**జగ్గంపేట ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**
సంక్షేమ పథకాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో గృహ సారదులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జ్యోతుల చంటిబాబు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ఇంటింటికి అందించేందుకే గృహ సారదులు నియమించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు ఆర్థికంగా ఆదుకోవాలని ముఖ్య ఉద్దేశంతో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నారని ఆయన అన్నారు. వాలంటీర్లు, గృహ సారధులు, సచివాలయం కన్వీనర్లు సమిష్టిగా పనిచేసి సంక్షేమ పథకాలకు అర్హులైన వారిని గుర్తించి వారికి లబ్ధి చేకూర్చే విధంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి ఒమ్మి రఘురాం, కిర్లంపూడి మండలం వైసిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జనసేన క్రియాశీల సభ్యత్వ నమోదు మూడో విడత కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**కార్యకర్తలే జనసేన కి పార్టీకి బలం.**



**మలికిపురం ఫిబ్రవరి 8 ప్రభాత వార్త :** మూడవ విడత క్రియాశీల సభ్యత్వ నమోదు విజయ వంతం గా పూర్తి చేయాలని జనసేన నాయకులు బుధవారం స్థానిక మలికిపురం లో ఏర్పాటు చేసిన సమావేశం లో తీర్మానించారు. ఐతే గతసారి చేసిన సబ్యత్వాలు కంటే ఎక్కువ చేయాలని ఈ సందర్భంగా నిర్ణయంచారు. అంతే కాకుండా పార్టీ సిద్ధాంతాలను సభ్యత్వాలతో పటు ప్రజల లోకి తీసుకెళ్లని నిర్ణయంచారు .కార్యకర్తల భద్రత భరోసా భవిష్యత్తులను దృష్టిలో ఉంచుకొని పవన్ కళ్యాణ్ ఎంతో దూర దృష్టితో ఈ కార్యక్రమం తలపెట్టారని, కీలక సమయాల్లో తీసుకున్న క్రియాశీలక సభ్యత్వం జనసైనికుల కుటుంబాలకు అండగా ఉంటుందని.ఈ సందర్భం గా నాయకులు అన్నారు ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## భూ తగాదాలు లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యం : ఆర్డీవో ముక్కంటి



**అంబాజీపేట, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త..**
శతాబ్ద కాలంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి జగనన్న భూ రక్ష పథకం ఎంతో ఉపయోగపడుతుందని కొత్తపేట ఆర్డిఓ ఎం.ముక్కంటి అన్నారు. మండలంలోని ముక్కామలలో జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకంలో మంజూరైన సర్వే రాళ్లను బుధవారం పరిశీలించి సరిహద్దుల్లో పాతించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ముక్కంటి మాట్లాడుతూ కొత్తపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆలమూరు, రావులపాలెం, కొత్తపేట, అంబాజీపేట మండలాలలో భూ సర్వేస్ దాదాపు పూర్తి అయిందని ప్రభుత్వ, ప్రైవేటు గ్రామాల సరిహద్దుల్లో రాళ్లు పాతించిన అనంతరం భూ యజమానులకు భూ హక్కు పత్రాలను అందచేస్తామన్నారు.ఆర్థో రెక్టిఫైడ్ ఇమేజ్ (ఓఆర్ఎస్ఐ) మ్యాప్ ద్వారా క్షేత్ర స్థాయిలో భూ సర్వేను నిర్వహించామన్నారు. డివిజన్ లో పైలెట్ ప్రాజెక్ట్ గా జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్షను జిల్లాలో ఆలమూరు మండలం కల్వచర్లను పైలెట్ విలేజ్ గా ఎంపిక చేసుకుని సరిహద్దు సర్వే రాళ్లను అందించామన్నారు. అంబాజీపేట మండలంలో ముక్కామలలో 228 ఖాతాలకు గాను 800, పసుపల్లిలో 381 ఖాతాలకు గాను 1685 సర్వే సరిహద్దు రాళ్లను స్థలాల వారికి ఇచ్చామన్నారు. వక్కలంకలో సర్వే జరుగుతుందన్నారు. ఆలమూరు మండలం మడికిలో 3,180, బి.వి. లంకలో 3,277, చింతలూరులో 1,560, పినికేరులో 1,764, నర్సిపూడిలో 2,394. చొప్పెల్లలో భూహక్కు పత్రాలతో పాటు సరిహద్దు రాళ్లను పంపిణీ చేశామన్నారు. రావులపాలెం మండలంలో కొమరాజులంక, ఈతకోట, వెదిరేశ్వరం, ముమ్మిడివరప్పాడు, లక్ష్మీపోలవరం, కొత్తపేట మండలం అవిడి, కండ్రిగ గ్రామాలు వివిధ దశల్లో సర్వేల్లో ఉన్నాయన్నారు. త్వరలో ఈ గ్రామాలకు రాళ్ల పంపిణీ చేస్తామన్నారు. భూ వివాదాల పరిష్కారానికి ఈ భూ సర్వే ఉపకరిస్తుందన్నారు. నిర్దేశిత లక్ష్యాల మేరకు సకాలంలో రీ సర్వేను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. భూ రీ సర్వేకు రైతులు, భూ యజమానులు సహకరించి సరిహద్దులను చూసుకోవాలన్నారు. సరిహద్దుల సక్రమంగా ఉంటే సంబంధిత యజమానులకు ల్యాండ్ పార్శెల్ నెంబర్ (ఎల్.పి.నెం)ను ఇస్తామని, రాళ్లు పాతుకోవాలన్నారు. ఆర్డీవోతో పాటు ఇన్చార్జి తహసీల్దార్ రియాజ్ హుస్సేన్, ఆర్ఐ. ఎం.డి.ఇబ్రహీం, పంచాయతీ కార్యదర్శి వి. తాతాజీ, వీఆర్వోలు, భూ సర్వేయర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నిబంధనలను సరళతరం చేయాలి

**పి. గన్నవరం ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త)**
మండలంలో మండల పార్టీ మరియు టీఎన్ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ నక్కా సునీల్ రాజు ఆధ్వర్యంలో విదేశి విద్య పథకంలో ఎస్సి, ఎస్టీ, బీసీ,మైనారిటీ, కాపు వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మోసయ క్యూఎస్ 200 పేరుతో పథకం లబ్ధిదారులను కుదించడం - గత ప్రభుత్వం మాదిరిగా నిబంధనలను సరళతరం చెయ్యాలని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియచేయ్యాలంటూ కోరుతూ మండల రెవెన్యూ అధికారి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మండల పార్టీ ఉపాధ్యక్షులు కేదాసి చిన్నా రాష్ట్ర రైతు కార్యదర్శి సంసాని పెద్దిరాజు , రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మట్టపర్తి రామకృష్ ,రాష్ట్ర రైతు విభాగం ఉపాధ్యక్షులు ఆరుమిల్లి లాల్ బాబు , రాష్ట్ర మహిళా సోషల్ మీడియా కన్వీనర్ మద్దుల. అను రాజేశ్వరి , అమలాపురం పార్లమెంట్ మెయిన్ కమిటి కార్యదర్శి పడాల. వెంకటేశ్వర రావు, వైస్ ఎంపీపీ నెలపూడి దామోదర్ , మండల ప్రధాన కార్యదర్శి పెచ్చెట్టి. పెద్ద, పి. గన్నవరం గ్రామ శాఖ అధ్యక్షులు గుత్తుల. రామకృష్ణ , పి. గన్నవరం సర్పంచ్ బొండాడ. నాగమణి , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశరాజధానిలో గరగ నృత్యం

**దొంతి కుర్రు విద్యార్థి ప్రతిభ**



**కాట్రేనికోన ఫిబ్రవరి8ప్రభాతవార్త:**
కాట్రేనికొన మండల పరిధిలోని దొంతికుర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మల్లాడి లోవరాజు 9 వ తరగతి చదువుతూ గరగ నృత్యం నేర్చుకొన్నాడు రిపబ్లిక్ డే జనవరి 26 తేదిన మన దేశరాజధాని న్యూ ఢిల్లీలో జరిగిన ఆంధ్రప్రదేశ్ శకటము నందు గరగ నృత్య బృందంలో పాల్గొని తన ప్రతిభ కనబరిచాడు ప్రతిభ కలిగిన కళాకారుడు మల్లాడి లోవ రాజు ను పాఠశాల అవరణలో బుధవారం ప్రధానోపాధ్యాయులు వై చంద్ర శేఖర్,స్టాఫ్ సెక్రటరీ బి వి లక్ష్మన్ జీ ఉపాధ్యాయులు డి వి నారాయణ,వేణు గోపాల్, గోపాలకృష్ణ,వర్మ తదితరులు సన్మానం చేసి మెమొంటోను అంద జేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రుల పాల్గొన్నారు.





## జనసేన క్రియాశీల సభ్యుని కుటుంబానికి జనసేన పార్టీ భరోసా



**కోరుకొండ ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త)**
రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం గాదరాడ గ్రామనికి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు చీర్ల త్రిమూర్తులు గత కొన్ని నెలల క్రితం ప్రమాదవశాత్తు మరణించాడు. దానిపై స్పందించినజనసేన పార్టీ వ్యవస్థాపకులు కొణిదెల పవన్ కళ్యాణ్ అదేశాల మేరకుబుధవారం త్రిమూర్తులు కుటుంబానికిరాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మేడ గురుదత్ ప్రసాద్,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కందుల దుర్గేష్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా స్వరూపా దేవి,జిల్లా ప్రధాన కార్యదర్శి మైరెడ్డి గంగాధర్, చేతుల మీదుగా ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ వీర మహిళలు జనసైనికులు, జనసేన పార్టీలో సభ్యత్వ నమోదైన వారుఎవరైనా చిన్నపాటి ప్రమాదానికి గురైన వారి కుటుంబ భరోసా నిమిత్తం ఇన్సూరెన్స్ ద్వారా పవన్ కళ్యాణ్ ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని, ఎవరైనా చనిపోతే వారికి ఐదు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ద్వారా ఇప్పించడం జరుగుతుందన్నారు. దాన్లో భాగంగానే గాదరాడ గ్రామంలో ఇటీవల మృతి చెందిన చీరల త్రిమూర్తులు కుటుంబానికి 5 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును ఇవ్వడం జరిగిందన్నారు. కార్యకర్తకు ఎటువంటి అన్యాయం జరగకూడదని ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని పవన్ కళ్యాణ్ చేపట్టారని అన్నారు. జన సైనికుల కుటుంబాలకు ఏం జరిగినా జనసేన బాసటగా నిలుస్తామని అన్నారు. గడిచిన రెండు సంవత్సరాలుగా జనసేన పార్టీ తరపునుండి పవన్ కళ్యాణ్ సుమారు 6 కోట్ల రూపాయలు బాధిత కుటుంబాలకు అందజేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీఐటికోఆర్డినేటర్ వెంటపాటి రామకృష్ణ రాష్ట్ర కార్యవర్గం, జిల్లా కార్యవర్గం, నియోజకవర్గం నాయకులు, మండల అధ్యక్షులు,గ్రామ అధ్యక్షులు,జనసేన పార్టీ వీర మహిళలు, జన సైనికులు, పాల్గొని చీర్ల త్రిమూర్తులుభార్యకు చెక్కును అందజేసి ఆ కుటుంబానికి సంఘీభావం తెలియపరిచారు.

## ఎమ్మెల్యే చంటిబాబు మాటంటే.. మాటే..

**24 గంటల్లోపు సమస్య పరిష్కారానికి కృషి**
**తంటికొండ ఎస్సీ కాలనీలో 5 లక్షల రూపాయలతో తాగునీటి సౌకర్యం**
**దాసరి రమేష్, మైనర్ బాబు ల ఆధ్వర్యంలో**



**గోకవరం, ఫిబ్రవరి 8 ప్రభాత వార్త**
జగ్గంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు మాట ఇస్తే చేసి తీరుతారు అనే విషయం మరొక సారి రుజువు అయింది.. తాగునీటి సమస్య తన దృష్టికి వచ్చి 24 గంటలు కాకముందే సమస్య పరిష్కారానికి కృషి చేసారు..మంగళవారం గోకవరం వచ్చిన ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబుని తంటికొండ సంజీవయ్య నగర్ ప్రజలు కలిసి తాగునీటి సమస్యను ప్రస్తావించారు. తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. సుమారు 500 మంది నివాసం ఉండే కాలనీలో తాగునీటి సమస్య ఉందని చెప్పారు.. వెంటనే చర్యలు తీసుకున్నారు. బుధవారం ఉదయం జడ్పీటీసీ, సచివాలయాల కన్వీనర్ దాసరి రమేష్, వైస్ ఎంపీపీ మైనర్ బాబులు ఎస్సీ కాలనీని పరిశీలించారు. తాగునీరుకి ఇబ్బందులు పడుతున్న ప్రజలతో ప్రత్యేకంగా మాట్లాడారు. సుమారు అయిదు లక్షల రూపాయలతో3తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రణాళిక వేశారు. కొత్త బోరు కొట్టించి, దాని ద్వారా పంచాయితీ పైపులైన్లు కు నీటి కనెక్షన్లు ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం కొత్త బోరు కొట్టిస్తున్నట్లు దాసరి రమేష్ మైనర్ బాబు లు చెప్పారు. ప్రజా సమస్యలు పరిష్కారంలో వెంటనే చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే చంటిబాబు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ బదిరెడ్డి రాంబాబు, సర్పంచ్ అప్పన్న దొర, వైఎస్సార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అందరికీ అమ్మ రమాబాయి



**అమలాపురం, పిబ్రవరి 8,ప్రభాతవార్త**
రమాభాయి అంబేద్కర్126 జయంతి అమలాపురంలో ఘనంగా నిర్వహించారు.కోనసీమ జిల్లా ఏపి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు కె సత్తిబాబు మాట్లాడుతూ అమ్మ ఎవరికైనా అమ్మే కానీ రమాబాయమ్మ దేశం లో అందరికి అమ్మ అన్నారు. ఎందుకంటే తాము నమ్మిన సిద్ధాంతం కోసం అంతా తానై అంబేద్కర్ను ముందుకు నడిపించి న మహామనిషి అన్నారు. రమాబాయమ్మ బహు జనుల బ్రతుకులకు వెలుగులు అందించాలని జీవితాన్ని క్రొవొత్తు లాగా వెళుగులు చిందించారన్నారు.అంతటి త్యాగమూర్తి జన్మదినం నిర్వహించడం అదృష్టం గా భావిస్తున్నానని సిపిఐ నేత సత్తిబాబు అన్నారు.ఏపి మునిసిపల్ వర్కు యూనియన్ జిల్లా కార్యదర్శి నిమ్మకాయల శ్రీనివాసరావు అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎఐటియూసి జిల్లా కన్వీనర్ వాసంశెట్టి సత్తిరాజు, నియోజకవర్గ ఆద్యక్షులు ఊటాల వెంకటేష్,యూనియన్ నాయకులు మల్లారపు సత్యనారాయణ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి అధినేత చంద్రబాబు పర్యటన విజయవంతం చేయండి : బర్ల పిలుపు



**కోరుకొండ ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త)**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 15,16, 17 తేదీలలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పర్యటిస్తున్నట్లు టిడిపి బిసి నేత బర్ల బాబూరావు ఒక ప్రకటనలో తెలిపారు. 15వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు చంద్రబాబు మధురపూడి విమానాశ్రయానికి చేరుకుంటారన్నారు.రాజానగరం నియోజవర్గంలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనకు ఘనస్వాగతం పలకాలని బాబూరావు కోరారు. మధురపూడి నుండి చంద్రబాబు ర్యాలీగా బయల్దేరి గుమ్మల్లదొడ్డి చేరుకుంటారని, అక్కడ నుండి రోడ్ షో ద్వారా గోకవరం చేరుకుని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తారన్నారు. అనంతరం ఏజెన్సీ ప్రాంతాల నుండి వచ్చిన తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలను కొత్తపల్లి గ్రామంలో కలుసుకొని వారితో మాట్లాడిన అనంతరంమల్లిశాల మీదుగా రాజపూడి చేరుకుని అక్కడ నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రారంభిస్తారన్నారు. అనంతరం జగ్గంపేటలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసుకున్న ఎన్టీఆర్ కాంస్య విగ్రహం, స్మారక మందిరం, ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభించి అక్కడే బహిరంగ సభలో ప్రసంగిస్తారని తెలిపారు. అనంతరం జగ్గంపేటలో జ్యోతుల నవీన్ క్యాంప్ ఆఫీస్ వద్ద రాత్రి బస చేస్తారని తెలిపారు. మరుసటి రోజు 16వ తేదీన అక్కడ నుండి పెద్దాపురం నియోజకవర్గ పర్యటనకు బయలుదేరతారని తెలిపారు. 17వ తేదీన అనపర్తి నియోజకవర్గంలో పర్యటిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ప్రతి గ్రామం నుండి భారీగా జన సమీకరణ చేసి విజయవంతం చేయాలని బర్ల బాబూరావు కోరారు.

## ద్వారక తిరుమల బోర్డు మెంబర్ గా నియామకం....



**రాజానగరం ఫిబ్రవరి 8 (ప్రభాత వార్త)**
దేవస్థానం పాలకమండలి సభ్యురాలుగా రాజనగరం మండలం పాలచర్ల గ్రామానికి చెందిన జిల్లా ఆర్యవైశ్య సంఘం పొలిటికల్ కమిటీ చైర్మన్ నాళం రోశయ్య సతీమణి కృష్ణ వీరసుబ్బలక్ష్మి ద్వారక తిరుమల దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ గా నియమించారు

## పాడి రైతులకు పశుదాణా పంపిణీ

**చేసిన పరిపాలన అధికారి మునిస్వామి**



**యానాం ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానం లోని పాడి రైతులకు పశు వుల దాన పంపిణీ చేసిన ప్రాంతీయ పరిపాలన అధికారి మునుస్వామి. పాడి రైతులకు పశు సంరక్షణ, సంక్షేమ శాఖ ఆద్వర్యంలో పశువుల దాణాను బుదవారం ఆర్ఎఐ మునిస్వామి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుసంపదాభివృద్ధి కోసం, పశువులకు మెరుగైన వైద్యం అందించేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 75 శాతం రాయితీతో పశుదాణాను పంపిణీ చేస్తున్నట్లు ఆవిధంగా 186 మంది జనరల్ రైతులకు, 87 మంది ఎస్సీ రైతాంగానికి 150 కేజీల చొప్పున పశుదాణా బస్తాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యుడిసి బేగమ్, ఫీల్డ్ మెన్ గీదా పండు. పి సత్యనారాయణమ్మ, ఆర్ శ్రీను, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విశ్వవిద్యాలయ నిర్మాణానికి జేసీ స్థల పరిశీలన



**అల్లవరం, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త**
ఓడలరేవులో నిర్మించనున్న కేంద్రీయ విద్యాలయ నిర్మాణ స్థలాన్ని డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సంయుక్త కలెక్టర్ ధ్యాన్ చంద్ బుధవారం పరిశీలించారు. రూ.3.30 కోట్లుతో సేకరించనున్న 7.5 ఎకరాల స్థలంకు సంబందించి సంయుక్త కలెక్టర్ ఈపరిశీలన చేశారు. అనంతరం బోడసకుర్రు గ్రామ పరిధిలో నిర్మించిన టిడ్కో భవనాల సముదాయానికి సంబందించి డ్రెన్ల సమస్య ఉండడంతో డ్రెను నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు జిల్లా సంయుక్త కలెక్టర్. టిడ్కో భవనాల నుంచి డ్రైను నిర్మించి అక్కడి మురుగు నీరు కుమ్మరి కాలువ కౌశిక డ్రై ను లో కలిపే విధంగా నిర్మాణం చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో అల్లవరం తహసీల్దార్ ఎన్ఎస్ఎస్ ప్రసాద్, అమలాపురం మున్సిపల్ కమి షనర్ వి.అయ్యప్పనాయుడు, సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి, ఉప సర్పంచ్ అడపా వెంకటేశ్వరరావు, ఆర్ఐ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాబోయ్ ప్రెస్

(మొదటి పేజీ నుంచి)
సరైన పత్రాలు లేకపోవటం, కనీసం వాహన చోదకుడికి డ్రైవింగ్ లైసెన్సు కూడా లేకపోవటం వలనే ఇలా స్టిక్కర్ల ప్రదర్శనతో తిరుగుతున్నారనే సందేహం కల్గుతుంది.. తాజాగా ఒక ప్రముఖ చానల్ పేరును తన బైక్ పై వేసుకుని తిరుగుతున్నా ఒక నకిలీ విలేఖరిని పోలిసులు గుర్తించారు. దీంతో తక్షణమే స్పందించిన కాకినాడ జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు 'ప్రెస్' అని రాసి ఉన్న వాహనాలను తనిఖీ చేయవలసిందిగా సిబ్బందిని ఆదేశించారు.ఇలా తనిఖీ చేస్తున్నమనీ వాస్తవ జర్నలిస్టులైతే పర్వాలేదని, నకిలీలను గుర్తించటం కోసమే ఈ చర్యలనీ నిజమైన జర్నలిస్టులు సహకరించాలని పలు గ్రూప్లలో సైతం కాకినాడ ట్రాఫిక్ పోలీసులు సమాచారం అందించారు.. దీంతో నిజమైన జర్నలిస్టులు చాలా సంతోషం సైతం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఎస్పీ తీసుకున్న చర్యలను స్వాగతించారు..

**అసలు జర్నలిస్టులకు ప్రత్యేక అధికార ధర్వాలున్నాయా ..?**
వాస్తవంగా వార్తల సేకరణకు పలు ప్రదేశాల్లో విలేఖరులు సంచరిస్తుంటారు. ఆ క్రమంలో వారికి సమయం కూడా తక్కువ ఉండటం వార్తలు సేకరించి తమ సంస్థలకు త్వరగా పంపాలనే ఉద్దేశంతో ఉంటారు. వాహనం ఆపి తమ రికార్డు పరిశీలించేందుకు సమయం ఉండకపోవచ్చు దాంతో వారి బైక్ లేక కారు పైన ఉన్న స్టిక్కర్లు వారికి సహకరించవచ్చు అంతకు మించి విలేఖరులకు ప్రత్యేక అధికారాలంటూ ఏమి లేవనీ సీనియర్ జర్నలిస్టులు అభిప్రాయం.. అయితే ఇదే అనువుగా కొంతమంది తమ వాహనాలపై 'ప్రెస్' అని స్టిక్కర్లు వేసుకుని దర్జాగా తిరగటం విస్మయం కలిగిస్తుంది.

**అసాంఘిక శక్తుల కూడా ఉండవచ్చు..!!**
అయితే ఇలా 'ప్రెస్' అని రాసి ఉన్న వాహనాలను తనిఖీ చేయకపోవటం వలన ఒకొక్కసారి అసాంఘిక శక్తులు సైతం దీన్ని అనువుగా తీసుకునే ప్రమాదం ఉందని,అయితే నగరంలో చాలా మంది జర్నలిస్టులు పోలీసులకు పరిచయస్తులే అవుతారు కాబట్టి ప్రతీ వాహనం ఒక సారి తనిఖీ చేయటం వలన వచ్చే నష్టమేమి లేదని అలా చేయటం వలన సమాజ రక్షణలో తాము భాగస్వామ్యం అయ్యామన్నా సంతృప్తి సైతం జర్నలిస్టులకు ఉంటుందని సీనియర్ జర్నలిస్టుల అభిప్రాయం.. ఏది ఏమైనా సంఘ విద్రోహ శక్తులు, నియమ నిబంధనలను పాటించనీ వారు ఏవరైనా ఒకటేనని అలాంటి వారిపై చర్యలు తీసుకోవటం కూడా మంచిదేనని చాలామంది విలేఖర్ల అభిప్రాయం...

# భారత్ జోడో యాత్ర ప్రచార రథం ప్రారంభం

**అమలాపురం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గడియార స్తంభం సెంటర్ వద్ద భారత్ జోడో యాత్ర ప్రచార వాహనాన్ని కాంగ్రెస్ జెండా ఊపి కార్యకర్తలు ప్రారంభించారు.చేయి చేయి కలుపుదాం రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బల పరుద్దాం అనే నినాదంతో ఈప్రచార చేయనున్నారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జ్ అయితాబత్తుల సుభాషిణి,నిమ్మకాయల ప్రసాద్, దామిశెట్టి జయ, సుగ్గు ప్రసాద్,మెహబూబ్ షకీలా,అడపా మాచరరావు, తోపెల్ల సుబ్రహ్మణ్యం,సాధనాల చిన్నసత్యనారాయణ, రోక్కాల సత్యనారాయణ,అయితాబత్తుల కుమార్ సింగ్



తదితరులు పాల్గొన్నారు.

**10న డిసిసి ప్రమాణ స్వీకారం**

ఈనెల 10వతేదీన అమలాపురంలో కాంగ్రెస్ పార్టీ సమావేశం ఏర్పాటు చేసినట్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వంటెద్దు బాబి తెలిపారు. ఏఐసిసి మరియు పిసిసి పిలుపు మేరకు హత్ సే హత్ జోడో అభియాన్ చేయి చేయి కలుపుదాం రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరుద్దాం కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేసారు.అదే రోజు నూతన డిసిసి జిల్లా అధ్యక్షుడిగా కామన ప్రభాకర్ ప్రమాణ స్వీకార కార్యక్రమం ప్రెస్ క్లబ్ హాల్ లో జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి ఏపీసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు,ఏపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ),జంగా గౌతమ్ ఏపిసిసి కో ఆర్డినేటర్లు హాజరురవుతారన్నారు. ఇందులో ఇన్ చార్జ్ అయితాబత్తుల సుభాషిణి,పిసిసి డెలిగేట్స్ ముషిణి రామకృష్ణ,మాచవరపు శ్రీమన్నారాయణ, దోనిపాటి విజయలక్ష్మి,కుడుపూడి శ్రీను, పోలిశెట్టి హరిబాబు వున్నారు.

## బిజెపి మండల సమావేశం



**కాట్రేనికోన ఫిబ్రవరి8ప్రభాతవార్త:**

చెయ్యేరు అగ్రహారం గ్రామంలో బి.జె.పీమండల అధ్యక్షుడు మట్ట సూరిబాబు ఆధ్వర్యంలో మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మానేపల్లి అయ్యాజీ వేమ పాల్గొని కేంద్రము ప్రవేశపెట్టిన పథకాల కోసం వివరిస్తూ మండల స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు మాట్లాడుతూ మండలంలో శక్తి కేంద్రాలు బూత్ కమిటీలను బలోపేతం చేస్తూ కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు జిల్లా ఉపాధ్యక్షులు గొలకోటి వెంకటరెడ్డి మరియు గ్రంధి నానాజీలు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ ప్రతీ కార్యకర్త ప్రజల పక్షాన నిలవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొత్తలంక వెంకట నారాయణ సురేష్ మట్ట శివకుమార్ రేలంగి సత్తిబాబు మోకా నారాయణమూర్తి మట్ట సురేష్ పాలెపు రామకృష్ణ చెరుకు రాంబాబులు పాల్గొన్నారు

## దొంతికుర్రులో ఇదేంఖర్మ



**కాట్రేనికోన ఫిబ్రవరి8ప్రభాతవార్త:**

మర్లచెరువు, కోతులచెరువు గ్రామాలులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వ వైపల్యాలను, ప్రస్తుతం ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు ఇసుకపట్ల వెంకటేశ్వరరావు వెంట్రు సుధీర్, విత్తనాల వెంకటరమణ,కాశి నరేష్ యనమదల వెంకటరమణ, కడలి వెంకట సత్యనారాయణ, కొండేటి చినబాబు, గంగుమళ్ళ భద్రరావు, కాంద్రేగుల ప్రసాద్, మట్ట రమేష్, ఎలిపే వెంకటేశ్వరరావు, చెల్లి నడవపల్లి, గుబ్బల వెంకట సత్యనారాయణ, బొంతు నాగమానేశ్వరరావు,పెయ్యల రవికుమార్,అయితాబత్తుల బోసు, కాశి ప్రసాద్, కొప్పిశెట్టి రామకృష్ణ, తాడి బుల్లి కృష్ణ,జంగాశ్రీనివాస్, కంచర్ల కృష్ణ మోటే పల్లి చిన్న కముజు రాంబాబు కాశి సత్తాల ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిరంకుశ వైఖరి నశించాలి



**అయినవిల్లి, ఫిబ్రవరి 8 ( ప్రభాత వార్త ) :**

పేద విద్యార్థులకు విదేశీ విద్య దూరం చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ నిరంకుశ వైఖరి నశించాలంటూ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం ముక్తేశ్వరం సెంటర్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అయినవిల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ముక్తేశ్వరం సెంటర్లో బుధవారం నిరసన తెలియజేసారు.తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ర్యాలీగా నినాదాలు చేస్తూ వెళ్లి తహసీల్దార్ వారి కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా ఆపార్టీ నాయకులు మాట్లాడుతూ టిడిపి పాలనలో 4,923 మందికి రూ.364 కోట్లు ఆర్థిక సాయం అందించగా, జగన్ ప్రభుత్వంలో కేవలం 213 మందికి రూ. 19 కోట్లు మాత్రమే ఇచ్చిందని ఎద్దేవా చేసారు. పేద, బిసి, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల పట్ల జగన్ ప్రభుత్వం అనిచివేతకు పాల్పడుతుందని విమర్శించారు. రాబోయే ఎన్నికలలో సైకో ప్రభుత్వాన్ని గద్దె దించి, సైకిల్ ప్రభుత్వం వచ్చేలా అందరూ కృషిచేయాలని, తద్వారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మద్దాల సుబ్రహ్మణయేశ్వరావు, రాష్ట్ర హెచ్ ఆర్ డి సభ్యులు నేదునూరు వీర్రాజు, సర్పంచుల సమాఖ్య ఉపాధ్యక్షులు కాకర బాబ్జి, అధికార ప్రతినిధి బొబ్బా ప్రభాత్, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు మద్దాల రాజా, నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యులు మోత వెంకటేశ్వరావు, సానబోయిన శ్రీను, తెలుగురైతు వర్రే శ్రీను, లీగల్ సెల్ అధ్యక్షులు బడుగు జోగేష్, డాక్టర్ సెల్ అధ్యక్షులు గెల్లా అశోక్, మండల తెలుగు యువత అధ్యక్షులు మేడిశెట్టి అంజిబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు మోర్త సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిలో మునిగి వ్యక్తి మృతి



**ముమ్మిడివరం ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

స్నేహితులతో కలిసి గోదావరి స్నానానికి వెళ్లిన ఒక యువకుడు ప్రమాదవశాత్తు గోదావరిలో కొట్టుకుపోయి మృతి చెందాడు పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండలం గుమ్ములూరు కి చెందిన కారు బాలకృష్ణ 28 స్నేహితులతో కలిసి గేదెలంక ఉత్తర వాహిని లో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు గోదావరిలో కొట్టుకుపోయి మృతి చెందాడు ఈ ప్రమాదం సంబంధించి పూర్తి వివరాలు తెలియవలసి ఉంది ఈ మేరకు ముమ్మిడివరం ఎస్సై కే సురేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## వైభవంగా గణపతి ఆలయ 28వ వార్షికోత్సవ వేడుకలు



**అమలాపురం టౌన్ , ఫిబ్రవరి 08 ప్రభాతవార్త.**

స్థానిక గడియారం స్తంభం సెంటర్ లో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం 28 వ వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా పూజా కార్యాక్రమాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ పురోహితులు శ్రీ చంద్రమౌళి వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరుగుచున్న ఈ పూజ విధుల్లో దాత చిక్కాల సూర్యారావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా విఘ్నేశ్వరుని గో క్షీర, నవరస,నారికేళ జల అభిషేకం పూజ, పుణ్య వాచనం, మహా సంకల్పం, హోమాది కార్యక్రమాల వార్షిక మహోత్సవ వేడుకలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామి వారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## గుండెపోటుతో మామిడికుదురు ఎంఇఓ మృతి



**మామిడికుదురు.ఫిబ్రవరి08 ప్రభాతవార్త.**

మామిడికుదురు మండల విద్యా శాఖాధికారి కె.ప్రసాదరాజు(53)బుధవారం గుండెపోటుతో కాకినాడ ప్రైవేట్ ఆసుపత్రిలో మృతి చెందారు. మొగలికుదురు గ్రామానికి చెందిన ప్రసాదరాజు రాజోలు మండలం తాటిపాక లో నివాసం ఉంటున్నారు.ఆయనకు భార్య కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఆయన మృతికి రాజోలు,పి.గన్నవరం ఎమ్మెల్యేలు రాపాక వరప్రసాదరావు, కొండేటి చిట్టిబాబు లు సంతాపం వ్యక్తం చేశారు. జడ్పిటీసీ కశిరెడ్డి అంజిబాబు, ఎంపిపి కుసుమ వనజకుమారి, ఎంపిడిఓ కె. వెంకటేశ్వరరావు,డి.ఇ.ఓ.రవిసాగర్ సర్పంచ్ గౌస్ మొహిద్దీన్, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు తాటిపాక ఆయన స్వగృహానికి వెళ్ళి మృతదేహం పై పుష్ప గుచ్చాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు.

## మండల పరిషత్ సమావేశం



**సఖినేటిపల్లి, ఫిబ్రవరి 8,ప్రభాత వార్త:**

సఖినేటిపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం మండల అధ్యక్షుడు వీరా మల్లిఖార్జున రావు అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. గ్రామాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి, రైతులకు పంట నీరు అందించేందుకు, రానున్న వేసవిలో తాగునీరు ఇబ్బందులు లేకుండా తీసుకోవలసిన చర్యలు తదితర అంశాలపై సభ్యులు సమావేశంలో చర్చించారు. అనారోగ్యంతో మృతి చెందిన సఖినేటిపల్లి మాజీ ఇన్చార్జ్ ఎంఈఓ, మామిడికుదురు ఎంఈఓ ప్రసాద్ రాజు మృతికి సమావేశం సంతాపం వ్యక్తం చేసింది. ఈ సమావేశంలో సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు గొల్లమందల చిట్టిబాబు, వైస్ ఎంపీపీ చిన రాజా, ఎంపీడీఓ భీమారావు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు మండల అధికారులు పాల్గొన్నారు.

## ఎంఈఓ ప్రసాద్ రాజు మృతికి సంతాపం



**సఖినేటిపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాత వార్త:**

సఖినేటిపల్లి మండల మాజీ ఇన్చార్జ్ ఎంఈఓ, ప్రస్తుత మామిడికుదురు మండలం ఎమ్ ఈ ఓ ప్రసాద రాజు అనారోగ్యంతో మృతి చెందడంతో మండలంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు,మండల విద్యాశాఖాధికారి నల్లి మనోహరం ఆధ్వర్యంలో ఎంఈఓ ప్రసాదు రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ నల్లి మనోహరం మాట్లాడుతూ ప్రసాద్ రాజు విధినిర్వహణలో చిత్తశుద్ధితో పనిచేశారని,ఇంకా సర్వీస్ మిగిలి ఉండగా అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు నల్లి విశ్వనాథం,ఎస్ టి యు నాయకులు వినోద్,సత్యనారాయణ, పిఆర్టియు నాయకులు శేఖర్, కార్యాలయ సిబ్బంది కరుణ, రాజబాబు, ప్రశాంత్, సీఆర్పీలు పాల్గొన్నారు.

## రహదారుల అభివృద్ధికి కృషి

### జడ్పీటీసీ సంపత రావు.

**ఉప్పలగుప్తం, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త.**

ఉప్పలగుప్తం మండలం లోని గ్రామాల రహదారుల అభివృద్ధికి జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో జడ్పిటిసి సభ్యులుగా గడ్డం సంపత రావు రహదారులు అభివృద్ధికి కృషి చేస్తున్నానని చెప్పారు. 31 లక్షల రూపాయలతో రహదారులు నిర్మాణం చేయడం జరిగిందని ఆయన చెప్పారు. అలాగే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నవరత్న పథకాల ద్వారా ప్రజలకి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని చెప్పారు.

## పేద విద్యార్థులకు విదేశీ విద్యను దూరం చేస్తోన్న వైసీపీ ప్రభుత్వం..

### పేద విద్యార్థులకు విదేశీ విద్యను పునరుద్ధరించాలని టీడీపీ డిమాండ్..

**అంబాజీపేట, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త..**

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడి దాదాపు మూడున్నరేళ్ళ కాలంలో విదేశాలలో చదువుకునేందుకు 213 మంది పేద విద్యార్థులకు రూ.19 కోట్లు నిధులు విడుదల చేసి రూ.20 కోట్లతో ప్రచార మాధ్యమాల్లో ప్రకటనలు ఇచ్చిందని, ప్రకటనలకు ఎక్కువ... పథకానికి తక్కువ కేటాయించి వైసిపి ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని మండల తెలుగుదేశం పార్టీ విమర్శించింది. పేద విద్యార్థులకు విదేశీ విద్యను పునరుద్ధరించాలని డిమాండ్ చేసింది. పేద విద్యార్థులకు సంబంధించిన విదేశీ విద్య వివరాలతో కూడిన వినతిపత్రాన్ని అంబాజీపేట డిప్యూటీ తహశీల్దారు పి. నాగపద్మకు బుధవారం అందజేసారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా



అధికార ప్రతినిధి దాసరి వీర వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ సంపన్న వర్గాలతో సమానంగా బడుగు, బలహీన వర్గాల్లోనూ ప్రతిభావంతులున్నారని, వారందరికీ విదేశాలలో చదువుకునే హక్కు కల్పించడమే లక్ష్యంగా అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఐదేళ్ళ పాలనాకాలంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల్లోని 4,923 పేద విద్యార్థులు విదేశాలలో చదువుకునేందుకు రూ.10 లక్షలు చొప్పున రూ.364 కోట్లు ఆర్థికసాయం అందించిందన్నారు.. విదేశీ విద్య పథకాన్ని అటకెక్కించడంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు, ప్రతిపక్ష పార్టీలు ఒత్తిడి చేయడంతో జగనన్న విదేశీ విద్యా దీవెన పేరుతో పునరుద్ధరిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.200 క్యూఎస్ ర్యాకింగ్స్ విధానాన్ని రద్దుచేసి అర్హులైన ప్రతి పేద విద్యార్థికి విదేశీ విద్యను అందించాలని దాసరి డిమాండ్ చేశారు. టిడిపి మండల శాఖ ప్రధాన కార్యదర్శి గూడాల ఫణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పుల్లేటికుర్రు సర్పంచి జల్లి బాలరాజు ఎంపీటీసీ సభ్యుడు పబ్బినీడి రాంబాబు, బొంతు పెదబాబు, అరిగెల బలరామమూర్తి, రవణ%శీ% రాము, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, పల్ల శ్రీనివాసరావు, గోడా సత్యనారాయణ, గంగుమళ్ల వీరభద్రరావు,దొమ్మేటి శ్యామ్, మంద రాజేష్, ఆకుల సూరిబాబు, నేదునూరి వెంకటరమణబాబులు పాల్గొన్నారు.

## బావజీపేట శ్మశాన వాటిక 4 లక్షల నిధులు మంజూరు

**గోకవరం ఫిబ్రవరి 8 ప్రభాత వార్త**

గోకవరం మండలం బావజీపేట గ్రామ ప్రజలకు స్మశాన వాటిక లేక గత కొంతకాలం నుండి గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు ఈ విషయం తెలుసుకున్న జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబ



ఆదేశాల మేరకు బావజీపేట గ్రామానికి స్మశాన వాటికకు మండల పరిషత్ నిధుల నుంచి 4 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగినది బుధవారంనాడు స్లాబ్ వేసిన స్మశాన వాటిక పనులను ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు సర్పంచ్ నాగ విష్ణు ఎంపీటీసీ అప్పారావు సెక్రటరీ ఉప సర్పంచ్ వైసిపి నాయకులు స్మశాన వాటిక పనులను పరీక్షించారు.

## విదేశీ విద్య పథకంలో లబ్ధిదారులను కుదించడం తగదు

**మామిడికుదురు.ఫిబ్రవరి08 ప్రభాతవార్త.**

విదేశీ విద్య పథకంలో లబ్ధిదారులను కుదించడం తగదని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈసందర్భంగా బుధవారం మామిడికుదురు సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సిహెచ్.నాగలక్ష్మమ్మ కు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు,పి.గన్నవరం నియోజకవర్గ ఇంచార్జ్ గంటి హరీష్ మాధుర్ పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ విదేశీ విద్య పథకంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ,కాపు వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం



మోసం చేస్తోందన్నారు.క్యూఎస్ 200 పేరుతో పథకం లబ్ధిదారులను కుదించడం పేద ప్రజలకు మోసం చేయడమే అన్నారు.గత ప్రభుత్వ హయాంలో సజావుగా సాగిన ఈ పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం నీరుగారుస్తోందన్నారు. ప్రభుత్వం ఇకనైనా కళ్ళు తెరచి ఈ ఏడాది బడ్జెట్ లో విదేశీ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్, కార్యదర్శి వర్ధినేని వెంకట రామయ్య, చుట్టుగుల్ల కిషోర్,ఈలి శ్రీనివాస్,యు.శ్రీ రామారావు, మద్దాల వెంకటేశ్వరరావు,యర్రంశెట్టి తాత బుజ్జి,కంచి విశ్వనాధం, వాసంశెట్టి వెంకట్రావు, పెచ్చెట్టి భాస్కరరావు,సాపే కాశీ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు పర్యవేక్షించిన ఎడిసి

### - చెత్తను డ్రైన్లలో వేయొద్దని ప్రజలకు సూచన

**కాకినాడ సిటీ, ఫిబ్రవరి 8,(ప్రభాతవార్త)**

నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు బుధవారం పారిశుద్ధ్య పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. జగన్నాధపురం 20వ డివిజన్ పరిధిలోని మేకల కబేళా వెనుక ప్రాంతం, పోర్ట్ ఏరియాల్లో పర్యటించారు. డి- సిల్టేషన్ పనులతో పాటు ఇంటింటికి చెత్త సేకరణను ఆరా తీశారు. తడి-పొడి చెత్తను వేరువేరుగా విభజించి ఇస్తున్నారో లేదో పరిశీలించారు. కొన్నిచోట్ల చెత్తను డ్రైనేజీలలో వేస్తున్న విషయాన్ని గుర్తించారు. ఈ సందర్భంగా ఏడిసి నాగ నరసింహారావు మాట్లాడుతూ చెత్తను డ్రైనేజీలలో వేయడం వల్ల మురికి నీటిపారుదలకు ఆటంకంగా మారి, పారిశుద్ధ్య నిర్వహణకు తీవ్ర అవరోధంగా ఉంటుందన్నారు. దీనివల్ల దోమలు పెరిగి, ప్రజలు అనారోగ్యాల పాలయ్యే ప్రమాదం ఉందన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది ఇంటింటికి వచ్చి చెత్త సేకరిస్తున్నప్పుడు ఇలా రోడ్లపైన, డ్రైన్లలోనూ వేయడం ఏమిటని ప్రశ్నించారు. ఇకపై అలా చేయవద్దని సూచించారు. చెత్తను రోడ్లపైన, డ్రైన్లలోను వేసే వారిపై జరిమానా విధిస్తామని స్పష్టం



చేశారు. ప్రజలు కూడా పారిశుద్ధ్య సిబ్బందికి సహకరించాలని కోరారు. నగరపాలక సంస్థ తరఫున ఎన్ని పాలనా సంస్కరణలు చేపట్టిన ప్రజల సహకారం లేకపోతే ప్రయోజనం ఉండదన్నారు. ఈ విషయంలో సచివాలయ ఉద్యోగులు శానిటరీ సెక్రటరీలు, మేస్త్రీలు ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ రెడ్డి,సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## బడుగు బలహీన వర్గాల విద్యార్థులు విదేశాలలో చదువుకోకూడదా..?

### మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు

**మల్కిపురం ఫిబ్రవరి 8 ప్రభాత వార్త :** బడుగు బలహీన వర్గాల విద్యార్థినీ విద్యార్థులకు విదేశాలలో చదువుకునే అవకాశం లేకుండా వైస్సార్సీపీ ప్రభుత్వం చేసిందని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. మల్కిపురం లో బడుగు, బలహీన వర్గాలు, మరియు మైనార్టీ ల ఆధ్వర్యంలో జరిగిన నిరాశన కార్యక్రమంలో ముందుగా చొప్పల వారి గ్రూపు నందు డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అంబెడ్కర్ గారి చేతికి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలియజేసినారు. అనంతరం మల్కిపురం మండల తహశీల్దార్ వారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ గత తెలుగుదేశ ప్రభుత్వ ప్రోత్సాహం తో బడుగు బలహీన వర్గాల విద్యార్థులతో బాటు, కాపు విద్యార్థులను ప్రోత్సహించి విదేశాలకు పంపిస్తే ఈ దుర్మార్గపు వైస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విదేశాలలో ఉన్న విద్యార్థులను మోసాగించి వారికి ఇచ్చే ఆర్థిక



ప్రోత్సాహకాలను నిలిపివేసి వారి జీవితాలను సర్వనాశనం చేసిందన్నారు. వారి విద్య అర్ధాంతరంగా నిలిచిపోవడంతో వారి భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లిపోయిందన్నారు. అధికారంలోకి వచ్చిన సుమారు నాలుగు సంవత్సరాలు గా బడుగు బలహీన వర్గాల విద్యార్థుల మీద లేని ప్రేమ ఇప్పుడు అరకొర నిధులతో దొంగ ప్రేమను కురిపిస్తున్నారని ఇది ముమ్మాటికీ బడుగు బలహీన వర్గాల వ్యతిరేక ప్రభుత్వం అన్నారు. ఈ వైస్సార్సీపీ ప్రభుత్వాన్ని శాశ్వితంగా ఇంటికి పంపించే బాధ్యత బడుగు బలహీన వర్గాలదే అన్నారు. ఈ కార్యక్రమంలో గొణిపాటి రాజు, రాపాక నవరత్నం, బందెల పద్మ, తాడి సత్యనారాయణ, ఎంపీపీ కేతా శ్రీనివాస్, జంపన సత్యనారాయణ రాజు, మహ్మద్ భాషా, రాపాక ఆనందకుమార్, ఓగూరి సూరిబాబు, తాడి సురేష్, జిల్లెళ్ల బాబూ ప్రసాద్, పిండి సత్యనారాయణ, చిక్కా నాగేశ్వరరావు, అల్లూరి వెంకట రామగాజు,బొక్కా గోవింద్, అల్లూరి శరత్ రాజు, తాడి రాము, కొల్లాబత్తుల గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# 'ఉత్తమ శకట' రూపశిల్పి ఆమె..



దేశరక్షణలో నారీశక్తిని చాటే ఆ శకటాన్ని రూపొందించడమే కాదు.. ముందుండీ నడిపించారామె. ఇటీవల ఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ప్రజాదరణ పొందిన 'ఉత్తమ శకటం'గా ప్రశంసలందుకొన్న దీని రూపకర్త.. జయశంకర్ భూపాలపల్లి జిల్లాల కాటారంలో 58వ బెటాలియన్‌లో సిఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కోమల్‌ప్రీత్‌కౌర్. తన చిన్ననాటి కలని నిజం చేసుకున్న వైనాన్ని తెలుసుకుందాం.

నేను పుట్టి పెరిగిందంతా హరియాణాలోని రతియా పట్టణంలో నాన్న కళాశాల ప్రిన్సిపల్. అమ్మ లెక్చరర్. ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులే. నేను, తమ్ముడు ఇదే మా కుటుంబం. చిన్నప్పుడు గణతంత్ర వేడుకల్లో వివిధ సాయుధ బలగాలు చేసే విన్యాసాలు, మార్చ్‌లని టివిలో చాలా ఇష్టంగా చూసేదాన్ని. ఆ జ్ఞాపకాలు నాలో బలంగా నాటుకుపోయాయి. కిరణ్‌బేడీ స్ఫూర్తితో యూనిఫాం సర్వీసులో చేరాలని చిన్నప్పుడే నిర్ణయించుకున్నా.

**అమ్మానాన్నల ప్రోత్సాహంతో.....** ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్‌లో ఎంటెక్ చేశా. అయినా కేంద్ర సాయుధ సిఆర్పీఎఫ్‌లో చేరాలన్న కల మాత్రం అలానే ఉండేది. సాధారణంగా ఏ కుటుంబంలోనైనా ఇలాంటి సవాళ్లతో కూడుకున్న వృత్తిలోకి ఆడపిల్లల్ని పంపించడానికి ఆలోచిస్తారు. కానీ మా అమ్మానాన్న మాత్రం నన్ను ప్రోత్సహించారు. నా లక్ష్యాన్ని తెలుసుకొని వెన్నుతట్టారు. యూపిఎస్సీ నిర్వహించిన పరీక్షలో మొదటిసారి విఫలమయ్యా. అయినా పట్టుదలతో మరోసారి ప్రయత్నించి విజయం సాధించా. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారంలో 58వ బెటాలియన్‌లో అసిస్టెంట్ కమాండెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాను.

**గొప్ప అనుభూతి...** ఈసారి గణతంత్ర వేడుకలు నారీశక్తిని ప్రతిబింబించేలా జరిగాయి. కేంద్ర హోంమంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో తొలిసారిగా సిఆర్‌పిఎఫ్ తరఫున మహిళలతో మార్చ్, శకటాల ప్రదర్శన చేపట్టాం. సాయుధ బలగాల్లో మహిళలు మగవారితో సమానంతా రాణించగలరనే ఉద్దేశంతో 'సిఆర్‌పిఎఫ్‌లో నారీశక్తి' అనే ఇతివృతంతో శకట ప్రదర్శన నిర్వహిచాం. దీనికి నాయకత్వం వహించడం, దేశాధినేతల ముందు ప్రదర్శన చేయడం మరిచిపోలేని అనుభూతి కలిగించింది.

**సామాజిక సేవలో....** ఆడవారు ఏ వృత్తిలోనైనా రాణించగలరు. వారి లక్ష్యాలను చేరుకొనేలా తల్లిదండ్రులు ప్రోత్సహిస్తే చాలు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు. నా వంతు కృషిగా విద్యార్థులు, మహిళలు వారి కళ్లమీద వారే నిలబడేలా ఆత్మ సైర్యాన్ని నింపుతున్నా. వీలైనప్పుడల్లా పాఠశాల, కళాశాలల్లో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నా. ఈ నెల 26 నుంచి 28 వరకూ గణతంత్ర దినోత్సవాల్లో పాల్గొన్న శకటాలకు.. మైగవ్ ఇన్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. నచ్చిన శకటానికి ఓటు వేసే అవకాశం కల్పించారు. అలా ఈ పోటీల్లో సిఆర్ఫీఎఫ్ నారీశక్తి అత్యంత ప్రజాదరణ కలిగిన ఉత్తమ శకటంగా మొదటి స్థానంలో నిలిచి అందరి ప్రశంసలు అందుకుంది.





## నల్ల నువ్వులు ....

- నల్ల నువ్వులతో లడ్డూలు తయారుచేసుకోవడం, వీటిని సలాడ్స్‌లో గార్నిష్ కోసం వాడడం, బ్రెడ్-స్మూతీస్-సూప్స్ తయారీలో భాగం చేయడం. ఇలా నల్ల నువ్వులకు ఎన్నో రకాలుగా వాడచ్చు.
- రోజూ 2. గ్రాముల చొప్పున వీటిని తీసుకోవడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుందని కొన్ని అధ్యయనాల్లో వెల్లడైంది.
- ఇక ఇందులో ఉండే కొన్ని సమ్మేళనాలు క్యాన్సర్, గుండె జబ్బులు.. వంటి సమస్యలు దరిచేరకుండా కాపాడతాయి.
- నల్ల నువ్వుల్లో విటమిన్'బి', జింక్, మెగ్నీషియం, కాపర్, అన్‌శ్యాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి బాలింతల్లో పాల ఉత్పత్తిని పెంచుతాయి.
- ఎండ వల్ల చర్మ ఆరోగ్యం దెబ్బతినకుండా ఉండాలన్నా, జుట్టు ఒత్తుగా పెరగాలన్నా నల్ల నువ్వుల్ని ఆహారంలో చేర్చుకోవడంతోపాటు దీంతో తయారుచేసిన నూనెను కూడా ఉపయోగించడం మంచిదంటున్నారు నిపుణులు. ❑

# వీటి వల్ల ప్రయోజనాలెన్నో!

నలుపు, నీలం.. మొదలైన రంగుల్లో ఉండే కొన్ని పదార్థాలను బ్లాక్ ఫుడ్స్‌గా చెప్పుకోవడం తెలిసిందే. ఆంథోసయనిన్స్ అనే పిగ్మెంట్లు వీటిలో అధికంగా ఉంటాయట. వీటిలో ఉండే పోషకాలు రోగనిరోధక శక్తిని పెంపొందించి వివిధ అనారోగ్యాల నుంచి రక్షణ కల్పిస్తాయి. నల్ల ద్రాక్ష, నల్ల నువ్వులు కూడా ఇదే కోవకు చెందుతాయి. ఈ క్రమంలో వీటి వల్ల కలిగే కొన్ని ప్రయోజనాల గురించి తెలుసుకుందాం...



## నల్ల ద్రాక్ష......

పుల్లపుల్లగా-తియ్యతియ్యగా ఎంతో రుచిగా ఉండే నల్ల ద్రాక్ష పండ్లలో ఎన్నో పోషకాలు నిండి ఉన్నాయంటున్నారు నిపుణులు.

- ఇవి కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.
- కొవ్వులు కూడా చాలా తక్కువగా ఉండడం వల్ల బరువు తగ్గాలనుకునే వారు, గుండె జబ్బులున్నవారు వీటిని తీసుకోవచ్చు.
- వీటిని నేరుగానైనా తినవచ్చు. సలాడ్స్, స్మూతీస్, జామ్స్, రూపంలోనైనా ఆహారంలో చేర్చుకోవచ్చు.









# అందానికి మీనాకారి !

మీనూ అంటే పర్షియన్ భాషలో స్వర్గం అని అర్థం. మీనాకారి అంటే నేరుగా స్వర్గం నుంచి దిగివచ్చిన అందం అని అర్థం. నీలిరంగుని ప్రత్యేక పద్ధతిలో నగలపై అద్దే ఈ కళ మొగలుల ద్వారా ప్రాచుర్యంలోకి రావడంతో.. మొగల్ మీనాకారి అయ్యింది. ప్రస్తుతం ఈ మొగల్‌మీనాకారి పనితనంతో చేసిన గాజులు, నగలు ట్రెండుగా మారాయి. చూడముచ్చటైన అందాలతో అమ్మాయిల మనసు దోచుకుంటున్నాయి.















# దుమ్ముతో తిప్పలా?

పండగ వేళల్లో, వేడుకలప్పుడు ఇల్లంతా మెరిసేలా చేస్తాం. అసలే దుమ్ముతో పని! తుమ్ములు, దగ్గు.. అలర్జీల సమస్యలా? ఈ చిట్కాలను పాటించేయండి.

- గోరువెచ్చని నీటిలో తేనె కలిపి, రోజుకు రెండు మూడు సార్లు తాగండి. ఉపశమనం దొరుకుతుంది. దుమ్ము కాస్త లోపలికి వెళ్లిందంటే తుమ్ములు మొదలవుతాయి కొందరిలో! నిమ్మ, సిట్రస్ ఫలాలను ఎక్కువగా తీసుకోండి. వీటిల్లోని విటమిన్ సి అలర్జీలను దూరం చేస్తుంది. ఇన్ఫ్లమేషన్‌ను తగ్గించి సమస్యను అదుపులోకి తెస్తుంది. గుమ్మడిలో పుష్కలంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు దగ్గు నుంచి ఉపశమనమిస్తాయి.
- పుదీనా ఆకులతో టీ చేసుకొని రోజులో మూడుసార్లు తాగండి. ఇందులో పంచదారకు బదులుగా బెల్లం లేదా తేనె వేసుకోవాలి. కాస్త నిమ్మరసమూ చేర్చుకుంటే రుచి బాగుంటుంది. పుదీనాలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ, మెతాల్ గుణాలు తుమ్ములు, ముక్కు దురద వంటివి తగ్గిస్తాయి దుమ్ము కారణంగా వచ్చే తుమ్ములు, ముక్కు కారడాన్నీ తగ్గిస్తాయి.
- యూకలిప్టస్ ఆయిల్‌లో యాంటీ మైక్రోబియల్ గుణాలుంటాయి. ఇది తుమ్ములనే కాదు.. ఆగకుండా వచ్చే దగ్గు నుంచీ ఉపశమనం కలిగిస్తుంది. అర స్పూను కొబ్బరి నూనెలో 3,4 చుక్కల యూకలిప్టస్ ఆయిల్ కలిపి గొంతు, గుండె మీద రాస్తే సరి. వేడి నీటిలో కొన్ని చుక్కలు వేసి,



ఆవిరి పీల్చినా ఉపశమనం ఉంటుంది.

- అలర్జీ లక్షణాలు కనిపించినప్పుడు ఆహారంలో ఎక్కువ మొత్తంలో నెయ్యిని చేర్చుకోండి. దీనిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కూడా సమస్యను తగ్గిస్తాయట. అయితే కళ్లు తిరగడం, గుండెల్లో నొప్పిలా అనిపించడం, విపరీతమైన కళ్ల మంట వంటివి ఉంటే మాత్రం వైద్యులను సంప్రదించడం తప్పనిసరి. ❑

**చెలి చిట్కా**

శ్వాస సంబంధ సమస్యలకు పుదీనా చక్కటి ఔషధంలా పనిచేస్తుంది. జలుబూ, గొంతునొప్పి లాంటి వాటిని వెంటనే తగ్గిస్తుంది. ఒక గిన్నెలో వేడినీటిని తీసుకుని దాంట్లో కొన్ని చుక్కల పుదీనా నూనె వేసి ఆవిరి పట్టు కున్నా ఉపశమనం లభిస్తుంది. ❑

## పంచరతన్ హల్వా ..



కావలసినవి : ఖర్జూరాలు : 20, ఎండుద్రాక్ష : పావు కప్పు, బెల్లంతురుము : అరకప్పు, పంచదార : పావుకప్పు, బాదం, జీడిపప్పు: 2 టీస్పూన్లు

**తయారు చేసే విధానం :**

- ఖర్జూరాల్లో గింజలు తీసి ఓ బాణలిలో వేయాలి. అందులోనే ఎండుద్రాక్ష కూడా వేసి అవి మునిగేవరకూ నీళ్లు పోసి మెత్తగా అయ్యేవరకూ ఉడికించి దించాలి.
- మిక్సిలో బాదం, జీడిపప్పు వేసి కాస్త గరుకుగా ఉండేలా పొడి చేయాలి. ఇప్పుడు దీన్ని విడిగా తీసి ఉంచాలి. అదే మిక్సిలోచల్లారిన ఖర్జూరాలూ ఎండుద్రాక్ష వేసి మెత్తగా రుబ్బాలి. తరువాత బాదం, జీడిపప్పు పొడ కూడ వేసి ఓ సారి తిప్పి తీయాలి.
- బాణలిలో బెల్లం, పంచదార వేసి అవి మునిగేవరకూ నీళ్లు పోసి గరిటెతో తిప్పుతూ చిక్కని ఉండ పాకం వచ్చేవరకూ ఉడికించాలి. ఇప్పుడు అందులో కిబ్బరి, రుబ్బిన ఖర్జూర మిశ్రమం వేసి, నెయ్యి కూడా వేసి బాగా తిప్పుతూ ఉడికించాలి. మిశ్రమం దగ్గరగా బాగా చిక్క బడ్డాక గసగసాలు చల్లాలి. ఇప్పుడు దీన్ని మరో సారి కలిపి నెయ్యి రాసిన ప్లేటులో వేసి ఆరాక ముక్కలుగా కోయాలి. ❑

# భగవంతుడే గొప్ప !

ఆధ్యాత్మికం

సాయిబాబా ఇతరులతో సంభాషిస్తూ ఫిబ్రవరి 20(1912)న 'భగవంతుడే అందరి కంటే గొప్పవాడు' అన్నారు పదే పదే. సాయిబాబాయే మరొకసారి 'ఎవరైతే గురువు యొక్క మహిమను, గొప్పతనమును గ్రహించెదరో, ఎవరైతే గురువుని హరిహర బ్రహ్మల (త్రిమూర్తుల) అవతారమని గ్రహించెదరో వారే ధన్యులు' అంటారు. గురువు ఎప్పుడూ తాను భగవంతుని కంటే అధికుడనని చెప్పడు. సాయి అనేక దివ్య లీలలను ప్రదర్శించినా అవన్నీ తన గురు ప్రసాదమని, భగవంతుని కృపే అన్నారు గాని తన గొప్ప తనమని ఎనాడూ చెప్పలేదు. అన్ని మతాలలోను అంతే. ఒక ఉదాహరణ : ఫరీదుద్దీన్ గంజ్ శక్కర్ గురువు కుతుబుద్దీన్ భక్తియార్ కాకి. గురూజీ ఒకసారి ఫరీద్ గృహానికి వచ్చేవాడు. ఆ గురువుకి నిద్ర లేవగానే వేడి నీటితో కాలకృత్యాలు తీర్చుకోవటం అలవాటు ఫరీద్ ఆ ఏర్పాట్లు చేస్తాడు. ఆ రోజు రాత్రి వాన కురుస్తోంది. కటిక చీకటి కమ్మేసింది. ఎక్కడా దీపమే లేదు, ఫరీద్ గృహంలో నిప్పులేదు. తెల్ల వారగానే గురువుకి వేడి నీరు ఎలా సరఫరా చేసేది? వాన తగ్గగానే నిప్పుకోసం వేట మొదలెట్టాడు.



దూరంగా మిణుకు, మిణుకు మంటు ఒక దీపం కనిపించింది. ఆ ఇంటికి వెళ్లి తలుపు తట్టగానే ఒకామె తలుపు తీసి 'ఇది వేశ్యాగృహం. ఎందుకు వచ్చారు'? అన్నది. అతడు కారణం చెప్పాడు. 'అయితే అందుకు ఖరీదు చెల్లించాలి' అంది ఆమె. నా దగ్గర డబ్బులు లేవు అన్నాడు అతను. నీకు నిప్పు కావాలంటే నీ రెండు కళ్లల్లోని ఒక కంటి గుడ్డు కావాలి అంది. అతను వెంటనే కత్తితో తన కంటి గడ్డును తీసి ఇచ్చి ఆమె ఇచ్చిన నిప్పుతో ఇంటికి వెళ్లాడు. తెల్లవారుతోంది గురువు గారికి వేడి నీటిని సిద్ధం చేసాడు. 'కంటికి ఆ కట్టేమిటి' అని ప్రశ్నించాడు గురువు గారు. 'ఏదో మంటగా ఉండి నీరు కారుతోంది. అందుకే కట్టుకట్టాను అని సమాధాన మిచ్చాడు శిష్యుడు. అంతా బాగానే ఉన్నది. ఏది కట్టు విప్పు అది గురువు ఆదేశం. శిష్యుడు కట్టు విప్పాడు. పోయిన కన్ను స్థానంలో కన్ను వచ్చింది. ఆశ్చర్యపోయాడు శిష్యుడు. ఇది భక్తియార్ గురులీల. ఇప్పుడు వచ్చి కన్ను కొంచెం చిన్నగా ఉంటుంది. ఎందుకంటే దైవతో సమానంగా అత కన్ను ఇవ్వకూడదు గదా! అన్నాడు. అదిదైవానికి గురువు ఇచ్చే గౌరవం.

- యం.పి.సాయినాథ్

# ఆమెలో భయాన్ని పోగొట్టండి..

వ్యధ



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్ర:** మా అమ్మాయికి 18 ఏళ్ళు. మాది పల్లెటూరు. మాకు ఒక్కతే అమ్మాయి. అపురూపంగా పెంచాం. అమ్మాయి పట్టణానికి వెళ్లి చదువుకోవాలంటే భయపడుతున్నది. కొద్ది ఆలస్యంగా ఇటీవల ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ చేర్పించాం. అక్కడ హాస్టల్లో పెట్టాం. అయితే ఆమె హాస్టల్లో ఉండనని ఏడుస్తోంది. అమ్మను వదిలి ఉండలేనని, పట్టణంలో ఒక ఇల్లు తీసుకుని అమ్మ తోడుగా ఉంటే చదువుకుంటానని చెపుతున్నది. లేదంటే ఇంటికి వచ్చి పొరుగూరులో ఉన్న కాలేజీలో చదువుతానని మొండికేస్తోంది. ఆమె పట్టణంలో చేరిన గ్రూపు మా పొరుగూరి కాలేజీలో లేదు. పైగా ఇక్కడ అరకొరవసతులు, చాలీచాలని లెక్చరర్లతో కాలేజీ జరిగీ జరగకుండా ఉంది. మేము కూలి పనులు చేసి జీవనం సాగిస్తుంటాం. పట్టణంలో బాడుగ ఇల్లు తీసుకుని బిడ్డను చదివించే స్థోమత లేదు. ప్రభుత్వ కాలేజి దానికి అనుబంధంగా ఉన్న హాస్టల్ అయితే ఖర్చు లేకుండా చదివించవచ్చు. బాగా చదువుకుని ఉద్యోగం వస్తే ఆమె జీవితం బాగుపడుతుందని ఆశపడుతున్నాం. అయితే తాను హాస్టల్లో ఉండి చదువుకోలేనని ఏడుస్తోంది. కాలేజీ పేరుఎత్తితే ఏడుస్తున్నది. చేతులు చల్లబడిపోతున్నాయి. ఆకలి మందగించి అన్నం తినడం కూడా తగ్గించి వేసింది. ఒక్కోసారి గుండెదడ వస్తోంది. ఆమె మొండితనం చూసి విసిగిపోయిన మా ఆయన రోజు కొట్టి భయపెట్టి కాలేజీకి పంపించాలని చూస్తున్నాడు. పదెనిమిది ఏళ్ళ వయస్సు వచ్చిన అమ్మాయికి ఈ భయం ఏమిటో అర్థం కావడం లేదు. చిన్న పిల్లలను కొట్టి భయపెట్టి స్కూలుకు పంపడం చూశాం కాని ఇలా వయసుకు వచ్చిన పిల్లలను భయపెట్టి కాలేజికి పంపడం ఎక్కడా చూడలేదు. ఇంతకు మా అమ్మాయిని ఒప్పించి కాలేజీకి పంపడం సాధ్యవుతుందా లేదా అన్నది అర్థం కావడం లేదు. మాకు తెలిసిన వారిని అడిగితే సైకాలజిస్టుకు చూపిస్తే మంచిదన్నారు. సైకాలజిస్టు అయితే హిప్నాటిజం ద్వారా అమ్మాయిని మారుస్తారని చెప్పారు. అది నిజమేనా లేక ఇంకేదైనా మార్గం ఉందా? చెప్పగలరు. - ఒక సోదరి, నెల్లూరు.

**జవాబు:** అమ్మా మీ అమ్మాయి తీవ్రమైన భయం, ఆందోళనకు గురవుతున్నదని అర్థమవుతున్నది. ఈ భయాందోళనలు చిన్న వయసుల్లోనే కాదు యువత, వృద్ధుల్లో కూడా ఉంటుంది. ఆలోచనల దృక్పథంలో లోపం పరిస్థితులను బట్టి సర్దుకోలేకపోవడం, చాలా సున్నితమైన స్వభావం హార్మోన్ల అసమతుల్యత లాంటి పలు అంశాలు దీనికి కారణం. సాధారణంగా ఒక మోస్తరు భయాందోళనలు వివేకం కల్పిస్తే తగ్గిపోతాయి. కొందరిని అనునయించి, వివరించి, ప్రోత్సహించి, ఆత్మవిశ్వాసం కల్పించి మార్చవచ్చు. అయితే కొద్దిగా ఎక్కువగా ఉన్నప్పుడు కౌన్సెలింగ్ పద్ధతుల ద్వారా తగ్గించవచ్చు. ఆ వ్యక్తి భయం ఆందోళనకు గల కారణాలను అడిగి తెలుసుకుని పూర్తిగా విశ్లేషించాలి. వాటికి అనుగుణంగా వివేకం కల్పిస్తే ధైర్యం వస్తుంది. దీనినే కాగ్నెటివ్ బిహేవియర్ థెరపి అంటారు. అలాగే సిస్టెమాటిక్ డిసెన్సిటైజేషన్ పద్ధతి ద్వారా వారిలో తట్టుకునే శక్తిని పెంచవచ్చు. అంటే కొద్దికొద్దిగా సమస్యకు లేదా భయానికి దగ్గర చేయడం అన్నమాట. దీని ప్రకారం మీ అమ్మాయిని నెమ్మది నెమ్మదిగా కాలేజికి హాస్టల్‌కు అలవాటు చేయడం ఆమె అమ్మను వదిలి ఉండలేనంటున్నందున, ప్రిన్సిపాల్, వార్డెన్ అనుమతి తీసుకుని కొద్దిరోజులు తల్లిని హాస్టల్‌లో ఉంచడం ద్వారా భయాన్ని తగ్గించవచ్చు. నెమ్మదిగా అలవాటు అయిన తరువాత ఆమెను హాస్టల్లో ఉంచేసి తల్లి ఇంటికి వెళ్లవచ్చు. ఈ దశలో ఆమె తరగతిలోని సహ విద్యార్థులు, హాస్టల్లో కలిసి ఉండే వారితో స్నేహం పెంపొందించడం చాలా అవసరం. వారితో సాన్నిహిత్యం పెంపొందితే ఒంటరి తనం నుంచి బయట పడుతుంది. ఆమెలో బిడియం, సంకోచం, సిగ్గు లాంటివి ఉంటే వాటి నుంచి బయట పడే మార్గాలు నేర్పాలి. స్వీయ హిప్నాటిజం, విజవలైజేషన్ పద్ధతుల ద్వారా కూడ మానసిక స్థైర్యాన్ని పెంపొందించవచ్చు. అలాగే ఎక్ఫోజర్‌థెరఫి. ఆపరెంట్ బిహేవియర్ టెక్నిక్స్ ఉపయోగించి భయం, ఆందోళనను దూరం చేయవచ్చు. ఇవన్నీ శాస్త్రీయ, సాంకేతిక పద్ధతులు కావడం వల్ల అనుభవం ఉన్న సైకాలజిస్టుల ద్వారా ఆచరింపజేయడం మంచిది. ఇక కుటుంబ సభ్యులు కూడ ఈ సమస్య పట్ల అవగాహన పెంచుకుని జాగ్రత్తలు పాటించాలి. అనవసరంగా నిందించడం మంచిది కాదు. భయానికి మరో భయం విరుగుడు అనుకుని కొట్టి భయపెడితే సమస్య మరింత జడిలమయ్యే ప్రమాదం ఉంది. ఆమె భయాన్ని, అందుకు గల కారణాలను శ్రద్ధగా విని అర్థం చేసుకోవాలి. ఆమె బాధలు పూర్తిగా చెప్పుకోనివ్వాలి. ఆదరించి, ప్రోత్సహించి ధైర్యం చెప్పాలి. దీనితోపాటు ఆమెకు ఇష్టమైన పనులు, వ్యాపకాలు, అభిరుచులు తెలుసుకుని అందులో సమయం గడిపేలా చేయాలి. దీని ద్వారా సమస్య నుంచి కొంత ఉపశమనం చేయాలి. అలాగే ఒత్తిడి నిర్వహణా పద్ధతులను నేర్పిస్తే తట్టుకునే శక్తి పెరుగుతుంది. యోగ, ధ్యానం లాంటివి ఆచరించడం వల్ల కూడ మంచి ప్రయోజనం ఉంటుంది. కాగా ఆమెలో లక్ష్యం నిర్దేశించి, ఆ లక్ష్య సాధన పట దృష్టి నిలిపేలా చేస్తే మనసు డైవర్ట్ అవుతుంది. అలాగే ఆమె చదువులో ఏదైనా సమస్యలు ఉన్నాయా, హాస్టల్ రూములో ఉన్నవారివల్ల ఏమైన ఇబ్బందులు ఉన్నాయా అన్నది కూడ తెలుసుకుని పరిష్కరించాలి. సమస్య మరీ తీవ్రంగా ఉంటే మాత్రం సైకియాట్రిస్టును కలిసి చికిత్స చేయిస్తే మంచిది. ❑



# చేనేతల జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు కృషి:

## ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి

**మంగళగిరి, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆశయసాధనకు అనుగుణంగా రాష్ట్రంలోచేనేతల జీవనప్రమాణాలు పెంపొందించేందుకు కృషిచేస్తానని ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి స్పష్టంచేశారు.మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని ఎర్రబాలెం వద్ద గల ఆప్కో డిఎంఓ కార్యాలయం,ఆప్కో



గోదామును బుధవారం సాయంత్రం ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా గోదాములోని వస్త్ర నిల్వలను పరిశీలించారు.వస్త్రాల నాణ్యతను స్వయంగా పరిశీలించి,ఎళ్ళ తరబడి చీరలు,ఇతర వస్త్రాలు ఎందుకు నిల్ల ఉన్నాయని అధికారులను ప్రశ్నించారు.విలువైన చేనేత వస్త్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని,గోదామును పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.అనంతరం లివరీ గోదామును పరిశీలించి స్టాకు వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం చిరంజీవి విలేకర్లతో మాట్లాడుతూ చేనేత కళాకారులు నేసిన వస్త్రాలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించి,కార్మికులకు నిరంతర ఉపాధి అందించడమే లక్ష్యంగా ఆప్కో ఆవిర్భవించిందన్నారు.సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో చేనేత కార్మికుల జీవన స్థితిగతులను స్వయంగా చూచి చలించిపోయి చేనేతకు పూర్వవైభవం తీసుకురావాలనే తలంపుతో నేత కార్మికుల సంక్షేమానికి పాటుపడుతున్నారని చెప్పారు.దేశంలో ఏప్రభుత్వము చేయని విధంగా నవరత్నాల పథకంలో మిగతా వర్గాల కంటే ఎక్కువగా చేనేత కార్మికులకు అత్యధికంగా నేతన్ననేస్తం పేరిట ప్రతి సంవత్సరం రూ.24వేలు చొప్పున ఆర్థికసాయం అందిస్తున్నారని తెలిపారు.సీఎం ఆశయాలకు అనుగుణంగా ఆప్కో ద్వారా చేనేత కార్మికులకు నిరంతర ఉపాధి కల్పించడంతోపాటు వారి జీవన స్థితిగతులను మెరుగు పరిచేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తానన్నారు. ప్రైవేటు వ్యాపారులకు ధీటుగా ఆప్కో షోరూంలను అభివృద్ధిచేసి, వినియోగదారులకు నాణ్యమైన, మన్నికతో కూడిన వస్త్రాలను అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆధునికతను అంది పుచ్చుకుంటూ మగ్గంపై నూతన డిజైన్లు ఆవిష్కరించే విధంగా చేనేత కార్మికులకు అవగాహన కల్పిస్తామన్నారు. నేత కళాకారులకు నిరంతర ఉపాది కల్పించేందుకు భారతీయ సంస్కృతిలో భాగమైన చేనేత వస్త్రా లను ప్రతిఒక్కరూ ధరించాలని చైర్మన్ చిరంజీవి విజ్ఞప్తిచేశారు. కార్య క్రమంలో ఆప్కో డిఎంఓ ఉమాశంకరరావు,లివరీ మార్కెటింగ్ ఆఫీసర్ నాగేశ్వరరావు,గోదాము ఇన్‌చార్జీ దామర్ల వెంకటేశ్వర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షోభంలో వ్యవసాయ రంగం

## రియల్ ఎస్టేట్ వ్యాపారానికి సహకార రంగ స్థలాలు - రైతుకు ఉరితాడు కానున్న వ్యవసాయ మీటర్లు - కృష్ణాపురంలో రైతులతో నారా లోకేష్

**చిత్తూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందని జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి



నారా లోకేష్ ధ్వజమెత్తారు. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం నారా లోకేష్ చిత్తూరు రూరల్ మండలంలో రైతులతో ముఖా ముః కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారా లోకేష్ రైతులతో మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో చిత్తూరులోని రెండు సహకార సంస్థలు మూతపడ్డాయని ఆరోపించారు. సిఎంగా చంద్రబాబునాయుడు వున్న సమయంలో చిత్తూరు చక్కెర ఫ్యాక్టరీలో చెరకు క్రషింగ్ జరిగేదని అయితే ఇప్పుడు మూసివేశారన్నారు. అలాగే చిత్తూరు డైరీ సైతం ఇదే పరిస్థితి ఎదుర్కొంటుందన్నారు. చిత్తూరు జిల్లాలో పాడి, చెరకు రైతుల సంక్షేమం కోసం తెలుగుదేశం ప్రభుత్వం వారి లబ్ధి కోసం పలు పథకాలను అమలు చేసిందన్నారు. ప్రస్తుతం మూత పడిన సహకార సంస్థల స్థలాలు విలువైనవి కావడంతో ఆ స్థలాలను సిఎం వైఎస్ జగన్ బినామీలు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి కోట్లు దండుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. చిత్తూరు సహకార చక్కెర ఫ్యాక్టరీలో బైప్రొడక్ట్స్ ఉత్పత్తి చేస్తే లాభాల బాట పడుతుందన్నారు. ప్రపంచంలో ఏ దేశంలోనైనా వ్యవసాయం లాభసాటి కాదనే విషయం తెలుసు అన్నారు. వ్యవసాయ రంగంపై ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీలతోనే రైతులకు కొంత లబ్ధి జరుగుతుందన్నారు. అయితే ఇక్కడ సిఎం వైఎస్ జగన్ రైతులకు సబ్సీడీలను ఇవ్వకుండా మోసం చేస్తున్నా రన్నారు. అలాగే వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించి రైతులు ఉరి వేసుకొనేలా సిఎం వైఎస్ జగన్ చేస్తున్నాడని ఆరోపించారు. గతంలో ఒక గ్యాస్ సిలెండర్ 250 రూపాయలు వుండేదని ప్రస్తుతం ఒక సిలెండర్ ధర 1,150 రూపాయలకు చేరిందన్నారు. సబ్సిడీలను రద్దు చేస్తే రేపు వ్యవసాయ మీటర్ల పరిస్థితి సైతం ఇలాగే వుంటుందని ఆయన ధ్వజమెత్తారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జిల్లాకు సాగు, మంచినీరు సరఫరా చేయడానికి పలు ప్రాజెక్టులు మంజూరు చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం మంజూరు చేసిన హంద్రీ-నీవా ప్రాజెక్టు పనులు చేపట్టడం లేదని ఆయన ఆరోపించారు. ఈ ప్రభుత్వానికి వ్యవసాయం, రైతులు అంటే గిట్టదన్నారు. చంద్రబాబునాయుడు వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించి రైతుకు న్యాయం చేశారన్నారు. రైతుకు సబ్సిడీ ఇచ్చే పథకాలకు ప్రస్తుత ప్రభుత్వం పంగనామాలు పెట్టిందన్నారు. డ్రిప్ ఇరిగేషన్‌ను ఈ ప్రభుత్వం చంపేసిందని, రైతులకు సబ్సిడీలో పరికరాలు అందించడం లేదని ధ్వజమెత్తారు. సిఎం వైఎస్ జగన్ పాదయాత్రలో రైతుల కష్టాలను తెలుసుకొని పరిష్కరించకపోగా ప్రస్తుతం రైతుకు కొత్త కష్టాలు తెచ్చిపెడుతున్నారని ఆరోపించారు. సిఎం వైఎస్ జగన్ పాదయాత్రలో ప్రతి పంటకు గిట్టుబాటు ధర, ప్రతి నియోజకవర్గంలో భూసార పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పారని అయితే ఇప్పటి వరకు ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. రైతు ఆత్మహత్యలో రాష్ట్రం దేశంలో మూడవ స్థానంలో వుందన్నారు. సిఎం వైఎస్ జగన్ అనుసరిస్తున్న వ్యవసాయ వ్యతిరేక విధానాలతోనే రైతులు ఆత్మహత్య చేసుకొంటున్నారన్నారు. పంటకు గిట్టుబాటు ధర లభించనపుడు ప్రభుత్వం కొంత, ఫ్యాక్టరీలు కొంత ఇచ్చి రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. అయితే ప్రస్తుతం ఇటు ప్రభుత్వం, అటు ప్రైవేటు ఫ్యాక్టరీలు ఏ ఒక్కటి రైతులను పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, జిల్లా పార్టీ అధ్యక్షుడు పులివర్తినాని, మాజీ మేయర్ కఠారి హేమలత, జిల్లా దేశం ఉపాధ్యక్షుడు కాజూరు బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్, జిల్లా దేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# 'హత్య'తో ఉలిక్కిపడ్డ 'డోన్'

## దారుణహత్యకు గురైన కొచ్చెర్వు లద్దగిరి శ్రీను

### స్కూటర్‌పై వెళుతుండగా దారి కాచి హత్య - చిగురమాను సమీపంలో దారుణ ఘటన - పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ

**డోన్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** -దాదాపు కొన్ని నెలల తరబడి రక్తపు మరకల మాటలుకూడా వినపడని డోన్ మండలం బుధవారం మధ్యాహ్నం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. డోన్-ప్యాపిలి మండలాల సరిహద్దు ప్రాంతంలోని చిగురమాను-బావిపల్లి గ్రామాలమధ్యన దారుణ హత్య జరిగిందన్న వార్త డోన్, ప్యాపిలి ప్రాంతాల్లో క్షణాల్లో దావానలంలా వ్యాపించింది. రెండు మండలాల్లోనూ లద్దగిరి శ్రీనుగా పేరుగాంచిన డోన్ మండలం కొచ్చెర్వు గ్రామానికి చెందిన శ్రీనివాసులు (50) దారుణహత్యకు గురయ్యారు. స్కూటర్‌పై వెల్తున్న శ్రీనివాసులును ప్రత్యర్థులు దారికాచి వెంబడించి పిడి బాకులతో పొడిచి అత్యంత దారుణంగా హత్యచేసారు. కత్తులు, పిడిబాకులతో పొడవడంతో తీవ్రంగా గాయపడ్డ శ్రీను స్కూటర్‌కు ఆనుకునే రోడ్డుపైనే ప్రాణాలను వదిలారు. కొచ్చెర్వు శ్రీనును హత్యచేసారన్న విషయం తెలిసిన వెంటనే సమీప గ్రామాల ప్రజలు ఘటనా స్థలానికి పెద్దఎత్తున తరలివచ్చారు. కొచ్చెర్వు నుంచి కుటుంబసభ్యులు, పోలీసులు సైతం తరలివచ్చి డోన్ ప్రభుత్వ వైద్యశాలకు పోస్టుమార్టం నిమిత్తం తీసుకవచ్చారు. లద్దగిరి శ్రీను గత మూడు దశాబ్దాలుగా మైనింగ్ వ్యాపారం ఈ ప్రాంతంలో చేస్తుంటారు. మొదటినుంచికూడా హతుడు శ్రీను కోట్ల కుటుంబానికి అత్యంత సన్నిహితంగా ఉండేవాడు. హుటాహుటీన వచ్చిన కోట్ల సుజాతమ్మ: తమ కుటుంబానికి గత కొన్నేళ్లుగా సన్నిహితంగా ఉన్న శ్రీను హత్యకు గురయ్యాడన్న విషయం తెలిసిన వెంటనే మాజీ ఎంఎల్ఏ కోట్ల సుజాతమ్మ హుటాహుటీన డోన్‌వచ్చారు. వైద్యశాలలోని శ్రీను మృతదేహాన్ని పరిశీలించి



కుటుంబసభ్యులను పరామర్శించి భార్య, కుమారుడికి ధైర్యం చెప్పారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ ఎవరికైనా ఏదైనా కక్షలు, మనస్పర్థలు ఉంటే సామరస్య పూర్వకంగా మాట్లాడుకుని పరిష్కరించుకోవాలే తప్ప చంపుకోవడం అన్నది అనాగరికమన్నారు. డోన్ ప్రాంతం కక్షలు వీడి ప్రశాంతంగా ఉందని మళ్ళీ కక్షల, కుంపటిని రాజేయాలనుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. పోలీసులు తొందరలోనే హంతకులెవరో తేల్చి శిక్ష పడేట్లు చూడాలని ఆమె డిమాండ్‌చేసారు. సుజాతమ్మ వెంట డోన్ టిడిపి ఇన్‌చార్జి దర్మారం సుబ్బారెడ్డి, ఓబులాపురం శేషిరెడ్డి, ఓంప్రకాష్, ఖాజా తదితరులు ఉన్నారు.ఫిర్యాదులే ప్రాణం తీసాయా? ఇదిలావుండగా మైనింగ వ్యాపారం చేసే శ్రీనుకు ఇతర మైనింగ్ వ్యాపారులతోనూ, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతోనూ మనస్పర్థలు ఉండేదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతూన్నయి. ఇందుకు గల కారణం ఈ ప్రాంతంలోని మైనింగ్ వ్యాపారులపైనే కాకుండా ఇతర ప్రభుత్వ శాఖల అధికారులపైకూడా తరచుగా హతుడు శ్రీను ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసేవాడని తెలుస్తోంది. దీంతో పోలీసులు ఈ కోణంలో ధర్యాప్తు చేస్తున్నారు.

ఎవరిపైన అయినా ఫిర్యాదు చేయడంతో వారు తీవ్రంగా శ్రీనువల్ల నష్టపోయి ఈ దారుణానికి ఏమైనా ఒడిగట్టారా అన్న కోణంలో కూడా పోలీసులు ధర్యాప్తు చేస్తున్నారు.

ఏది ఏమైనా హత్య అన్న పదం వినపడకుండా ఉన్న డోన్ ప్రాంతంలో ఈ దారుణహత్య ఘటన ప్రజలందరికి ఒక్కసారిగా ఉలిక్కిపడేట్లు చేసింది.





# జిఒ నం1 లోకేష్ పాదయాత్రకు అడ్డుకాదు!

## - త్రికోణ రాజకీయ సమరంలో వైఎస్సార్సీదే గెలుపు
## -వైసిపి సోషల్ జస్టిస్ అడ్వైజర్ జూపూడి ప్రభాకర్‌రావు

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** యువగళం' పేరుతో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న పాదయాత్రకు జీఓ నెం:1 ఏ రకంగానూ అడ్డుకాదని వైసిపి పార్టీకి చెందిన సోషల్ జస్టిస్ అడ్వైజర్ జూపూడి ప్రభాకర్‌రావు అన్నారు.బుధవారం సాయంత్రం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాదయాత్ర ఎవరైనా చేసుకోవచ్చు.కానీ..జీఓ నెం:1 ప్రకారం బహిరంగ సభలు పెట్టకూడదు.ఈ నియమం ప్రతిపక్షాలకే కాదు తమ అధికార పార్టీకైనా వర్తిస్తుందని స్పష్టం చేశారు.ఎస్సీలకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగింది మాత్రం వైసిపి ప్రభుత్వంలోనేనన్నారు.గత టిడిపి ప్రభుత్వంలో తాను ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్న సమయంలో కొంతమేర ఎస్సీలకు లబ్ధి చేరూరిందని, అయితే ఒక్కో ప్రభుత్వంలో పాలసీలు ఒకలా ఉంటాయి.అంతేకానీ గత ప్రభుత్వ పాలసీలు ఈ ప్రభుత్వం కొనసాగించాలనే నియమం ఎక్కడా లేదన్నారు.ఎస్సీలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగటానికి సబ్ ప్లాన్‌ను 10 సం॥లు పొడిగించిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు.

గత టిడిపి పాలనలో ఎస్సీలకు జరిగిన లబ్ధి నామమాత్రమేనని,వైసిపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ఎస్సీలకు వివిధ రూపాల్లో 18 వేల కోట్ల రూ॥ల లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు.రాష్ట్రంలో త్రికోణ రాజకీయ సమరం జరుగుతోందన్నారు.ఇప్పుడు లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర చేస్తున్నారని,త్వరలో పవన్ వారాహి'తో మరో యాత్ర చేయబోతున్నారని,ఆ తరువాత చంద్రబాబునాయుడు మరో కార్యక్రమంతో ముందుకు రాబోతున్నారన్నారు.ఎవరెన్ని విన్యాసాలు చేసినా జగన్ అనే సింహం సింగిల్‌గానే వస్తుందన్నారు.2024 ఎన్నికల్లో టిడిపి,జనసేన,బిజెపిలు కలిసి వచ్చినా అంతిమంగా గెలిచి అధికారం చేపట్టబోయేది మాత్రం వైసిపినేనని జోస్యం చెప్పారు.ఈ సమావేశంలో ఎస్సీ సెల్ నాయకులు ఎంవిఎస్.మణి,తలారి రాజేంద్ర,ఎస్వీయూ పాలకమండలి సభ్యుడు మల్లారపు మధు,కుమార్,శ్రీనివాసులు,హరి, రాజశేఖర్,నవీన్,ముని,బాల,ప్రమీల,హేమ,తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ ఎడిటర్ ఎబికె ప్రసాద్‌కు రాజారామ్‌మోహన్‌రాయ్ పురస్కారం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి8:** జర్నలిజం రంగంలో అత్యుత్తమమైన సేవలు అందించినందుకు ప్రతిష్ఠాత్మకమైన రాజా రామ మోహన్‌రాయ్ అవార్డుకు డాక్టర్ ఏబికె ప్రసాద్‌ను ఎంపిక చేసినట్లు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఏబికెగా ప్రసిద్ధి చెందిన డాక్టర్ అన్నే భవానీ కోటేశ్వర ప్రసాద్ పాత్రికేయ రంగంలో 75 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగియున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వెలువడిన ప్రధాన పత్రికలకు సంపాదకులుగా పనిచేసిన అరుదైన గౌరవం వీరికి దక్కింది. 2004-09 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార భాష సంఘం అధ్యక్షులుగా కూడా ఏబికె పనిచేశారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్‌పర్సన్ జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయ్ నేతృత్వంలోని కమిటీ ఈ అవా ర్డును ప్రకటించింది. ఫిబ్రవరి 28న డిప్యూటీ స్పీకర్ హాల్, కాన్‌స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా,రఫీ మార్గ్, ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డు ప్రధానోత్సవం జరుగుతుంది.

# పర్యాటక శాఖ అభివృద్ధిపై మంత్రి రోజా సమీక్ష

**సచివాలయం. ఫిబ్రవరి 8. ప్రభాతవార్త.** రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధిపై ఆ శాఖ అధికారులతో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా బుధవారం సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రాజెక్టు వివరాల స్థితిగతులతో పాటు రాష్ట్రంలో వివిధ అనువైన పర్యాటక అభివృద్ధి స్థలాలపై అధికారులతో చర్చించారు. ప్రస్తుతం జరుగుతున్న పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుల టెండర్స్ స్థితిగతులను సమీక్షించారు. ప్రజా ప్రతినిదులు ఇచ్చిన ప్రతిపాదనలను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. దర్శనీయ ప్రదేశాల పర్యాటక అభివృద్ధిపై సమీక్షించి దానికి సంబంధించి సమస్య పరిష్కార మార్గాలను సూచించారు. పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుల టెండర్స్ స్థితిగతులను సమీక్షించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకం కింద రాష్ట్రం నుండి పంపిన ప్రతిపాదన వివరాలు, ఆమోదించిన ప్రాజెక్టుల వివరాలపై చర్చించారు. కేంద్ర ప్రభుత్వం దగ్గర నిలిచిన ప్రాజెక్టులను వెంటనే సంబంధించిన అధికారులతో చర్చించి ఆమోదించేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి అందర ం కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రజత భార్గవ, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కన్నబాబు, పర్యాటక అభివృద్ధి అథారిటీ డిప్యూటీ సిఈఓ రాముడు, పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ గోవిందరావు, భవాని ఐలాండ్ అభివృద్ధి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బలరాం రెడ్డి మరియు పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ జనరల్ మేనేజర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# రానున్నది హస్తం పాలనే - వైఎస్సార్సీ పని అయిపోయింది

## - ఆరు సూత్రాలతో అభివృద్ధి - గెలుపు గుర్రాలకే టిక్కెట్లు: కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి

**ముదిగుబ్బ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మీడియాచైర్మన్ తులసిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ నిషార్‌అహమ్మద్ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పార్టీ పని అయిపోయిందని, రానున్న రోజుల్లో జగన్ జైలుకు పోవడం ఖాయమని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు జగన్ ప్రభుత్వం పట్ల తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారన్నారు. జగన్ సర్కార్‌లో రాష్ట్రం అవినీతి, అరాచక, మద్యం, గంజాయి, జూదం, డ్రగ్ ఆంధ్రప్రదేశ్‌గా మారిపోయిందన్నారు. ల్యాండ్, శ్యాండ్, వైన్, బియ్యం, ఎర్రచందనం మాఫియాలు రాష్ట్రంలో రాజ్యమేలుతున్నాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వచ్చే రోజులు దగ్గరున్నాయన్నారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు అతిత్వరలోనే కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి రావాలని వైసిపిలోని నాయకులు స్వగృహ ప్రవేశం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు సూత్రాల కార్యక్రమం అమలు చేసి దేశాభివృద్ధికి పాటుపడతామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్పా గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందవన్న విషయం ప్రజలకు తెలుసన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుపేద కుటుంబాలకు నెలకు 6 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు. సంజీవని లాంటి ప్రత్యేకహోదా అమలుతో పాటు రాయలసీమకు ఉత్తరాంధ్రకు ప్రత్యేక తరహా



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తులసిరెడ్డి

అభివృద్ధి ప్యాకేజి అమలు చేస్తామన్నారు. వివేకా హత్య కేసులో సూత్ర, పాత్రదారులు ఎవరున్నారన్న విషయం ప్రజలందరికి తెలుసన్నారు. ఈ రోజు వివేకా సిబిఐ కేసును మన రాష్ట్రం నుండి పొరుగు రాష్ట్రానికి తరలించడం వైసిపి ప్రభుత్వానికి చెంప పెట్టులాంటిదన్నారు.

రాబోవు ఎన్నికల్లో గెలుపు గుర్రాలకే టికెట్లు కేటాయిస్తామని పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు ఆయన బదులిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఇన్‌చార్జ్ అశ్వర్థ, ముదిగుబ్బ మండల కన్వీనర్ నిషార్‌అహమ్మద్, నాయకులు శ్రీహరిప్రసాద్, రామకృష్ణ, అమర్‌నాథ్‌రెడ్డి, ప్రభాకర్, శివయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన యూనియన్ మౌన పోరాట దీక్ష

## - రైల్వే కార్మికులకు వరించిన పదోన్నతులు

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** గత కొంత కాలంగా అర్హత ఉండి కూడా ఎలాంటి పదోన్నతులకు నోచుకోకుండా అణిచివేతకు గురవుతున్న వివిధ విభాగాల్లో పనిచేస్తున్న రైల్వే క ఆర ఇమకులకు దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ బాసటగా నిలిచి కార్మికుల పక్షాన పోరాడి అర్హులైన రైల్వే కార్మికులకు పదోన్నతులు కల్పించడం చారిత్రాత్మకం. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని సి అండ్ డబ్ల్యూ, విద్యుత్ జనరల్ సర్వీస్ క్యాడర్‌లలో పనిచేస్తున్న సీనియర్‌టెక్నీషియన్, టెక్నీషియన్-1, టెక్నీషియన్-3 నుంచి టెక్నీషియన్-2గా పదోన్నతులు నిబంధనల మేరకు రావాల్సి ఉండగా, వాణిజ్య విభాగంలో సాధారణ బదిలీలు సకాలంలో నిర్వహించకుండా రైల్వే యాజమాన్యం అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరి, జాప్యానికి నిరసనగా మజ్దూర్ యూనియన్‌ప్రతినిధి బృందం అనేక పర్యాయాలు డిఆర్‌ఎం రమణారెడ్డి దృష్టికి తీసుకెళ్లిన ఫలితం శూన్యం. దీంతో విధిలేని పరిస్థితుల్లో మజ్దూర్ యూనియన్ డివిజనల్‌క్యాదర్శి విజయ్‌కుమార్ మంగళవారం తమ న్యాయమైన డిమాండ్లను ప్ల కార్డుపై వాటి సాధన నిమిత్తం డిఆర్‌ఎం ఛాంబర్ ఎదుట మౌన పోరాట దీక్షను చేపట్టారు. కార్మిక సమస్యలపై చర్చించేందుకు తన ప్రతినిధిగా సహాయ కార్యదర్శి మస్తాన్‌వలిని వెంట తీసుకెళ్లి కార్మికులకు న్యాయం జరిగే వరకు తన మౌన పోరాట దీక్ష విరమించే ప్రసక్తే లేదని ఖరాఖండిగా చెప్పే దీక్షను కొనసాగించారు.

దీంతో ఉదయం, మధ్యాహ్నం రెండు దఫాలుగా జరిగిన చర్చల ఫలితంగా సి అండ్ డబ్ల్యూ విభాగంలో 81 మందికి టెక్నీషియన్-3 నుంచి టెక్నీషియన్-2గాను, అలాగే విద్యుత్ జనరల్ సర్వీస్ విభాగంలో సైతం మరో 17 మందికి టెక్నీషియన్-3 నుంచి టెక్నీషియన్-2గా పదోన్నతి కల్పించి మొత్తం 96 మంది కార్మికులకు పదోన్నతులకు సంబంధించిన ఆఫీస్ ఆర్డర్ (ఓఓ)లను బుధవారం జారీ చేయించి కార్మికులకు పదోన్నతులు కల్పింపజేశారు.

# సిఎంకు రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం విన్నపాలు

విజయవాడ, జనవరి 8, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం విన్నపాలు విన్నవించుకొన్నది. అందలి సారాంశం ఏమనగా చాలా మంది ఉద్యోగులకు ఇప్పటికి జీతాలు పడక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, ముఖ్యంగా రెండున్నర సంవత్సరాల నుండి 15వేల జీతంతో కుటుంబం గడపలేక విఆర్వోలు చాలా ఆందోళన చెందుతున్నామని తెలిపారు. ప్రొబెషన్ డిక్లేర్ చేస్తే 30వేల జీతం వస్తుందని ఆశపడుతున్న వారందరికి అధికారులు సహకరించడంలేదని విన్నవించుకున్నారు. సిఎం స్వయముగా పరిశీలించి, పరిస్థితి చేయిజారక మునుపే గ్రేడ్-2 విఆర్వోల ప్రొబేషన్ డిక్లేర్ చేసి, పేస్కేల్ అమలు అయ్యే చూస్తానన్నారు.

# అన్నదమ్ముల గొడవ కేసు విషయంలో లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన కొండపి ఎస్సై

**కొండపి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** అన్నదమ్ములు గొడవపడిన కేసు విషయంలో కొండపి ఎస్సై కే.రామకృష్ణ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. గుంటూరు, ప్రకాశం జిల్లా ఇంఛార్జ్ ఏసీబీ డీఎస్పీ టీవీవీ ప్రతాప్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కొండపి పంచాయతీలోని కట్టవారిపాలెం గ్రామానికి చెందిన అంగలకుర్తి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి అన్నదమ్ముల భూ వివాదంలో ఓ మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఆ కేసు విషయంలో బెయిల్ ఇప్పించేందుకు మరియు కొండపికి చెందిన యనమద్దెల మల్లిఖార్జున ఫిర్యాదు మేరకు ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయకుండా ఆపివేసేందుకు గాను వెంకటేశ్వర్లు నుంచి రూ.20వేలు లంచం అడిగాడని ఆయన తెలిపారు. ఆ మేరకు వెంకటేశ్వర్లు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా ఏసీబీ అధికారులు అందించిన రూ.20వేల నగదును కొండపి పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్ కోటేశ్వరరావుకు ఇవ్వగా అతను రూ.20వేలు తీసుకుని ఎస్సై రామకృష్ణకు అందజేశారు. అక్కడే కాపు కాసి ఉన్న ఏసీబీ అధికారి తన సిబ్బందితో వలపన్ని పట్టుకున్నారు. ఎస్సై వద్ద ఉన్న రూ.20వేలు నగదు స్వాధీనం చేసుకుని కానిస్టేబుల్‌ను, ఎస్సైను అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయమై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి గురువారం నెల్లూరు కోర్టుకు హాజరుపరచనున్నట్లు తెలియజేశారు. ఈ సంఘటనలో ఏసీబీ సీఐలు టీవీవీ శ్రీనివాసరావు, శేషు, అపర్ణ, మరో ఇద్దరు సీఐలు, ఎస్సై ప్రసాద్, షరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డిపై డిజిపికి బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిర్యాదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి8:** తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు,పార్లమెంట్ సభ్యుడు రేవంత్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.బుధవారం ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, టి.రవీందర్‌రావు, ఎల్.రమణ,తాతా మధు, శంభీపూర్ రాజు, దండే విఠల్ కలిసి డిజిపి కార్యాలయానికి వెళ్లి డిజిపిని కలిశారు. రేవంత్‌రెడ్డి మంగళవారం పాదయాత్రలో ముఖ్యమంత్రి పరిపలానా కార్యాలయం,నివాసాన్ని గ్రైనైడ్స్ పెట్టి పేల్చివేయాల్సిందిగా కోరడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. చట్ట సభల్లో సభ్యుడిగాఉండి అధికారభవనాలను కూల్చివేయాల్సిందిగా కోరడమంటే, ఖచ్చితంగా ఇది చట్టవ్యతిరేక చర్యగా భావించాలని కోరారు. రేవంత్ ప్రసంగాన్ని పరిశీలించి చట్టపరమైన చర్యలనువెంటనే తీసుకోవాలని డీజీపిని కోరారు.

# జూన్‌లోపు మన ఊరు మనబడి మొదటి విడత పూర్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మన ఊరు- మన బడి మొదటి విడత పనులను జూన్ లోపు పూర్తి చేయనున్నట్లు విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి శాసనమండలిలో ప్రకటించారు. రూ. 30 లక్షల కంటే ఎక్కువ విలువ ఉన్న పనులకు కూడా టెండర్‌దారులు రావడం లేదని.. ఈ నేపథ్యంలో వాటిని కూడా స్కూల్ మేనేజ్‌మెంట్లకు ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నట్టు మంత్రి తెలిపారు. శాసనమండలి సమావేశాలు బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కాగానే ప్రశ్నోత్తరాలను చేపడుతున్నట్టు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు. ప్రశ్నోత్తరాలు ప్రారంభం కాగానే మన ఊరు- మన బడి, మన బస్తీ- మన బడి కార్యక్రమం పురోగతి ఎంత వరకు జరిగిందని ఎమ్మెల్సీలు తాతా మధుసూదన్, సేరి సుభాష్‌రెడ్డి, తక్కెళ్లపల్లి రవీందర్ రావు ప్రశ్నించారు. ప్రశ్నకు విద్యా శాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి సమాధానమిస్తూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 12 రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తూ మన ఊరు- మన బడి.. మన బస్తీ- మన బడి కార్యక్రమాన్ని రూపొందించినట్టు మంత్రి తెలిపారు. రాష్ట్రం లోని 26,065 ప్రభుత్వ పాఠశాలలోలన 3 విడతల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్టు తెలిపారు. మొదటి విడతలో 9123 పాఠశాలలను ఎంపిక చేసినట్టు మంత్రి చెప్పారు. ఇందుకోసం రూ. 3497.62 కోట్లను కేటాయిచినట్టు తెలిపారు. మొత్తం స్కూళ్లలో నదుపాయాల కోసం రూ.7289.54 కోట్లను కేటాయించినట్టు చెప్పారు. మొదటి విడతలో చేపట్టిన స్కూళ్లలో ఇప్పటికే 1200 స్కూళ్లలో పనులు పూర్తయి ప్రారంభించినట్టు తెలిపారు. మిగిలిన వాటిలో జూన్ లోపు అన్ని పనులు పూర్తి చేయనున్నట్టు మంత్రి ప్రకటించారు. అలాగే మన ఊరు- మన బడి పనుల కోసం రూ. 30 లక్షల కంటే ఎక్కువ విలువ ఉన్న వాటికి మాత్రమే టెండర్ల ద్వారా పిలుస్తున్నామని, అయితే వాటిలో కూడా కొన్నింటికి టెండర్లు రావడం లేదన్నారు. ఈ నేపథ్యంలో రూ. 30లక్షల కంటే ఎక్కువ ఉన్న టెండర్లు రాని ప్రాంతాల్లో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలకే ఆ పనులను అప్పగించాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలిపారు. దీనిపై త్వరలో నిర్ణయం తీసుకుని జూన్ లోపు మొదటి విడత పనులను పూర్తి చేస్తామని మంత్రి సభలో ప్రకటించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల కోసం ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందని సభ్యుడు ఎంఎస్ ప్రభాకర్‌రావు ప్రశ్నించారు. ఇందుకు హోం శాఖ మంత్రి మహమూద్ అలీ సమాధానమిస్తూ రాష్ట్రంలో 2013 టీఎస్ (ప్రజాభద్రత(చర్యలు) అమలు చట్టం పరిధిలోనూ సీసీటీవీ నిఘా కెమెరా ప్రాజెక్టు ద్వారా అమలు చేస్తు న్నట్టు తెలిపారు.

# అమరావతి నుంచే వందే భారత్ రైళ్లను ప్రారంభించాలి

## కేంద్ర మంత్రి నితిష్ గడ్కరీని కలిసిన గుంటూరు ఎంపి గల్లా జయదేవ్

**గుంటూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు, నరసరావుపేట పార్లమెంటరీ నియోజకవర్గంలో రైల్వే ఆర్వోబీ, ఆర్‌యుబి పనులను ప్రారంభించాలని కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిష్ గడ్కరీని గుంటూరు ఎంపి గల్లాజయదేవ్ కోరారు. బుధవారం కేంద్రమంత్రితో ఎంపి భేటీ అయ్యారు. ఈసందర్భంగా ఎంపి గల్లా జయదేవ్ కేంద్ర మంత్రితో మాట్లాడుతూ,' మీరు గత ఏడాది ఫిబ్రవరిలో ఏపి నందర్శించినప్పుడు ఆర్వోబీ, ఆర్‌యుబి లకు సంబంధించి చేసిన ప్రకటనలను ఇతర ప్రకటనలతో పాటు మీరు దయచేసి గుర్తు చేసుకుని, ఎల్‌సి నెంబర్లను ఇప్పటికే మంత్రిత్వశాఖ (స్పెషల్ సిఆర్ఐఎఫ్) ద్వారా ఎపిఐ ఆంధ్రప్రదేశ్‌లోని 38 ఆర్వోబిలు, ఆర్‌యుబిల మొదటి దశ జాబితాలో



వరుసగా నెంబర్ 25, 26 వీసి నెం 40, నరసరావుపేట నియోజకవర్గంలో సత్తెనపల్లి -మాచిపాడు, 2, ఎల్‌సి నెం. 49ఎ-గుంటూరు పార్ల మెంటరీ నియోజ వర్గంలో గుంటూరు-నల్లపాడు ను దృష్టిలోఉంచుకొని , గుంటూరు పార్లమెంటరీ నియోజకవర్గం మరియు ట్రాఫిక్‌ను సులభతరం చేయటంలో దోహదపడే పైన పేర్కొన్న ఎల్‌సి వద్ద ఆర్వోబీ, ఆర్‌యుబి నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.. అంతేకాకుండా మంజూరు చేయటానికి మంత్రిత్వ శాఖలోని సంబంధిత అధికారులను ఆదేశించాలని నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేశారు.

# పోలీసు నియామక మండలి మరో కీలక నిర్ణయం

## ఒక సెంటీమీటర్ అంతకంటే తక్కువ ఎత్తు కలిగిన అభ్యర్థులకు మరో అవకాశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** పోలీసునియామక మండలి మరో కీలక నిర్ణయ తీసుకుంది. ఇప్పటికే అర్హత పరీక్షలో తప్పుడు ప్రశ్నల కారణంగా ఉతీర్ణత సాధించలేక పోయిన వారికి మార్కులు కలిపి వారికి మరోసారి దేహ దారుఢ్య, క్రీడాంశాల పోటీలు నిర్వహించేందుకు నిర్ణయించడం తెలిసిందే. కాగా తాజాగా అభ్యర్థుల ఎత్తు కొలతలో డిజిటల్ పద్దతి వల్ల తాము అర్హత కోల్పోయామని పలువురు హైకోర్టును ఆశ్రయించగా ఒక సెంటీమీటర్ అంత కంటే తక్కువ ఎత్తు కారణంగా పిఎంటి, పిఈటీ పరీక్షల్లో అర్హత సాధించలేకపోయిన అభ్యర్థులకు మరో అవకాశం ఇచ్చారు. వీరికి అంబర్‌పేట్‌లోని సిపిఎల్ గ్రౌండ్స్‌తోపాటు కొండాపూర్‌లోని టిఎస్ఎస్‌పి ఎనిమిదవ బెటాలియన్‌లో మరోసారి ఎత్తు కొలతలు పోలీసు నియామక మండలి స్వీయ పర్యవేక్షణలో నిర్వహించనున్నారు. ఇందుకోసం గతంలో అర్హత సాధించలేక పోయిన అభ్యర్థులు ఫిబ్రవరి 10వ తేదీ ఉదయం ఎనిమిది గంటల నుంచి 12వ తేదీ ఫిబ్రవరి రాత్రి ఎనిమిది గంటల వరకు పోలీసు నియామక మండలి వెబ్‌సైట్‌లో లాగిన్ చేసేందుకు అవకాశం కల్పించారు. ఇలా లాగిన్ అయిన అభ్యర్థులు దరఖాస్తులు పూర్తి చేసిన తరువాత అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకునే వీలు కల్పించారు. ఈ విషయం లో ఎలాంటి వ్యక్తిగత దరఖాస్తులను అనుమతించేది లేదని నియామక మండలి బుధవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది.

# సిటీ కొత్వాల్ సహా నలుగురిపై హైకోర్టులో పిటిషన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** సిటీ కొత్వాల్ ఆనంద్‌పై హైకోర్టులో బుధవారం నాడు కంటెప్ట్ ఆఫ్ కోర్టు పిటిషన్ దాఖలయ్యింది. ఆనంద్‌తో పాటు సైఫాబాద్ పోలీసులపై కూడా ఈ పిటిషన్ దాఖలయ్యింది. ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. వారం రోజుల క్రితం అసెంబ్లీ ముట్టడి లో భాగంగా తనను అక్రమంగా అరెస్టు చేశారని, తనకు నిబంధనల ప్రకారం 41 సిఆర్‌పిసి నోటీసు ఇవ్వకుండా నిర్బంధించారని వెంకట్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అరెస్టుకు ముందు నోటీసు ఇవ్వాలని సుప్రీం కోర్టు నిబంధనలు వున్నా పోలీసులు దీనికి భిన్నంగా వ్యవహరించారని ఆయన ఆరోపించారు. ఇందుకుగానూ సిటీ కొత్వాల్ ఆనంద్‌తో పాటు సైఫాబాద్ ఎసిపి, ఇన్‌స్పెక్టర్‌తో పాటు ఎస్‌ఐపై చర్యలు తీసు కోవాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు. కాగా వెంకట్ పిటిషన్‌ను హైకోర్టు విచారణకు స్వీకరించింది.

# రాజకీయ రంగంలో బిసిల ప్రాతినిధ్యం 14శాతమే

## ఎస్సీ,ఎస్టీలకు రాజకీయ రిజర్వేషన్లు పెట్టి, బిసిలకు ఎందుకుపెట్టరు: జంతర్ మంతర్ ధర్నాలో ఆర్.కృష్ణయ్య ఫైర్



ధర్నాలో అభివాదం చేస్తున్న ఎంపిలు ,ఆర్.కృష్ణయ్య,బడుగుల లింగయ్యయాదవ్ తదితరులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా రాజకీయ రంగంలో బిసిల ప్రాతినిధ్యం 14శాతం దాటలేదని ఇటీవల కేంద్రప్రభుత్వం సేకరించిన గణాంకాల ద్వారా తెలిసిందని కేంద్రమంత్రి వర్గంలో రాష్ట్ర మంత్రివర్గాల్లో, లోక్‌సభ, రాజ్యసభ, అసెంబ్లీ ,కౌన్సిల్‌లలో 75సంవత్సరాల బిసిల ప్రాతినిధ్యంపై సర్వే చేస్తే 14శాతం దాటలేదని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈమేరకు బుధవారం పార్లమెంట్ బిసిపెట్టాలని, బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. దీనికి పలు వురు టిఆర్ఎస్ ఎంపిలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బిసిల ప్రాతినిధ్యం 14శాతం దాటలేదంటే బిసిలకు ఎంత అన్యాయం జరుగుతుందో తెలుస్తుందన్నారు. విద్యా,ఉద్యోగ రిజర్వేషన్లు ఉన్నప్పటికీ రాజకీయ రిజర్వేషన్లు పెట్టలేదని ఎస్సీ,ఎస్టీలకుప రాజకీయ రిజర్వేషన్లు పెట్టి బిసిలకు ఎందుకు పెట్టరని ప్రశ్నించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బిసిలను కులాలవారిగా విభజించి పాలిస్తూ ఆయా సామాజిక వర్గాలను అణచివేస్తున్నాయని మండిపడ్డారు. దేశంలో 29రాష్ట్రాల్లో 16రాష్ట్రాలల్లో ఒక్క పార్లమెంట్ సభ్యుడు కూడా బిసిలేడని, మొత్తం లోక్‌సభ 545మంది సభ్యుల్లో కేవలం 96మందే ఉన్నారన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో 119మంది ఎమ్మెల్యేలు ఉంటే ..బిసిలు కేవలం 22మాత్రమే ఉన్నారని 33జిల్లాల్లో 20జిల్లాల్లో ఒక్క బిసి ఎమ్మెల్యే కూడా లేరన్నారు. రాష్ట్రంలో 129బిసి కులాలు ఉండగా 120కులాలు ఇప్పటివరకు అసెంబ్లీ గడప తొక్కలేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 175మంది ఎమ్మెల్యేలు ఉంటే కేవలం 38మంది మాత్రమే బిసిలు ఉన్నారన్నారు. ఇంత తక్కువ ప్రాతినిధ్యం ఉంటే అది ప్రజాస్వామ్యం ఎలా అవుతుందని ఆయా ప్రభుత్వాలను ప్రశ్నించారు. కావున దేశంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రప్రభుత్వం బిసిల కులగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం రిర్వేషన్లు కల్పించాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు.జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, తెలంగాణ కన్వీనర్ లాల్‌కృష్ణ, ఏపీ కన్వీనర్ నరేష్ నాయత్వంలో జరగగా ఢిల్లీ అధికార ప్రతినిధి కర్రి వేణుమాధవ్ సమన్వయం చేశారు. ఈ సమావేశంలో బిసి నాయకులు రాజ్‌కుమార్, గుజ్జసత్యం, భూపేష్‌సాగర్, నీల వెంకటేష్, వెంకన్నగౌడ్, మారేష్, వరప్రసాద్, నాని, పితాని ప్రసాద్, వేముల రామకృష్ణ, నందగోపాల్, హనుమయ్య , కృష్ణమాచారి, రెడ్డిమళ్ల బెల్లం మాధవి , శరత్ ,ఆది మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే బిఆర్ఎస్ లక్ష్యం: బిఆర్ఎస్ ఎమ్మెల్యే బాలరాజు

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** అభివృద్ధి, సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. పేద ప్రజల ఆరాధ్య దైవం ముఖ్యమంత్రి కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. శాసన సభలో బుధవారం బడ్జెట్‌పై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు కృషిచేస్తుంటే వాటిని ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయన్నారు. బడ్జెట్ కేటాయింపుల్లో 90 శాతం మేర ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. అయితే ప్రతిపక్షాలు మాత్రం బడ్జెట్ కేటాయింపులు ఖర్చు చేయడం లేదని ప్రజలను పక్కదారి పట్టిస్తున్నాయని ఆరోపించారు. ఎన్నికైన ప్రభుత్వాలను కూలదోస్తుండడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ఉద్దరణ, పేదల న్యాయం చేయవద్దని ప్రతిపక్షాలు ప్రయత్నం చేస్తున్నాయన్నారు. రుణాలను నిలుపుదల చేయడం దుర్మార్గమన్నారు. పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు, కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వకుండా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ వ్యామోహంతో పాదయాత్రలు చేస్తున్నారని విమర్శించారు. విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్రప్రభుత్వాన్ని ఇబ్బందుల పాల్చేస్తున్నారని అభ్యం తరం వ్యక్తం చేశారు. ప్రగతి భవనం బాంబులు పెట్టి పేల్చండని సంఘ వ్యతిరేక కార్యకాపాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. మోడీ రాజ్యాంగం రావాలని చూస్తున్నారన్నారు. ఎమ్మెల్యేల హక్కులు కాలరాచే విధంగా ప్రతిపక్షాలు వ్యవహారిస్తున్నాయని పేర్కొన్నారు.



బుధవారం మీడియాతో మాట్లాడుతున్న కుసుమ జగదీశ్వర్

# రేవంత్ రెడ్డి! ప్రగతి భవన్ కూల్చే దమ్ముందా నీకు

## కళ్లు మసకబారితే కంటి వెలుగులో చూపించుకో

### బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్

**ములుగు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** సంక్షేమ పాలనకు ఆనవాలు ప్రగతి భవన్ అని, ప్రగతి భవన్‌ను కూల్చే దమ్ము నీకుందా అని ములుగు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ములుగులో జడ్పీ చైర్మన్ బుధవారం ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు గడ్డపై ఉండి రాష్ట్ర అభివృద్ధిని విమర్శించడం కళ్లు లేని కబోది లక్షణమని, ములుగు జిల్లాలో అభివృద్ధి చెందిన టూరిజం ఒక వైపు, ములుగు జిల్లాలో ఆదివాసీ ప్రజలకోసం ఏర్పాటు చేయబడ్డ మెడికల్ కాలేజీ, నర్సింగ్ కళాశాల, స్థలం కేటాయించబడ్డ గిరిజన యూనివర్సిటీ వంటి అభివృద్ధి రేవంత్‌కు కనిపించడం లేదా అని అన్నారు.సిఎం కేసిఆర్ చేసిన అభివృద్ధి రేవంత్ రెడ్డికి కనిపించకపోతే కంటి వెలుగు ప్రోగ్రాంలో పరీక్షలు చేయించుకోవాలని ఆయన ఎద్దేవా చేశారు. ములుగు జిల్లా లో జరుగుతున్న అభివృద్ధి మీ సీతక్క మీకు చెప్పలేదా అని ఆయన ప్రశ్నించారు. రాజకీయాలకతీతంగా రాగద్వేశాలు లేకుండా దళిత బంధు ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్కకు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించిన విషయం ఒక్కసారి అడిగి తెలుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడం మీ వల్ల కాదని, మహానేత ముఖ్యమంత్రి కేసిఆర్ తమకు నేర్పిన సహనాన్ని పరీక్షించొద్దని జడ్పీ చైర్మన్ హెచ్చరించారు. ఇకనైన చిల్లర రాజకీయాలు, ఆరోపణలు మానుకోవాలని ఆయన రేవంత్ రెడ్డికి హితవు పలికారు. ఈ విలేకరులు సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, ములుగు ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, ములుగు జడ్పీటీసీ సకినాల భవానీ, ములుగు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ కుమార్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాంనాయక్, ములుగు పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్, కోగిల మహేష్,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పాపా పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

## దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు

## ప్రజల మనోభావాలు దెబ్బ తీస్తే సహించేది లేదు

### బిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్

**ములుగు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజలు పరిపాలన భవనమైన ప్రగతి భవన్ ను నక్సలైట్లు కూల్చివేయాలని బహిరంగంగా మాట్లాడిన టీపీసీసీ ప్రసిడెంట్ రేవంత్ రెడ్డి బేషరతుగా తెలంగాణ ప్రజలు క్షమాపణ



చెప్పాలని బిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారిపై బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పాదయాత్ర ఎవరైనా చేసుకోవచ్చునని, అయితే అసత్యపు మాటలతో చౌకబారు విమర్శలు చేస్తే, ప్రజల మనోభావాలను దెబ్బతీస్తే సహించేది లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, జడ్పీటీసీ సకినాల భవాని, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మల్క రమేష్, పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్, వివిధ మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు, పీఏసీఎస్ చైర్మన్‌లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# విపక్షాలవి దిక్కుమాలిన,దివాళా రాజకీయాలు



రాష్ట్రం పట్ల కక్షతో కేంద్రం

ఎన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధిని అడ్డుకోలేరు

అసెంబ్లీలో బిజెపి, కాంగ్రెస్‌లపై ఆర్థిక మంత్రి మండిపాటు


**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** బిజెపి, కాంగ్రెస్ పార్టీలు దిక్కుమాలిన, దివాళాకోరు రాజకీయాలు చేస్తున్నాయని ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభలో బడ్జెపై జరిగిన చర్చకు బుధవారం సమాధానమిస్తూ ప్రతిపక్షాలపై మండిపడ్డారు. నల్లచట్టాలను వ్యతిరేకించి, వాటిని రద్దు చేయించారని రైతులపై కేంద్రం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోంది. కిసాన్ పేరు కన్పిస్తే నిధుల్లో కోత పెడుతోంది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి తుంగలో తొక్కింది. 750 మంది రైతులనఉ పొట్టన పెట్టుకున్న బిజెపి నాయకులు ఈ రోజు మాకు రైతుల గురించి సుద్దులు చెబుతున్నారు. కార్పొరేట్లకు 19 లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేసి, రైతులకు మాత్రం కోతలు పెడుతోంది. రైతులకు ఉపయోగపడేలా కల్లాలను నిర్మిస్తే నిధులు దుర్వినియోగం చేశారని 151 కోటన్ల రూపాయలను కట్టమన్న కేంద్రం వైఖరి ఏ విధంగా ఉందో అర్థమవుతోంది. ధనిక వర్గానికి వరాలు, పేదలు వాడే సిలిండరు, పెట్రోలకు మాత్రం పెంచుతారు. మమ్మలను ఇది చేయలేదు అది చేయ లేదు అంటున్న తెలంగాణ బిజెపి నాయకులు రాష్ట్రం మీద ఏమాత్రం ప్రేమ ఉన్నా, రైతుల మీద ఏ మాత్రం దయ ఉన్నా రాష్ట్రానికి రావాల్సిన నిధులను తీసుకురండి. కాషాయం పార్టీలో చేరి ఆ కాషాయం తాగగానే అంతా ఉల్టా పల్టా మాట్లాడుతున్నారు. మాది తాంత్రిక పాలన అని విమర్శిస్తున్నారు, కానీ ఫామ్ హౌస్‌లో చేసేది కపిల గోవుకు పూజలు. మీ పాలన తీరు యూనివర్సిటీలో చేతబడిని కోర్సు పెట్టారు. తంత్రాలైనా, కుతంత్రాలైనా బిజెపికి అలవాటు తప్ప మాకు కాదు. రాష్ట్రానికి బిజెపి చేసిన ద్రోహాల చిట్టా చాలా పెద్దది. కంటివెలుగు, రైతు బంధు, రైతు బీమా, కాళేశ్వరం, మిషఃషషన్ భగీరథ తదితర ఎన్నో పథకాలను తీసుకొచ్చి ప్రభుత్వం మంచి పనులు చేస్తోంది. అయితే విపక్షాలు మాత్రం నిండు పున్నమిలో చందమామ వెలుగులు చూడాల్సింది పోయి ఆ చందమామ మీద ఉన్న మచ్చలు వెతికే ప్రయత్నాలు చేస్తున్నాయి. వెనుకటికి ఏం వంక అంటే ఏలువంక అన్న చందంగా బిజెపి, కాంగ్రెస్ పార్టీల తీరు ఉంది. ప్రతిపక్షాల మాటలు బడుగు, బలహీన వర్గాలు, గిరిజనులు, దళితులు, అగ్రవర్ణ పేదలకు ఏమీ చేయవద్దని ఆ పార్టీల మాటల్లో తెలుస్తోంది. దేశానికే ఆదర్శంగా మారిన తెలంగాణ ప్రగతి విపక్షాలకు కనపించడం లేదు. వారు నిస్సారమైన విమర్శలు చేస్తున్నారు తప్ప నిర్మాణాత్మకమైన ధోరణి లేదు. తెలంగాణ వచ్చినప్పటి నుండి కాంగ్రెస్, బిజెపి నాయకులు అంతా కవులు అయిపోయారు. కంటి పరీక్షలు చేయించుకుంటే ప్రగతి కనిపిస్తుంది. మొదటి బడ్జెట్‌లో చెప్పిన థీమ్ సబ్‌కా సాత్, సబ్ కా వికాష్. కానీ జరిగింది ఏంటి? విపక్షాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్రఅభివృద్ధిని మాత్రం అడ్డుకోలేరు. వీరి తీరుతెన్నులు అంతా దోఖానే. సంవత్సరానికి 2 కోటన్ల ఉద్యోగాలు దోఖా, అర్హులైన వారికి ఇళ్లదోఖా, రైతుల ఆదాయం రెటట్టింపు దోఖా, నదుల అనుసంధానం దోఖా,ఇది బిజెపి విజయాలు.ఇక జిడిపిని మంటగలపడం లోను, 160 లక్షల కోట్ల రూపాయల అప్పులు చేయడంలో, సెస్సుల రూపంలో అడ్డగోలుపన్నులు, సిలిండర్ ధరపెంచడంలో, పెట్రోల్ ధర పెంచ డంలో,పసిపిల్లలు తాగే పాల మీదకూడా జీఎస్టీ విధించడంలో, ప్రజా స్వామ్యంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూలగొట్టడంలో, ప్రతిపక్షాలపై ఈడీ, సీబీఐ దాడులు చేయించడంలో, ప్రభుత్వరంగ సంస్థలను అమ్మడంలో, ఆదానీ ఆస్తులు పెంచడంలో, మతపిచ్చి మంటలు రేపడంలో డబుల్ సక్సెస్ సాధించింది.

# పచ్చని కాపురంలో చిచ్చుపెట్టిన అదనపు కట్నం


## బాలకృష్ణ హత్య చేశాడని మృతురాలి తల్లిదండ్రుల ఆరోపణ

## మా కూతురును మాకు ప్రాణాలతో తెచ్చి ఇవ్వండి

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** బాలకృష్ణ, అతని కుటుంబ సభ్యులపై పోలీసులు 306 498ఎ, 3అండ్4 ఆక్ట్(డిపిఏ) కేసు లను నమోదు చేశారు.అన్యోన్యంగా సాగుతున్న పచ్చని కాపురంలో చిచ్చు ఎలా చేలారేగింది.



మృతి చెందిన జ్యోతి



అనాదలైన చిన్నారులు

వివరాల్లోకి వెళితే బాలకృష్ణ గతంలో కానిస్టేబుల్‌గా పని చేసేవాడు, తర్వాత సర్వీస్ కమిషన్ ఎగ్జామ్స్ రాసి నిర్మల్ కమిషనర్‌గా అపా యింట్ అయ్యాడు. తర్వాత గ్రేడ్ వన్ కమిషనర్‌గా పదోన్నతి పొంది మంచి ర్యాల మున్సిపల్ కమిషనర్‌గా కొనసాగుతున్నాడు. కమిషనర్‌గా పదొన్నతి పొందినప్పటి నుండి అదనపు కట్నం కోసం కుటుంబ సభ్యుల వేదింపులు మొదలయ్యాయి, ఐదు కోట్ల కట్నం కావాలని భర్త కూడ వేధించేవాడని, నీకంటే అందమైన భార్య దొరుకుతుందని మానసికంగా, శారీరకంగా హింసిస్తున్నాడని పండగలకి అత్తావారింటికి వెళ్ళినప్పుడు కూడా కుటుంబసభ్యులు వేధించే వారని తెలిపారు. ఇద్దరు పిల్లలు ఉండడంతో కాపురం పాడుచేసుకోవద్దని, నచ్చ చెప్పుకున్నామని కానీ మా కూతురు ప్రాణాలకు ముప్పని తెలుసుకోలేకపోయామని వాళ్ళు వాపోయారు. పెళ్లి సమయంలోనే మూడెకరాల వ్యవసాయ భూమి ఇచ్చామని బంధువులు తెలిపారు.మా చెల్లిని చంపి ఆత్మహత్య చిత్రీకరిస్తున్నాడని, జ్యోతి అన్నయ్య ఆరోపించాడు. **పిల్లల పరిస్థితి అగమ్య గోచరం** ఒకపక్క తల్లి చనువు చాలించడం, మరొపక్క తండ్రిపోలీస్ కస్టడీలో, పిల్లల ఆలనా పాలనా ఎవరు పట్టించుకుంటారో ఎవరు సంరక్షిస్తారో వారి పరిస్థితి హృదయ విదారకంగా ఉంది ఆ పసి హృద యాలు జరిగిన సంఘటన గురించి తెలుసుకోలేకపోతున్నాయి అమ్మ ఉందనే భావనలో ఉన్నారు. మంచి చదువు, హోదాలో ఉన్న బాలకృష్ణ ఇలాంటి తప్పుడు ఆలోచనలకు పాల్పడడం నమ్మశక్యంగా లేకపోయినా తల్లిదండ్రులు, బంధువులు చేసే ఆరోపణలకు ఉతమిచ్చే, వాట్సప్ మెసేజ్‌లు, కాల్ రికార్డ్స్ పరిశీలిస్తే తప్ప ఆయన మనస్తత్వం ఏమిటో తెలుస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# బావిలో దూకి తల్లీకూతుళ్ల ఆత్మహత్య

## ప్రమాదం నుంచి బయటపడ్డ కుమారుడు

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** ఆ తల్లికి ఏం కష్టం వచ్చిందో తెలియదు కాని నవ మాసాలు మోసి కనిన కన్న కూతురు కన్న కొడుకులను వ్యవసాయ బావిలోకి తోసేసి తాను సైతం బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండలంలోని రాంతీర్థం గ్రామంలో బుధవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. ఎస్ఐ వినయ్ కుమార్, గ్రామస్థులు కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన తెనుగు తెనుగు మల్లేశం, తెనుగు పుణ్యమ్మలకు ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. మల్లేశం కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. బుధవారం మల్లేశం ఎప్పటి మాదిరిగా కర్ణాటకలోని బీదర్ పట్టణానికి కూలీ పనుల కోసం వెళ్లగా మధ్యాహ్నం తల్లి పుణ్యమ్మ తన కూతురు సంగీత (5వ తరగతి), కుమారుడు రమేశ్ (7)లను గ్రామ శివారులోని శంశర్‌కు చెందిన వ్యవసాయ బావిలో కూతరు, కొడుకును తోసేసి తాను సైతం బావిలోకి దూకేసింది. బావిలో పడ్డ కుమారుడు రమేశ్‌కు బావిలో దరి అందడంతో సురక్షితంగా ప్రమాదం నుంచి బయటపడ్డాడు. తల్లి. కూతుళ్లు ఇద్దరు బావిలోనే తిరిగిరాని లోకాలకు చేరిపోయారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు హద్నూర్ పోలీసులకు సమాచారం అందించగా ఎస్ఐ వినయ్‌కుమార్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి గ్రామస్థుల సహకారంతో వ్యవసాయ బావిలో నుంచి తల్లికూతుళ్ల శవాలను వెలికి తీసి జహీరాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. తన సంతానంతో వ్యవసాయ బావిలోకి తల్లి ఎందుకు దూకిందో అని గ్రామస్థులు చర్చించుకుంటున్నారు.

# మద్యం తాగించి బాలికపై అత్యాచారం

## నిందితులను రిమాండ్‌కు తరలించిన పోలీసులు

**హైదరాబాద్ (చాంద్రాయణగుట్ట), 8 ఫిబ్రవరి, ప్రభాతవార్త;** బాలికకు మద్యం తాగించిన యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటన ఛత్రినాక పోలీస్టేషన్ పరిధిలో ఆలస్యంపై వెలుగు చూసింది. నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండుకు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాతబస్తీకి చెందిన ఓ బాలిక(15) ఈ నెల 4వ తేదీన మందులు కొనుగోలు చేయడానికి మెడికల్ దుకాణానికి వెళ్లింది. అక్కడే ఉన్న ఓ యువతి తక్కువ ధరకు మందులు ఇప్పిస్తానంటూ ఆ బాలికను పోలీస్టేషన్ సమీపంలో ఉన్న కందికల్‌గేట్ బోయిగూడలోని ఓ ఇంటికి తీసుకువెళ్ళింది. అప్పటికే అక్కడ ముగ్గురు యువకులు గంజాయి సేవించి మత్తులో ఊగుతున్నారు. అక్కడ బాలికకు హుక్కా పీల్పించారు. తరువాత కూల్‌డ్రింగ్‌లో మద్యం కలిపి తాగించారు. బాలికతో అసభ్యంగా ప్రవర్తించడంతో కేకలు వేసింది. బాలిక మత్తులోకి జారుకోగానే ఆ ముగ్గురు యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు.

తప్పించుకొని ఇంటికి వచ్చిన బాలిక తన తల్లికి విషయం చెప్పటంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. అత్యాచారం చేసి గుంటూరుకు పారిపోయిన నిందితులను అదుపులోకి తీసుకొని వారికి సహకరించిన మరో ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# దేశంలో వామపక్ష తీవ్రవాద హింస 76 శాతంమేర తగ్గింది: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** వామపక్ష తీవ్రవాద సంబంధిత హింస దశాబ్ద కాలంలో( 2010తో పోలిస్తే 2022లో) 76 శాతంమేర తగ్గిందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తెలిపారు. మూడంచెల వ్యూహంతో వామపక్ష తీవ్రవాదాన్ని రూపు మాపేందుకు చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు. బాధిత రాష్ట్రాల మధ్య సమన్వయంతో, అభివృద్ధిలో ప్రజల్ని భాగాస్వాముల్ని చేస్తున్నామని పేర్కొన్నారు. వామపక్ష తీవ్రవాదంపై ఏర్పాటైన పార్లమెంటరీ సంప్రదింపుల కమిటీ సమావేశంలో అమిత్‌షా ఈ వివరాల్ని వెల్లడించారు.



### నాగ్‌పూర్‌పిచ్‌ను పరిశీలించిన ఆసీస్ హెడ్‌కోచ్

**నాగ్‌పూర్:** భారత్‌ఆస్ట్రేలియాలమధ్య జరిగే తొలి టెస్టుమ్యాచ్‌కి నాగ్‌పూర్ ఆతిథ్యం ఇస్తోంది. గురువారం ఉదయం 9.30 గంటలకు మ్యాచ్‌ప్రారంభం అవుతుండగా ఇప్పటికే రెండుజట్ల ఆటగాళ్లు అక్కడికి చేరుకుని నెట్‌లోప్రాక్టీస్‌చేస్తున్నారు. మ్యాచ్‌కి ముందు నాగ్‌పూర్‌పిచ్ ఆస్ట్రేలియా హెడ్‌కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్‌తోకలిసి వైస్ కెప్టెన్ స్టీవ్‌స్మిత్ పరిశీలిస్తూ కనిపించాడు. నాగ్‌పూర్ పిచ్ స్పిన్‌కి అనుకూలం అయితే క్యూరేటర్ మాటల్ని బట్టిచూస్తుంటే పిచ్‌డ్రైగా ఉండి తొలిరోజునుంచే బంతి తిరిగే సూచనలున్నాయి. అలాఅయితే భారత స్పినర్లు రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్‌లను ఎదుర్కొనడం ఆసీస్ బ్యాటర్లకు సవాలే. ముఖ్యంగా ఆసీస్‌పై మెరుగైన రికార్డు ఉన్న అశ్విన్‌కు వికెట్ల పండగేనని చెప్పాలి. అశ్విన్‌ను ఎదుర్కొనేందుకు నెట్స్‌లో ప్రత్యేకించి ఆసీస్ టాప్ ఆర్డర్ బ్యాటర్లుప్రాక్టీస్‌చేస్తున్నారు. అశ్విన్‌బౌలింగ్ తరహాలోనే ఉన్న బరోడా బాబు మహేష్ పితియాని నెట్స్‌కు పిలిపించుకుని మరీ ఆతని బౌలింగ్‌లో ఆసీస్‌బ్యాటర్లు ప్రాక్టీస్‌చేసారు. మహేష ప్రాక్టీస్ సెషన్‌లో ఆరుసార్లు స్టీవ్‌స్మిత్‌ని ఔట్‌చేసాడట. అశ్విన్ బౌలింగ్ ఎదుర్కొనేందుకు మేం సిద్దమేనంటున్న బ్యాటర్లు లోలోపల కంగారుగానే ఉంది. ఆసీస్‌పై టెస్టుల్లో అశ్విన్ ఇప్పటికే 89 వికెట్లు తీసాడు. కేవలం 18 టెస్టుల్లోనే ఈ రికార్డుసాధించాడు. దీనితో అశ్విన్‌తోనే ఆసీస్‌కు ఎక్కువప్రమాదం ఉందని ఆ దేశ మాజీక్రికెటర్లు చెపుతున్నారు.

## పిచ్‌పైకాదు ఆటపై దృష్టిపెట్టాలి

### ఆసీస్ ఆరోపణలకు కెప్టెన్ కౌంటర్ అటాక్



**నాగ్‌పూర్:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీ ప్రారంభానికి ఒక్కరోజుముందు తొలతిటెస్టు జరిగే నాగ్‌పూర్‌పిచ్‌పై ఆస్ట్రేలియా మాజీలు అక్కడి మీడియాలుచేస్తున్న ఆరోపణలను భారత్‌కెప్టెన్ తీవ్రంగాఖండించారు. పిచ్‌ను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని భారత్‌పై అక్కసు వెళ్లగక్కిన ఆరోపణలపై రోహిత్ స్పందిస్తూ ఆటపై దృష్టిపెట్టాలని, పిచ్‌పై కాదని కౌంటర్ అటాక్ చేసాడు. మీడియాతో రోహిత్‌మాట్లాడుతూ ఆటపై దృష్టిపెట్టండి పిచ్‌పై కాదు. ఇక్కడ ఆడే 22 మంది ఆటగాళ్లు నాణ్యమైన ఆటగాళ్లే అంటూ జవాబిచ్చాడు. ఇక పిచ్‌గురించి మాట్లాడు తూ ఇది స్పిన్నర్లకు సహకరిస్తుందని ఈపరిస్థితుల్లోస్ట్రైక్ రొటేట్‌చేయడం ఎంతోముఖ్యమన్నాడు. ప్రణాళికతో ఆడాల్సి ఉంటుందని, ఒక్కొక్కరికి ఒక్కో పద్దతి ఉంటుందని, కొందరు స్వీప్‌షాట్లు ఆడటానికి ఇష్టపడతారని, కొందరు బౌలర్‌పైనుంచి కొట్టేప్రయత్నంచేస్తారని స్ట్రైక్‌రొటేట్‌చేయడం అవసరమని కొన్నిసార్లు ఎదురుదాడి చేయాలని రోహిత్ వెల్లడించాడు. సిరీస్‌పై మాట్లాడుతూ ఇదొక ఛాలెంజింగ్ సిరీస్ అని ఈసిరీస్ గెలవాలనుకుంటున్నామని సన్నద్ధతే కీలకమని మనం బాగా సిద్దమైతే అందుకు తగిన ఫలితాలు రాబట్టుకోగలమని హిట్‌మాన్ కెప్టెన్ అన్నాడు.

## టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు

# టీమిండియా రిహార్సల్స్

### నేడు నాగ్‌పూర్‌లో ఆసీస్ వర్సెస్ భారత్ తొలి టి20



**నాగ్‌పూర్:** ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ వేటలో ఉన్న టీమిండియాకు అసలుసిసలు పరీక్ష ప్రారంభం అవుతోంది. ఫైనల్ చేరాలంటే తప్పకుండా నెగ్గాల్సిన సిరీస్‌లో పటిష్టమైన ఆస్ట్రేలియాతో తలపడుతోంది. గురువారంనుంచి నాగ్‌పూర్‌వేదికగా జరిగే తొలి టెస్టులో జట్టు పేయర్లు నాగ్‌పూర్‌లోనే ప్రాక్టీస్‌ను ఇరుజట్లు ముమ్మరంచేసాయి. సొంత అభిమానులమధ్య మరోసారి ఆధిపత్యం చాటిచెప్పాలని టీమిండియా పట్టుదలతో ఉంది. ఇదే సమయంలో ఈసారి టీమిండియాకు గట్టిపోటీ ఇచ్చే లక్ష్యంతో ఆసీస్ ఉంది. మన పిచ్‌లలో ఉండే సహజసిద్ధమైన స్పిన్‌కు రెడీ అయినట్లు టీం వెల్లడించింది. ఇక ఆస్ట్రేలియాతో జరిగే తొలిటెస్టు తుదిజట్టు ఎంపికపై టీమిండియా ఎటూ తేల్చుకోలేకుండా ఉంది. ఎవరిని ఆడించాలి ఎవరిని బెంచ్‌కి పరిమితంచేయాలో పాలుపోవడంలేదు. కోచ్‌ద్రావిడ్, కెప్టెన్ రోహిత్‌లు తికమక పడుతున్నట్లు అంచనా. ఇక ముగ్గురు స్పిన్నర్లు ఇద్ద పేసర్ల ఫార్ములాతో బరిలోకి రావాలా లేక ముగ్గురు స్పిన్నర్లు, ముగ్గురుపేసర్లతో బరిలోకి దిగాలా అన్నది సందిగ్ధంగా ఉంది. మొదటి దానికే టీమ్‌మేనేజ్‌మెంట్ ఓటువేస్తున్నట్లు కనిపిస్తోంది.

పిచ్‌స్పిన్‌కావడంతో ఇద్దరుపేసర్లతో బరిలోకి దిగే అవకాశంలేకపోలేదు. దాంతో తొలిటెస్టులో సూర్యకుమార్‌యాదవ్, ఇషాన్‌కిషన్, అక్షర్‌పటేల్‌లు బెంచ్‌కేపరిమితం కావాల్సి ఉంటుంది. రిషబ్‌పంత్ లేనందున వికెట్‌కీపర్ శ్రీకర్‌భరత్ అరంగేట్రంచేయవచ్చని అంచనా. టి20 ఫార్మాట్‌లో దంచి కొట్టి ఆల్‌ఫార్మాట్‌ప్లేయర్‌గామారిన సూర్యకుమార్ యాదవ్ టెస్టుల్లో అరంగేట్రంచేసేందుకు మరికొన్ని రోజులు ఆగాల్సిందే. ఓపెనర్లుగా గిల్ రోహిత్‌లు బరిలోకి వస్తారని, రాహుల్ ఐదోస్థానంలో బ్యాటింగ్‌కు రావచ్చని అంచనాలున్నాయి. నాగ్‌పూర్‌లోని విదర్భ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరుగుతుంది. భారత్ స్వదేశంలో 2017 బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీని గెలిచింది. తుదిజట్టు అంచనాగా రోహిత్‌శర్మ, శుభమన్‌గిల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, కెఎల్‌రాహుల్; రవీంద్రజడేజా, కెఎస్‌భరత్, ఆర్ అశ్విన్; కుల్దీప్‌యాదవ్, మహ్మద్ షమీ, మహ్మద్‌సిరాజ్‌లు ఉంటారు.

## లండన్ ఓవల్ గ్రౌండ్‌లో ప్రపంచ

# టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్స్

### జూన్ ఏడునుంచి 11వరకూ టైటిల్‌ఫైట్

**దుబాయ్:** ఐసిసి ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ 2021:23 ఎడిషన్‌కు సంబంధించి తుది ముహూర్తం ఖరారయింది. ఇంగ్లండ్‌లోని ఓవల్ మైదానం వేదికగా వచ్చే జూన్ ఏడునుంచి 11వరకూ ఈ టైటిల్‌ఫైట్ నిర్వహిస్తామని ఐసిసి బుధవారం ప్రకటించింది. జూన్ 12ను రిజర్వ్‌డేగా కేటాయించింది. ఆస్ట్రేలియా ఈ పోటీల్లో ఇప్పటికే ఫైనల్‌చేరగా మరో బెర్త్‌కోసం టీమిండియా, శ్రీలంక దక్షిణాఫ్రికాలు పోటీపడుతున్నాయి. రెండేళ్లపాటు తొమ్మిదిజట్లమధ్య జరిగిన ఈ ఛాంపియన్‌షిప్‌లో మొత్తం 24 టెస్టుల్లో 61 మ్యాచ్‌లు జరగనున్నాయి. భారత్ ఆస్ట్రేలియా మధ్య గురువారంనుంచి ప్రారంభం కాబోతున్న నాలుగు టెస్టుల సిరీస్ ఇరుజట్లకు ఈ ఛాంపియన్‌షిప్‌లో చివరిది. న్యూజిలాండ్‌తో శ్రీలంక, వెస్టిండీస్‌తో దక్షిణాఫ్రికా రెండు టెస్టుల సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ ఛాంపియన్‌షిప్ పాయింట్లపట్టికలో ఆస్ట్రేలియా జట్టు 136 పాయింట్లతో టాప్‌లో ఉంది. 14 మ్యాచ్‌లు ఆడిన భారత్ 8మ్యాచ్‌ల్లో గెలిచి 99 పాయింట్లతో రెండోస్తానంలో ఉంది. పది మ్యాచ్‌లు ఆడి ఐదు విజయాలతో 64 పాయింట్లతో శ్రీలంక మూడోస్థానంలో ఉంది. దక్షిణాఫ్రికా కూడా 13 మ్యాచ్‌లు ఆడి ఆరువిజయాలతో 74 పాయింట్లతో నాలుగోస్థానంలో ఉంది. కానీ ఆసీస్‌మాత్రం 15 మ్యాచ్‌లు ఆడి పది విజయాలుసాధించింది. కరోనా టైమ్‌నుంచి జట్ల ర్యాంకింగ్‌లను పాయింట్ల ఆధారంగా కాకుండా మ్యాచ్‌ల గెలుపుశాతం ఆధారంగా నిర్ణయించారు. ఆసీస్‌కు 75.56శాతం, భారత్ 58.93శాతం, శ్రీలంక 53.33శాతం, దక్షిణాఫ్రికా 48.72శాతం చొప్పున టాప్ నాలుగుస్థానాల్లో ఉన్నాయి. ఆస్ట్రేలియాతోప్రారంభం అవుతున్న నాలుగు టెస్టుల సిరీస్‌ను గెలిస్తేనే భారత్‌కు ఫైనల్ బెర్త్ దక్కుతుంది. కనీసం రెండు మ్యాచ్‌ల్లో గెలిచినా ఫైనల్ బెర్త్ ఆశలుంటాయి. ఓడితే మాత్రం బెర్త్‌చేజారిపోతుంది. ఈ సిరీస్‌కి భారత్ ఆతిథ్యం ఇస్తోంది. డబ్ల్యుటిసి తొలి ఎడిషన్‌లో అసాధారణప్రదర్శనతో ఫైనల్స్‌కుచేరిన టీమిండియా కీలక ఫైనల్‌లోమాత్రం న్యూజిలాండ్‌చేతిలో ఓటమి పాలయింది. వర్షం అంతరాయంతో ఆరురోజులుపాటుజరిగిన ఈమ్యాచ్‌లో టీమిండియా అవకాశాలు దెబ్బతిననఆనయి. ఇక ఐపిఎల్ 2023 సీజన్‌తర్వాత తాజా ఎడిషన్ ఫైనల్‌జరగనుండటం టీమిండియాకకు ప్రతికూలం కావచ్చని నిపుణుల అంచనా.




## రాహుల్‌కంటే గిల్ బెటర్!

### ఓపెనర్లపై నెటిజన్లలోపోటీ

**న్యూఢిల్లీ:** భారత టెస్టుజట్టులో ఓపెనింగ్ స్థానం కోసం పోటీ పెరిగింది. కెప్టెన్ రోహిత్‌వర్మ ఓపెనర్‌గా రావడం లాంఛనమే అయితే ఆతనికి జోడీ ఎవరు అనేది ఇపుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. ఆసీస్‌తో నాగ్‌పూర్ వేదికగా గురువారంనుంచి తొలిటెస్టుమ్యాచ్‌ప్రారంభం అవుతోంది. ఇప్పటివరకూ కెఎల్‌రాహుల్, శుభమన్‌గిల్‌లలో ఎవరు ఓపెనర్ అన్నది నిర్ధారణ కాలేదు. కెప్టెన్‌కూడా స్పష్టత ఇవ్వడంలేదు. గిల్‌పరంగాచూస్తే కొన్నిరోజులుగా సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు. సెంచరీ, డబుల్‌సెంచరీతో ఓపెనింగ్‌స్థానంకోసం మూడు ఫార్మాట్లలోను గట్టిపోటీనిస్తున్నాడు. కెఎల్ రాహుల్ మాత్రం అంత టచ్‌లో లేనట్లు కనిపిస్తోంది. గ తేడాది గాయం నుంచి కోలుకుని జట్టులోకి రీ ఎంట్రీ ఇచ్చిన తర్వాత కనీసం ఒక్కసిరీస్‌లోకూడా చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. దాంతో కెఎల్‌రాహుల్‌తో పోలిస్తే శుభమన్‌గిల్‌కే నెటిజన్లనుంచి ఎక్కువమద్దతు లభించింది. మాజీ హెడ్‌కోచ్‌రవిశాస్త్రికూడా నెటిజన్లకే మద్దతిచ్చాడు. రాహుల్ ప్రస్తుతం భారత టెస్టుజట్టుకు వైస్‌కెప్టెన్‌గా ఉన్నాడు. అయితే వైస్ అయినంతమాత్రాను తుదిజట్టులో ఆటోమేటిక్‌ఛాయిస్‌గా ఎంపికచేయాల్సిన అవసరం లేదని రవిశాస్త్రి అన్నాడు. ఫుట్‌వర్క్, షాట్ సెలక్షన్ పరంగా ప్రస్తుతం రాహుల్‌కంటే గిల్‌మెరుగ్గా ఉన్నాడని కితాబిచ్చిన రవిశాస్త్రి తుదిజట్టు ఎంపికనిర్ణయం మాత్రంపూర్తిగా జట్టు మేనేజ్‌మెంట్‌దేనని తేల్చేసాడు.

## నాగ్‌పూర్ పిచ్‌పై కోచ్‌ద్రావిడ్ అసంతృప్తి



**నాగ్‌పూర్:** భారత్ ఆసీస్‌జట్లమధ్యజరిగే బోర్డర్ గావస్కర్‌ట్రోఫీలో చర్చలన్నీ పిచ్‌పైనే జరుగుతున్నాయి. భారత్ తమకు అనుకూలంగా ఉండే స్పిన్ వికెట్లను తయారుచేసిందని ఆసీస్‌మీడియాతోపాటు ఆజట్టు ఆటగాళ్ల చేసిన ఆరోపణలతో టీమిండియా హెడ్‌కోచ్ నాగ్‌పూర్‌పిచ్‌పై అసంతృప్తి వ్యక్తంచేసాడు. పిచ్‌లు తమకు అననుకూలంగా ఉండేవిధంగా సిద్ధంచేసుకుంటున్నదన్న ఆసీస్ ఆరోపణలను పట్టించుకోని భారత్ టర్నర్ వికెట్‌ను సిద్ధంచేయాలని క్యూరేటర్‌ను కోరింది. నాగ్‌పూర్ టెస్ట్‌కోసం సిద్ధంచేసిన పిచ్‌పై ద్రవిడ్ అసంతృప్తి వ్యక్తంచేసాడు. మ్యాచ్‌ప్రారంభానికి 72 గంటలముందు పిచ్‌ను మార్చాలని క్యూరేటర్‌ను ద్రవిడ్‌కోరినట్లు తేలింది. రెండుమూడురోజులుగా భారత్‌జట్టు తొలిటెస్టుజరగనున్న విసిఎ స్టేడియం సెంటర్ వికెట్‌పై ప్రాక్టీస్‌చేసింది. హఠాత్తుగా ద్రవిడ్‌మ్యాచ్ ప్రారంభానికిమూడురోజులముందు పిచ్‌మార్చాలని కోరడంతో అధికారులు, క్యూరేటర్లు రాత్రిపగలు కొత్తపిచ్‌ను సిద్ధంచేసేందుకు ప్రయత్నించారు. పిచ్‌ను మార్చితే సైట్‌స్క్రీన్స్‌ను కూడా అందుకు తగ్గట్లు సర్దుబాటుచేయాలి. స్పిన్‌ఫ్రెండ్లీ పిచ్‌లపై ఆడేందుకు టీమిండియాను హెడ్‌కోచ్ సిద్ధంచేయడమే ఈమార్పుకు కారణం.

## వాణిజ్యం

# ఆర్‌బిఐ మరోసారి రెపో రేట్ల పెంపు


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** యూనియన్ బడ్జెట్ తర్వాత రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కొత్త యేడాది తన తొలి మానిటరీ పాలసీ సమావేశాన్ని నిర్వహిస్తోంది. బుధవారం నిర్వహిస్తున్న సమీక్షా సమావేశంలో కీలక వడ్డీరేటు అయిన రెపోరేటును 25 పాయింట్ల మేర పెంచుతూ నిర్ణయం తీసుకుంది. మూడు రోజుల పాటు జరిగిన ఎంసిసి సమావేశాల్లో చివరి రోజున గవర్నర్ శక్తికాంత దాస్ రేట్ల ప్రకటన చేశారు. రిటైల్ ద్రవ్యోల్బణం మోడరేషన్ సంకేతాలను చూపడం, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా 6శాతం ఎగువ టాలరెన్స్ స్థాయి కంటే తక్కువగా ఉండడం, ఏప్రిల్ నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం కావడం లాంటి కారణాల వల్ల సెంట్రల్ బ్యాంకు ఈ సారి రేట్ల పెంపులో దూకుడు తగ్గించింది. గతంలో మాదిరిగా కొనసాగితే జిడిపి వృద్ధి మందగిస్తుందని నిపుణులు అంచనా వేసిన తరుణంలో కీలక వడ్డీరేట్ల పెంపులో ఆర్‌బిఐ జాగ్రత్తగా ముందుకు సాగుతున్నట్లు చెప్పుకోవచ్చు. ద్రవ్యోల్బణం



కారణంగా రిజర్వ్‌బ్యాంకు 2022 మే నుంచి రెపోరేటు పెంపును కొనసాగిస్తోంది. అప్పట్లో మొదటిసారి 40బేసిస్‌పాయింట్లను పెంచింది. ఆ తర్వాత మూడు సార్లు జూన్ నుంచి అక్టోబర్ మధ్య నిర్వహించిన ఎంపిసి సమావేశాల్లో 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేటును ఆర్‌బిఐ పెంచింది. చివరిగా డిసెంబర్‌లో నిర్వహించిన ద్రవ్యపరపతి సమావేశంలో రిజర్వ్ బ్యాంకు వడ్డీరేట్ల పెంపులో దూకుడును కొంత తగ్గించి 35 బేసిస్ పాయింట్లకు పరిమితంచేసింది. దీంతో ప్రస్తుతం రెపో రేటు 6.25 శాతానికి చేరుకుంది. రిజర్వ్ బ్యాంకు తన వడ్డీరేట్లను పెంచడం వల్ల గృహ రుణాలు, కారు లోన్స్, పర్సనల్ లోన్స్ వంటివి కొంతమేర ఖరీదు కానున్నాయి. ఇది రుణగ్రహీతలకు కొంత భారాన్ని కలిగిస్తున్నప్పటికీ పొదుపరులకు మాత్రం మంచి వడ్డీ ఆదాయం లభిస్తోంది. వడ్డీరేట్ల పెరుగుదల కారణంగా బ్యాంకు డిపాజిట్లపై రేట్లు మరింత ఆకర్షణీయంగా మారాయి.

## అదానీకి మహారాష్ట్ర ప్రాజెక్టు అప్పగింత


**ముంబై, ఫిబ్రవరి 8:** హిండెన్‌బెర్గ్ ఆరోపణలతో ఒక్కసారిగా అందరూ ఉన్న ఏకాకిగా మారారు దిగ్గజ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ. దేశీయంగానే కాకుండా అంతర్జాతీయంగా అనేక సంస్థలు ఆందోళన వ్యక్తం చేశాయి. కానీ ఇది జరిగి దాదాపు రెండు వారాలు గడుస్తున్న తర్వాత పరిస్థితులు పూర్తిగా మారినట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర ప్రభుత్వం తన తాజా నిర్ణయంతో అదానీకి అండగా నిలుస్తోంది. అతిపెద్ద మురికివాడగా ఉన్న ధారావీని రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టును అధికారికంగా అదానీ గ్రూప్‌కు అప్పగించడానికి సన్నాహాలు చేస్తోంది ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం. ప్రాజెక్టును అదానీ గ్రూప్‌కు అప్పగించడానికి



ప్రభుత్వ తీర్మానాన్ని జారీచేయనున్నట్లు డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టును దక్కించుకునేందుకు గతంలో అదానీ గ్రూప్ బిడ్ దాఖలు చేసిన విషయం విదితమే. అంచనా వేసిన రూ.23 వేల కోట్ల ప్రాజెక్టు కోసం రూ.5,069 కోట్లకు వేలం జరిగింది. ఈ ప్రాజెక్టు వల్ల ఈ ప్రాంతంలోని మురికివాడల ప్రజలు లబ్ధి పొందనున్నారు. ఈ ప్రాజెక్టు కింద ధారవిలోని మురికివాడల్లో నివసిస్తున్న అర్హులైన ప్రజలు ఉచితంగా ఇళ్లను పొందనున్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోన్న విషయం విదితమే. ప్రాజెక్టు రద్దును సవాలుచేస్తే దుబాయ్‌కి చెందిన సెక్లింక్ గ్రూప్ దాఖలు చేసిన కేసు బాంబే హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నప్పటికీ, గత డిసెంబరులో అదానీ గ్రూప్‌కు ఈ ప్రాజెక్టును అప్పగించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీనికి అవసరమైన 47 ఎకరాల రైల్వే భూమిని జాయింట్ మేనేజ్‌మెంట్ చివరి దశలో ఉంది.

## బ్యాంకు రుణాలపై అదానీ ఎఫెక్ట్ ఉండదు: ఫిచ్, మూడీస్

**ముంబై, ఫిబ్రవరి 8:** అదానీ గ్రూప్, హిండెన్‌బెర్గ్ వివాదం నేపథ్యంలో రేటింగ్ దిగ్గజాలు కీలక వ్యాఖ్యలు చేశాయి. అదానీ గ్రూపునకు బ్యాంకుల రుణాలు వాటి 'రుణ నాణ్యతపై' ప్రభావితం చూపే భారీ స్థాయిలో లేవని గ్లోబల్ రేటింగ్ దిగ్గజాలు ఫిచ్, మూడీస్ పేర్కొన్నాయి. అవసరమైతే వాటికి ఆ స్థాయిలో ప్రభుత్వం నుంచి మూలధన మద్దతు అందే అవకాశం ఉందని కూడా విశ్లేషించాయి. ప్రైవేట్ రంగ బ్యాంకుల కంటే ప్రభుత్వ రంగ బ్యాంకులు అదానీ గ్రూప్‌కు ఎక్కువ రుణాలు ఇచ్చినప్పటికీ, అవి ఆయా బ్యాంకుల మొత్తం రుణాలలో ఒక శాతం కంటే తక్కువగా ఉన్నాయని మూడీస్ పేర్కొంది. 'భారతీయ బ్యాంకుల కార్పొరేట్ రుణాల మొత్తం నాణ్యత స్థిరంగా ఉంది. అయితే గత కొన్ని సంవత్సరాలలో చిన్న స్థాయి కార్పొరేట్‌లు నష్టపోయాయి. ఇది కొన్ని బ్యాంకుల కార్పొరేట్ రుణ పుస్తకాలలో భారీ వృద్ధిని నిలువరించింది అని మూడీస్ విశ్లేషించింది. ఏదైనా అవసరమైతే అసాధారణ రీతిలో బ్యాంకింగ్‌కు ప్రభుత్వ మూలధన మద్దతు ఉంటుందనడంలో సందేహం లేదని ఫిచ్ తన నివేదికలో పేర్కొంది.




అదానీ గ్రూప్‌కు దేశ దిగ్గజ బ్యాంకు రుణాలు రూ.27వేల కోట్లు. పంజాబ్ నేషనల్ బ్యాంకు వాటా రూ.7 వేల కోట్లు. ప్రైవేట్ రంగ యాక్సిస్ బ్యాంకు మొత్తం రుణాల్లో అదానీ గ్రూప్ రుణ వాటా 0.94 శాతం. దేశ మౌలిక రంగం పురోగతిలో కీలక పాత్ర పోషిస్తున్న అదానీ గ్రూప్‌కు కష్టాలు కొనసాగితే, మధ్యకాలికంగా అది దేశ ఆర్థిక వృద్ధిపై నామమాత్రపు ప్రభావమే చూపుతుందని ఫిచ్ అంచనా వేస్తోంది.

## 'జూమ్'లో 1300 మంది ఔట్


**వాషింగ్టన్, ఫిబ్రవరి 8:** ఇప్పుడు అమెరికన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ కంపెనీ జూమ్ వంతు వచ్చింది. తమ మొత్తం వర్క్‌ఫోర్స్‌లో 15శాతం అంటే దాదాపు 1,300 మంది ఉద్యోగులను ఇంటికి పంపేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు తమ బ్లాగ్ ద్వారా ఉద్యోగులకు తెలియచేసింది. సంస్థలోని ప్రతి విభాగంలోనూ ఉద్యోగుల కోత ఉంటుందని జూమ్ సిఇఒ ఎరిక్ యాన్ తెలిపారు. నిర్ణయం కఠినమైనదే అయినా తప్పనిసరి పరిస్థితుల్లో తీసుకోవాల్సి వచ్చిందని, కష్టపడి పనిచేసే, నైపుణ్యం ఉన్న తమ సహచరులను తొలగించక తప్పడం లేదని చెప్పారు. తన వేతనంతో పాటు, ఇతర ఎగ్జిక్యూటివ్‌ల వేతనంలోనూ కోత ఉంటుందని ఈ సందర్భంగా ఎరిక్ పేర్కొన్నారు. కంపెనీ వ్యవస్థాపకుడిగా, సిఇఒగా ఉద్యోగుల తొలగింపునకు పూర్తి బాధ్యత తనదేనని అన్నారు. మాటల్లోనే కాకుండా తనపై సొంతంగా




చర్యలు తీసుకోవడం ద్వారా దానికి బాధ్యత వహిస్తానని పేర్కొన్నారు. అందులో భాగంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో తన వేతనాన్ని 98 శాతం తగ్గించుకుంటున్నట్లు చెప్పారు. అలాగే ఎగ్జిక్యూటివ్ లీడర్‌షిప్ బృందం సభ్యులు కూడా తమ మూల వేతనాలను 20శాతం తగ్గించుకుంటారని వివరించారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో కార్పొరేట్ బోనస్‌ను కూడా వారు కోల్పోతారని తెలిపారు.

## ఫైనాన్స్, ఐటి రంగాల మద్దతు

**ముంబై, ఫిబ్రవరి 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. దీంతో రెండు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. ఊహించినట్లుగానే ఆర్‌బిఐ రెపోరేటును 25 బేసిస్ పాయింట్ల మేర పెంచడం సూచీలపై పెద్దగా ప్రభావం చూపలేదు. దీంతో సెన్సెక్స్ 377 పాయింట్లు పుంజుకొని 60,663.79 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 150 పాయింట్ల లాభంతో 17,871.70 పాయింట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్, రిలయన్స్, విప్రో, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎల్‌అండ్‌టి, భారతీఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.50గా ఉంది. అదానీ విల్మర్ మూడవ త్రైమాసిక ఫలితాల్లో 15శాతం లాభాన్ని నమోదు చేసింది. దీంతో అక్టోబర్–డిసెంబర్ త్రైమాసికంలో ఏకీకృత నికర లాభం రూ.246.11 కోట్లకు చేరింది. గతేడాది ఇదే త్రైమాసికంలో లాభం రూ.211.41 కోట్లుగా నమోదైంది. మొత్తం ఆదాయం కూడా 14,398.08 కోట్ల రూపాయల నుంచి 15,515.55 కోట్ల రూపాయలకు పెరిగింది.



## క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే నాణేలు!

**ముంబై, ఫిబ్రవరి 8:** చిల్లర సమస్యకు చెక్‌పెడుతూ ముఖ్యంగా నాణేల చలామణిని ప్రోత్సహిస్తూ భారతీయ రిజర్వ్ బ్యాంకు సరికొత్త పరిష్కారాన్ని తీసుకొస్తోంది. కొన్ని ముఖ్యమైన బ్యాంకులతో కలిసి క్యూఆర్ కోడ్ బేస్డ్ కాయిన్ వెండింగ్ మిషన్లను ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ ద్రవ్య విధాన ప్రకటన సందర్భంగా తెలియచేశారు. ఎంపిక చేసిన 12 నగరాల్లోని 19 ప్రాంతాల్లో ఈ మిషన్లను పైలట్ ప్రాజెక్ట్ కింద ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. సాధారణంగా కాయిన్ వెండింగ్‌మిషన్లలో మనం నోట్లు పెడితే అందుకు తగినంత నగదు నాణేల రూపంలో వస్తుంది. కానీ నోట్లు



లేకుండా నగదు నాణేల రూపంలో కావాల్సిన వారు ఈ మిషన్ల ద్వారా పొందవచ్చు. ఇతర కాయిన్ వెండింగ్ మిషన్‌ల మాదిరిగా కాకుండా ఇది యుపిఐ వ్యవస్థ అనుసంధానంతో పనిచేస్తుంది. కాయిన్స్ కోసం నోట్లు ఇవ్వాల్సిన పనిలేదు. వినియోగదారులు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమకు కావాల్సిన నాణేలు, అవసరమైన డినామినేషన్‌లో పొందవచ్చు. పైలట్ ప్రాజెక్ట్ కింద మొదట ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఈ మిషన్ల పనితీరు, ఉపయోగాన్ని పరిశీలించిన తర్వాత ఇతర ప్రాంతాలకు విస్తరించి నాణేల విస్తృత చలామణికి సంబంధించి బ్యాంకులకు గైడ్‌లైన్స్ ఇవ్వనున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ పేర్కొన్నారు.

## మైక్రోసాఫ్ట్ 'బింగ్' సెర్చ్ ఇంజిన్ లాంచ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** సెర్చ్ ఇంజిన్ మార్కెట్‌లో గూగుల్ ఆధిపత్యానికి చెక్‌పెట్టేలా మైక్రోసాఫ్ట్ సంస్థ తాజాగా కొత్త బింగ్ సెర్చ్ ఇంజిన్‌ను ప్రారంభించింది. మైక్రోసాఫ్ట్ సారథ్యంలోని చాట్‌బాట్ 'చాట్‌జిపిటి'కి పోటీగా గూగుల్ బార్డ్ పేరిట తన చాట్‌బాట్‌ను పరిచయం చేసిన మరుసటి రోజు మైక్రోసాఫ్ట్ కొత్త 'బింగ్'ను వినియోగదారుల ముందుంచింది. చాట్‌జిపిటి కంటే అధిక సామర్థ్యం కలిగిన లాంగ్వేజ్ మోడల్‌తో ఈ సెర్చ్ ఇంజిన్‌ను తీర్చిదిద్దింది. కొత్త బింగ్‌తో పాటూ ఎడ్జ్ బ్రౌసర్ కూడా మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. కృత్రిమ మేథ (ఏఐ) ఆధారిత లార్జ్ లాంగ్వేజ్ మోడల్‌తో సిద్ధం చేసిన బింగ్ కొత్త వర్షన్, ఆన్‌లైన్‌లో సమాచార అన్వేషణకు మరింత అనుకూలమని మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదేళ్ల తెలిపారు. సమాచార సేకరణ కోసమే దీన్ని ప్రత్యేకంగా రూపొందించామని చెప్పారు. చాట్‌జిపిటి కంటే ఇది శక్తిమంతమైనదని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం బింగ్ సెర్చ్ ఇంజిన్, బ్రౌజర్ సేవలు కొద్ది మంది వినియోగదారులకు మాత్రమే పరిమితమయ్యాయి. భవిష్యత్తులో దీన్ని అందరికీ అందుబాటులోకి తెస్తామని మైక్రోసాఫ్ట్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్, కన్స్యూమర్ మార్కెటింగ్ ఆఫీసర్ యూసుఫ్ మెహదీ పేర్కొన్నారు. బింగ్‌డాట్‌కామ్‌లో కొత్త సెర్చ్ ఇంజిన్ సేవలను ట్రై చేయవచ్చు. పూర్తిస్థాయి సేవల కోసం వినియోగదార్లు తమ పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. ఏఐ ఆధారిత బింగ్ సెర్చ్ ఇంజిన్, ఎడ్జ్ బ్రౌజర్లు వినియోగదారులకు సాయంగా ఉండే కో–పైలట్‌లు అని మైక్రోసాఫ్ట్ సంస్థ అభివర్ణించింది. అవి యూజర్లు కోరిన సమాచారాన్ని మరింత కచ్చితంగా, పూర్తి వివరాలతో అందిస్తాయని పేర్కొంది. 'సాఫ్ట్‌వేర్ రంగంలోని అన్ని విభాగాల ముఖచిత్రాల్నీ ఏఐ మార్చివేస్తుంది. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో సమాచార అన్వేషన తీరుతెన్నులు సమూలంగా మారిపోతాయి' అని మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల తెలిపారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.